

ఆంధ్రసచిత్రవారపత్రిక
బహుమతి పొందిన కథలు!
మళ్ళీ వచ్చే దీపావళి...
-జయసుధ
ప్రేలని ఆటం బాంబ్!
-జయప్రద
8-14, నవంబర్, '85
రు. 2-50
టపాకాయల కోసం-శ్రీదేవి



పండుగ కానుక
క్వార్ట్జ్
గోడ గడియారం
ఉచితం!
ప్రతి
Unimix
KITCHEN MACHINE
త్వరపడండి!
ఈ అవకాశము
కొన్ని రోజుల వరకే
Distributors for A.P.
ELITE AGENCIES
Nampally, Hyd.
tel. 46150

డిజియానా
మీ అభిరుచులకు అనుగుణంగా రూపొందించాం



మీ కోరికలను, మనోభావాలను దృష్టిలో వుంచుకుని ఈ ఎలక్ట్రానిక్ యుగంలో రూపు దిద్దుకున్న మహాద్భుతం-డిజియానా టి.వి. ఎల్లతరుబడి ఇ.సి.టి.వి ని తయారు చేసిన అనాడిజి ఇన్‌స్ట్రుమెంట్స్. ప్రై. లి. వారి మహోన్నతసృష్టి-డిజియానా టి.వి.

* మహత్తరమైన 3 కలర్, 3 బ్లాక్ అండ్ వైట్ మోడల్స్.
* ఏ ఇబ్బందీ కలిగించని స్ఫటిక స్వచ్ఛమైన చిత్రం, శబ్దం మేళవించినది.
* తక్కువ విద్యుత్ వినియోగం కోసం స్విచ్ మోడ్ పవర్ సప్లై సాంకేతికతతో 110 వో - 270 వో వరకు విద్యుత్ సరఫరా లోని హెచ్చుతగ్గులను తట్టుకోగల శక్తి గల టి.వి. డిజియానా.

అనాడిజి ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రై.లి.
కాంచనజంగ కాంప్లెక్స్
కింగ్‌కోఠి రోడ్, హైదరాబాద్
ఫోన్ 38384 టెలెక్స్ 155 - 6546

డిజియానా
స్పష్టతకు ప్రాణం! ఉత్కృష్టతకు జీవం!!

రాజకీయాలలో పత్రికారచయితలు

గాంధీనగర్:అది దాదాపు అర్ధరాత్రి సమయం అక్కడి వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి గాంధీనగర్ చెప్పుకోదగిన పెద్ద పట్టణం ఏమీ కాదు ఏవో కొన్ని భవనాలు ఉన్నా వాటిలో చాలా .వరకు గెస్ట్‌హవుస్‌లు, విశాలమైన సచివాలయం ఉన్నాయి దూరం నించి చూస్తుంటే రోమ్‌లో నల్లచొక్కా అధికార వర్గం కోసం ముస్సోలినీ కట్టించిన ప్రాసాదంలా కనిపిస్తుంది సబ్బు కొనుక్కోడానికి ఒక మైలు దూరం నడిచి వెళ్ళాలి వార్తాపత్రిక కావాలంటే మరో మైలు వెళ్ళాలి భారతీయ జనతాపార్టీ అధ్యయన శిబిరానికి ఇక్కడికి వచ్చిన 500 పైనే ఉన్న మా యువమిత్రులకి ఇలాంటి చిన్న అసౌకర్యాలకి సమయం చాలదని కాదు కానీ వాళ్ళు యువకులు, ఉడుకురక్తం ఉన్నవాళ్ళు భా జ పా ఒక హిందూ పార్టీ అనీ, హిందీ మాట్లాడే ప్రాంతాలకే అది పరిమితమైనటువంటిదనీ అనుకుంటారు కానీ దానికి కారణం ఏమిటో మాత్రం తెలియదు వారిలో మమ్మల్ని ఆకర్షించే మొదటిది వాళ్ళ ఉడుకు రక్తం, రెండోది వారి ఉత్సాహం దేశంలోని అన్ని ప్రాంతాలనించి వచ్చిన వారూ అక్కడ ఉన్నారు కొచ్చిన్ నించి ఒక యువతి, అమృతసర్ నించి ఓ అందమైన సిక్కు యువకుడు, అరుణాచల్‌ప్రదేశ్ నించి మొట్టమొదటి సారిగా ఓ యువబృందం, గోవా నించి క్రైస్తవ మతాచార్యునిలా కనిపిస్తున్న ఒకాయన తనతో పాటు అదే ప్రాంతానికి చెందిన జాలరి కుర్రవానితో కలిసి అక్కడికి వచ్చారు గంజి పెట్టిన చొక్కా, లుంగిలతో ఉన్న ఎంతో మంది తమిళులు కబుర్లు చెప్పుకుంటూ ఉండటం కనిపించింది గుజరాతీ, హిందీ, ఇంగ్లీషు భాషలలో లౌడ్ స్పీకర్లలో ప్రకటనలు వినిపించాయి ఒక బృందం సమావేశం ఇక్కడనీ, ఒక బ్రేక్ అక్కడని వాటిలో చెప్తున్నారు స్వచ్ఛంద సేవకులు కొంతమంది అక్కడ గుట్టలుగా చేరిన పదార్థాలని శుభ్రం చెయ్యడంలో మునిగి ఉన్నారు

నాలాంటి వాళ్ళు రాజకీయాలలో ఎందుకు చేరతారని నన్ను ఎంతో మంది తరచు అడుగుతూ ఉంటారు కానీ సమాధానం చెప్పటానికి అదంత తేలికైన ప్రశ్నకాదు దాన్ని కట్టుబడి ఉండటం అనాలా? అనవచ్చు. కానీ దేనికి కట్టుబడి ఉండటం? భారతీయ జనతాపార్టీ గాంధేయ సోషలిజం వైపు వెళ్ళాలా వద్దా అన్నది ఇంకా నిర్ణయించుకో లేకుండా ఉన్నది కానీ నాకు అదంత ముఖ్యం కాదు అవి ముఖ్యమైన విషయాలే అయినా అవి పార్టీ నిలబడటానికో లేక పతనం కావటానికో దోహదం చేసేవి మాత్రం కావు ఈ ప్రపంచంలోని అన్ని సిద్ధాంతాలనీ కాంగ్రెసు పార్టీ తనలో ఇముడ్చుకున్నది కానీ అది ఇంకా ఎదురు లేకుండా నిలబడగలుగుతున్నది నెహ్రూ వంటి సోషలిస్టు అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఘనశ్యామ్‌దాస్ బిర్లా తదితరులు దానిని సమర్ధించారు, ఇంకా సమర్ధిస్తూనే ఉన్నారు అయినప్పటికీ దానిని ఎవరూ పెట్టుబడిదారీ వ్యవస్థకి చెందిన పార్టీగా భావించటం లేదు ఒక జాతీయపార్టీ అనాధి

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

సమాజంలోని అన్నివర్గాల వారినీ కూడగట్టుకోవాల్సి ఉంటుంది ఆ వర్గంలో వారు కొందరు, ఈ వర్గానికి చెందిన కొంతమంది, సోషలిస్టులు కొద్దిమంది, వ్యాపారవేత్తలు కొందరు బ్రిటిష్ లేబర్ పార్టీలో కూడా కొంతమంది వ్యాపారవేత్తలు సభ్యులుగా ఉన్నారు అక్కడ లేబర్ పార్టీ వ్యాపారవేత్తల సంఘం కూడా ఒకటి ఉన్నది – కార్మిక నాయకులు, కళాకారులు, చలనచిత్ర నిర్మాతలు, సినీ ప్రేక్షకులు, రచయితలు విద్యార్థులు, మతాచార్యులు, నాస్తికులు, ఇంజనీర్లు, విజ్ఞాన శాస్త్రవేత్తలు, సైనికులు, శాంతి కాముకులు, వ్యవసాయదారులు, జాలర్లు, గృహిణులు, మేనేజర్లు ఉండాలి బ్రిటన్‌లోని లేబర్ పార్టీలో పదవీ విరమణ చేసిన కల్నల్‌లు, మత ప్రచారకులు, పత్రికా రచయితలు, రచయితలు ఉన్నారు కానీ సంకుచితమైన ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తే అది బలహీనమై పోయింది జాతి మొత్తానికి ప్రాతినిధ్యం వహించలేకపోయింది భా జ పా కి సంబంధించినంతవరకు అది జాతీయ పార్టీ కాబట్టి వీలైనంత ఎక్కువ మంది ప్రజలని కూడగట్టుకోవాలి అధికార పక్షం చేస్తున్నదీ, జనతా పార్టీ చెయ్యలేనిదీ అదే. మూల సిద్ధాంతం విషయంలో రాజీ పడనవసరం లేదు, దానిని వదులుకోవాల్సిన పనిలేదు కానీ సంకుచితమైన రీతిలో మాత్రం ఉండకూడదు సంకుచిత దృష్టితో సోషలిజాన్ని వివరించనంత వరకూ సోషలిస్టుగా ఉండటం మంచిదే దంపుడు బియ్యం, చరఖాల కాలంలోకి వెళ్ళకుండా ఉంటే గాంధేయవాదిగా ఉండటం మంచిదే ఆధునిక కాలానికి అనుగుణంగా గాంధేయవాదిగా ఉండవచ్చు, ఆధునిక ప్రపంచానికి ఆద్యుడైన ఐన్‌స్టీన్ లాగా గాంధీ సిద్ధాంతాన్ని ఆధునిక భావాలతో పునర్ నిర్వచించవచ్చు నేటి వాస్తవ పరిస్థితుల కనుగుణంగా, నిరంతరం కొనసాగే విధంగా దానిని ఆచరణలో పెట్టవచ్చు

మళ్ళీ మొదటి ప్రశ్నకే వస్తాను ఎందుకు నాలాంటి వాళ్ళు రాజకీయ పక్షాలలో చేరతారు?

అంటే దానికి అర్థం వాటి కోసం పని చేస్తారని కాదు అందులో చేరి ఒక రకమైన సిద్ధాంతానికి కట్టుబడి ఉండటం పెద్ద కష్టమేమీ కాదు అయితే కొన్ని విధానాలే అప్పుడప్పుడు చికాకు కలిగిస్తుంటాయి వాళ్ళు ఆర్థిక శాస్త్రవేత్తలయినా, విజ్ఞాన శాస్త్రవేత్తలైనా, ఇంజనీర్లు అయినా, పత్రికా రచయితలు లేదా రచయితలయినా –వీటన్నిటినీ నేను ఎప్పుడో ఒకప్పుడు నిర్వహించిన వాడినే –మాలో చాలా మంది ప్రధానంగా దేనికి కట్టుబడి ఉండని వాళ్లే ఉంటారు అలా ఒకదానికి కట్టుబడి ఉండకుండా వాస్తవాలని మాత్రమే వెల్లడించాలన్న పద్ధతిలో శిక్షణ పొందిన వాళ్ళం సాంకేతిక రంగానికి చెందిన వ్యక్తులం కాబట్టి ఒక ఉద్యోగం నించి మరో పనికి మారిపోతూ ఉంటాము పత్రికలలో సంపాదకీయాలు రాసే జర్నలిస్టులు ఒకరోజు టాటా కోసం పని చేస్తే మరో రోజు బిర్లా కోసం పని చేస్తారు ఎవరికి పని చేస్తున్నామన్నది కాదు వాళ్ళకి కావలసింది, ఎంత పెద్ద మొత్తంలో పారితోషికం లభిస్తుందన్న దానిని బట్టి నిర్ణయం తీసుకోడం జరుగుతుంది

అయితే కొన్ని సమయాలలో ఇదంతా సరైన పద్ధతి కాదనిపిస్తుంది ఎవరికో డబ్బు చేసుకోడానికి, ప్రయోజనాలు సాధించుకోడానికి ఉపయోగపడుతున్నట్లు అనిపిస్తూ ఉంటుంది ఒక రోజున కమ్యూనిస్టు పత్రిక ఒకదానికి సంపాదకీయం రాసి, మర్నాడు మరో స్వతంత్రమైన పత్రికకి రాయడం అనేది మీ అభిమానాన్ని ఎంతో కొంత చంపుకుంటే తప్ప మామూలు పరిస్థితులలో సాధ్యమయ్యే పని కాదు ఆర్వెల్ పత్రికారచయితగా ఉన్న కాలంలో కొన్ని వందల మంది పాత్రికేయులు ఉండేవాళ్ళు కానీ వాళ్ళెవరూ మనకి తెలియదు కొందరు ఆర్వెల్ కన్నా బాగా ఉండేవారు డబ్బు రెండు చేతులా సంపాదించేవాళ్ళు కాని మనకి ఆర్వెల్, ఆయన రాసిన పుస్తకాలే గుర్తున్నాయి ఎందరో ఆయనపై పుస్తకాలు రాశారు అందరికి ఆయన గుర్తున్నాడు వృత్తి రీత్యా కూడా ఆయన తన ప్రత్యేకతని నిలుపుకున్నాడు మిగతా వారిలా ప్రతిఫలం కోసం ఎవరు ఏది రాయమంటే దాన్ని ఆయన రాయలేదు ఆర్వెల్ దారిద్ర్యాన్నే అనుభవించాడు చివరికి పస్తుల కారణంగా క్షయవ్యాధికి గురై చనిపోయాడు ఒకరికి ఇష్టానికి లోబడి ఉండటానికి ఆయన ఎప్పుడూ అంగీకరించలేదు అవకాశం వచ్చినా ప్రయోజనం ఉంటుందని తెలిసినా కూడా ఆర్వెల్ లేబర్ పార్టీలో చేరలేదు మరో చిన్న పార్టీ అయిన ఇండిపెండెంట్ సోషలిస్టు పార్టీలో చేరి దాని సభ్యులలో ఒకరిగా స్పెయిన్ వెళ్ళారు అది ఆయన గొప్పతనం ఈ విధంగా ఉండాలని ఆయనకి చెప్పాల్సిన పనిలేదు, ఎవరూ చెప్పలేదు కూడా స్వార్థం కోసం ఆయన ఎప్పుడూ ఏమీ చెయ్యలేదు మేము ఆర్వెల్ లాంటి వాళ్ళం కాదు కానీ మాలో కూడా ఎంతో కొంత ఆర్వెల్ ఉండి ఉంటాడు □

మనలో మాట

మా పాఠకులు, రచయితలు, రచయిత్రులు, ఏజంట్లు, ప్రకటన కర్తలందరికీ దీపావళి శుభాకాంక్షలు.

ఈ ఏడాది ఆంధ్ర సచిత్ర వారపత్రిక నిర్వహించిన దీపావళి కథల పోటీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని దానిని జయప్రదం చేసిన వారందరికీ మా కృతజ్ఞతలు.

ఈ సంవత్సరం సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చి, ఒక్కొక్కటీ రు. 650/- లు చొప్పున బహుమతి పొందిన ఆరు కథల పేర్లని అక్షర క్రమంలో ఈ దిగువ ఇస్తున్నాము:

★ ఓనమాలు

★ ఖాండవ దహనం

★ దేవమ్మ

★ భిన్న రూపాలు

★ సావిత్రి పెళ్ళి ఆగిపోయింది

★ సుమతి

ఈ ఆరు కథలలో మూడింటిని అదే వరుస క్రమంలో ఈ సంచికలో వేశాము. మిగతా మూడు కథలని పై వారం సంచికలో ప్రచురిస్తాము పాఠకుల బాలట్ ఫలితాలతో పాటు ఈ ఆరు కథలు రాసినవారి పేర్లని, ఫొటో, జీవిత వివరాలతో సహా సంక్రాంతి సంచికలో వేస్తాము

బహుమతి పొందిన ఈ ఆరుగురు కథా రచయిత(త్రు)లకి మా ప్రత్యేక అభినందనలు

ఈ ఆరు కథలలో పాఠకులు అత్యుత్తమంగా ఎన్నుకున్న కథకి అదనపు బహుమతిగా మరో రు. 700/- లు లభిస్తుంది.

బాలట్‌లో రెండవ స్థానంలో ఎన్నికైన కథకి రు. 600/- లు, మూడవ స్థానంలో వచ్చిన కథకి రు. 500/- లు అదనపు బహుమతిగా అందజేస్తాము. మిగిలిన మూడు కథలకీ కన్సొలేషన్ బహుమతిగా ఒక్కొక్కదానికీ రు. 300/-లు చొప్పున లభిస్తుంది.

బాలట్ పత్రం తదితర వివరాలని పైవారం సంచికలో వేస్తాము.

దీపావళి కథల పోటీకి వచ్చిన కథలలో కొన్నిటిని సాధారణ ప్రచురణకి స్వీకరించాము ఆ విషయాన్ని తెలియ చేస్తూ ఆయా రచయిత(త్రు)లకి ఉత్తరాలు రాశాము మిగిలిన కథలని ప్రచురణకి స్వీకరించలేదని గమనించ కోరుతున్నాము

పోటీ నిబంధనలని అనుసరించి ప్రచురణకి స్వీకరించని కథలని తిప్పి పంపటంగానీ, ఆ విషయాన్ని ఆయా రచయిత(త్రు)లకి తెలియ చేయడంగానీ సాధ్యం కాదు కాబట్టి వాటి విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదని మరోసారి మనవి చేస్తున్నాము.



మీ మధురస్మృతులకు పలుకుతై
స్వాగతులు-
ఆప్కో చేనేతలు
ఆలయ స్థంబాన్ని తాకి అనంతమైన
దివ్యానుభూతి పొందుతోంది ఈ యుక్త
వయస్సు భక్తురాలు
ఆమె వెనుకనే సూర్య భగవానుని కరుణా
కిరణాల స్పర్శకు మేల్కొని నిలువెల్లా
పులకరించి గణగణ మ్రోగే గుడి గంటల
భక్త కోటి హృదయాలలోని మదుర
స్మృతులకు స్వాగతాలు పలుకుతై
ఆప్కో వస్త్రాలు మంగళకరమైనవి!
ఆప్కో
చేనేతలు

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : (1938-1972)

శుక్రవారం : 8-14 నవంబరు, '85

శ్రీ క్రోధన నామ సం అశ్వయుజ బ దశమి

సంపుటము 78 : సంచిక 9

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

ఏడి ప్రతి వెల	రు. 2-50
పోస్టులో 6 నెలల చందా	రు. 71-50
పోస్టులో 12 నెలల చందా	రు. 143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

నటి : శ్రీదేవి

కథలు :

ఓనమాలు	
(రు 650/- బహుమతి పొందిన కథ)	10
ఖాండవ దహనం	
(రు 650/- బహుమతి పొందిన కథ)	24
దేవమ్మ	
(రు. 650/- బహుమతి పొందిన కథ)	50
నువ్వు కోరే న్యాయం	64
పంపకాలు	72

సీరియల్ నవలలు:

త్రివేణీ సంగమం	18
కాంచన సౌధం	32
అంతరాలు-అంతర్యాలు	56
ప్రతిభ	68

వ్యాసాలు, శీర్షికలు :

న్యూఢిల్లీ లేఖ-4, ఉత్తరాలు-7, యదుకులాంబుధి చంద్రుడు శ్రీకృష్ణుడు-8, వారఫలం, వ్యక్తిగతం-17, టపాకాయలకోసం-38, యువ (చిత్ర) నిర్మాతతో ఇష్టాగోష్టి-40, సినిమా విశేషాలు-41, ప్రేలని ఆటంబాంబ్!-44, మళ్ళీ వచ్చే దీపావళి -45, ప్రశ్నావళి-48, జ'వేమన' పద్యాలు-53, మహామనిషి బూర్గుల-54, ధర్మపథం-62, ఫాలాక్షునిడైరీ-67, ప్రొద్దుటూరు అగస్త్యేశ్వరాలయం-75, వంటలు-78, హైదరాబాద్ నోట్‌బుక్-80, అవీ-ఇవీ-అన్నీ-81



ముఖచిత్రం

శృంగార నటుడు, ట్రాజడీ కింగ్, అక్కినేని కుమారుడు అక్కినేని నాగార్జున ముఖచిత్రంతో వెలువడిన 4-10, అక్టోబర్ ఆంధ్ర సచిత్ర వారపత్రిక మా కెంతగానో నచ్చింది

జి రమణిమోహన్, కడప

కృతజ్ఞతలు

మా అభిమాన నటుడు "ఏ ఎన్ ఆర్' గారి తనయుడు అక్కినేని నాగార్జున ముఖచిత్రం వేసినందులకు మా హృదయ పూర్వక కృతజ్ఞతలు

కె. ఆర్ నారాయణరాజు, ప్రసిడెంట్,
"అక్కినేని నాగార్జున యూత్ ఫాన్స్,"
గోదావరి ఖని

చాలా బాగుంది

ఆంధ్ర సచిత్ర వార పత్రిక" పై యువ సమ్రాట్ "నాగార్జున అక్కినేని" ముఖచిత్రం చాలా బాగుంది. కొత్త నటుడుని ముఖచిత్రం ద్వారా పాఠకులకు పరిచయం చేసిన ఆంధ్ర సచిత్ర వార పత్రికకు నా అభినందనలు

యరబోలు చిట్టిబాబు (సెక్రటరి),
యువ సమ్రాట్ నాగార్జున ఫాన్స్,
ఆకివీడు

ఆకట్టుకుంది

అక్కినేని నాగార్జున సంచికలో క్రొత్తగా ప్రారంభమైన 'త్రివేణీ సంగమం' అను సీరియల్ మమ్ములను ఆకట్టుకుంది

కె బి ఏ జి కృష్ణారావు, విశాఖపట్నం

ఆకాంక్ష

నటుడు "నాగార్జున అక్కినేని" ముఖచిత్రంలో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా బాగుంది

సినీ జగత్తులో ఎవర్‌గ్రీన్‌గా నిలిచిన నటుడు అక్కినేని నాగేశ్వరరావుగారి కుమారుడు 'నాగార్జున' చిత్రసీమలో అడుగెడుతుంటే అందరికీ ఆనందకరమే నాగార్జున సినీ జీవితం మూడు పువ్వులు, ఆరుకాయలులా విరిసిల్లగలదని కాంక్షిస్తూ

గటా ఉమాశంకర్‌రెడ్డి, బరంపురం

సీరియల్స్

మా అభిమాన నటి విజయశాంతి ముఖచిత్రంతో వెలువడిన పత్రిక ఆకర్షణీయముగా ఉన్నది

మల్లిక సీరియల్ ముగింపు మాకెంతో నచ్చింది రచయిత్రి యార్లగడ్డ కిమీర గారికి మా అభినందనలు.

ఎస్ నిర్మల, ఎస్ నీలవేణి, చంద్రగిరి

* * *

'ప్రతిభ' డాక్టర్ ముదిగొండ శివప్రసాద్‌గారి నవల ఉన్నతమైన స్థాయిలో ఉంది అనూభూతి కవి భవభూతి పాత్రను చిత్రీకరించే తీరు ప్రశంసనీయం రచయితయొక్క రచన శైలి, భావుకత్వం, రచనా నైపుణ్యం, ఆ రచయితయొక్క వ్యక్తిత్వాన్ని ప్రతిఫలిస్తుంది

బి ఉమారాణి, కొంగారెడ్డిపల్లి (చిత్తూరు)

న్యూఢిల్లీ లేఖ

మీ వారపత్రికలోని డా జయదుబాషి న్యూఢిల్లీలేఖలు బాగా విమర్శనా పూర్వకంగా వున్నాయి 'ప్రైవేటు సంస్థలాంటి ప్రభుత్వం" (6-12 సెప్టెంబర్), 'ప్రభుత్వం పైనే ఆధారపడి వున్న ప్రతిపక్షం" (13-19 సెప్టెంబర్) చదివాను బాగానే వున్నాయి అయితే ఆయన మన రాజ్యాంగ విధానం మిశ్రమ ఆర్థిక విధానమని మరచి, ఒకవైపు పూర్తిగా అమెరికన్ - ఇంగ్లాండు ప్రజాస్వామ్య పద్ధతికి మొగ్గుతున్నారు! అప్పుడు ఆయన మన రాజ్యాంగం విధానం మంచిది కాదని, తరువాత తన కలం కదిలించాలి!

మొత్తం మీద ఆయన లేఖలు చాలా 'ఎనలిటకల్'గా వున్నాయి

డా పి తిరుమలరావు, హైదరాబాద్ □

(81 వపేజీ చూడండి)

యదుకులాంబుధి చంద్రుడు శ్రీకృష్ణుడు



రాగ లక్షణములలో, పాటలో, రసజ్ఞుల హృదయాలలో ప్రత్యేకత గొన్నది మోహనరాగం నందకిశోరుడూ, నవనీత చోరుడు, రాధా మనో మోహనుడూ అయిన కృష్ణుని ఎన్ని రాగాలలో, ఎన్ని పాటలలో పొగిడిపాడినా, తనివితీరదు. మోహనలో మోహన కృష్ణుని ముద్దు చేష్టలు రక్తితో, భావంతో, రసపుష్టి నిస్తాయి

అల్లరి కృష్ణుడు ఎందరిచేతో కొనియాడబడ్డాడు అయినా అతడిని గెలవలేక పోయారు అలాగే మోహనరాగం వినడానికి ఎంతో నిరాడంబరంగా, ఇంత సునాయాసమా పాడటం అనేట్లుంటుంది అయినా ఆ రాగాన్ని పాడి పాడి, సాధన చేసి సాధిస్తేనే దాని అందం

అలాగే శ్రీ కృష్ణుడు అస్త్రం పట్టుడు సంహరించడు. లోక భీకరమైన అకృత్యాలు చేసే నరకాసురుని సంహరించక సాత్రాజితికి అప్పచెప్పాడు శత్రువుని కూడా చంపలేని కృష్ణప్రేమతత్వం ఎంతటి గొప్పదో వ్రాయలేనిది, చెప్పలేనిది

అయినా దివ్వెల పండుగ అయిన దీపావళి రోజున సమస్త మానవకోటి ఆయనను స్మరించాలి సేవించాలి

ద్వేషం కంటె స్నేహం, రక్తికంటె భక్తి, కామంకంటే ప్రేమ, నా అనే ఇరుకులో నుండి మన అనే సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని భగవద్గీత ద్వారా మన కందించిన మహనీయుడు

బావా ఎప్పుడు వచ్చితీవు' అని రంగ స్థలంపై కృష్ణపాత్ర ప్రేక్షకులకు ఆదరణీయమైనది

"యారమితా వనమాలినా సఖీ యారమితా వనమాలినా" అని జయదేవుల ద్వారా సంస్కృతంలో కొలువబడ్డాడు

జయజయ గోకుల బాలా అని కృష్ణలీలా తరంగిణి ద్వారా నారాయణతీర్థులు పొగిడారు ఆయన బాల్య చేష్టలను

ఇంక శృంగార రసంద్వారా భక్తి, ముక్తి తత్వాన్ని సజీవంగా రచించారు క్షేత్రజ్ఞుల వారు

మీరా భజనలలో హరేకృష్ణ తత్వంతో, విదేశాలలోనూ నిత్య నూతనమై శ్రీ కృష్ణుని ప్రేమతత్వం చీకటిని పారద్రోలే వెలుగు వంటిది

నమామి కృష్ణం. జగద్గురుం

— కె. నాగేశ్వరి

పారిశ్రామిక ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్

Industrial Employees' Co-operative House Building Society Ltd.

ఇ–11, ఐ.డి.ఎ, పటాన్‌చెరు – 502320

సంగారెడ్డి తాలూకా, మెదక్ జిల్లా

టెలిఫోన్ నెంబర్లు 229, 239, 249, ఎస్ టి డి 08453

టెలెక్స్ 152–228 ఎస్‌రావుఇన్



శ్రీ పి.నారాయణరావు

అధ్యక్షులు.



శ్రీ ఆర్. శ్రీనివాసరావు

ఉపాధ్యక్షులు.

అందరికీ దీపావళి శుభాకాంక్షలు



శ్రీ బాలాజీనగర్

శ్రీ భవానినగర్





శ్రీ మల్లికార్జుననగర్

శ్రీ సాయిబాబానగర్





శ్రీ ఎం వి చలం

కార్యదర్శి



శ్రీ కె ఆర్ కె మూర్తి

కోశాధికారి




శ్రీ కె రాజేంద్రప్రసాద్

కమిటీ సభ్యులు



శ్రీ జి రాజమౌళి

కమిటీ సభ్యులు



శ్రీ పి వెంకటరావు

కమిటీ సభ్యులు



శ్రీమతి పి లక్ష్మీకుమారి

కమిటీ సభ్యురాలు

ఈ పండుగ దీపపు కాంతులు మీకు మరియు మీ కుటుంబానికి ఆరోగ్యం, ఐశ్వర్యం చేకూర్చగలవని మరియు మీరు చేపట్టబోయే కార్యక్రమంలో మరియు మీ ఊహలకు కార్యరూపం దాల్చుటకు విజయం చేకూర్చగలవని అభిలషిస్తున్నాము

ఆహ్లాదకరమైన, అందమైన ఇల్లు కలిగి ఉండాలనే మీ కలలను నిజం చేసేందుకై గత 5 సంవత్సరాలలో మేము నిశ్శబ్దంగా నిర్విరామ కృషి జరిపియుంటిమి ఇదు మీ కల నిజమవడానికి ప్రత్యేక లక్షణాలతో కూడిన మా మోడల్ కాలనీలలో దేనిలోనైనా ప్రతిష్ఠాకరమైన ప్లాటుకు యజమాని అయ్యే అద్భుత అవకాశం వినియోగించుకోవడం మీ వంతు మా ప్రత్యేక సేవలలో కొన్ని 1 మీ ఆర్థిక స్తోమతకు తగిన విధంగా సామన్యా తపు ధరలకు మా సంస్థకు చెందిన ప్రాంతాలలో మీకు కావలసిన చోట కావలసినంత విస్తీర్ణంలో మీ కోరికమేరకు ఇండ్ల స్థలాలను సమకూర్చిపెట్టుట, 2 ఇండ్ల ప్లానులు తయారుచేయుట గృహ నిర్మాణానికి కావలసిన అనుమతి పత్రాలను పొందుటలో సహకరించుట అంచనా ధరలను లెక్కకట్టిపెట్టుట ము 3 సభ్యుల అర్హతననుసరించి వివిధ ఆర్థిక సంస్థల నుండి గృహ నిర్మాణమునకు అప్పులు సమకూర్చిపెట్టుట, 4 నిర్మాణపు పనులు పర్యవేక్షించుట ము మరియు 5 ఇవి అన్నీ ఒకేచోట లభింపజేయడం ఈ సొసైటీ యొక్క విశేషం

త్వరపడండి ఆశించిన స్వంత ఇల్లు కలిగి ఉండాలనే మీ తియ్యని కల కలగానే మిగిలిపోగలదు

(PRADEEP ENTP.)

ముందుగా వూహించిన సంగతే అయినా శివరామయ్యగారికావార్త కొండంత ఆనందాన్నే కలుగజేసింది.

ఎంత బడిపంతులు పని చేస్తూ పేదబ్రతుకు బ్రతుకుతూన్నా ఆక్షణం అతని మనోసామ్రాజ్యం అంతటా నిండి పొంగి పోతున్న సంతోషపు వెల్లువలో ప్రపంచాన్ని జయించిన గర్వం తొణికిసలాడింది.

విద్యను నమ్ముకుని బ్రతుకుతూన్నందుకు సరస్వతీదేవి తనకు అన్యాయం చెయ్యలేదు.

తూర్పు వాకిట్లో పారిజాతం మొక్క దగ్గరగా పాతకాలం నాటి యీజీచైర్లో కూర్చున్న శివరామయ్య గారికి ఆ తొలి సంధ్యలో ఎన్నో కొత్త అందాలు గోచరించాయి.

దీపావళి కథలపోటీలో రు. 650/- బహుమతి పొందిన కథ

ఓనమాలు

వ్రేళ్ళు నాటుకుని పెరుగుతూన్న బావికాలపు వృక్షానికి కొత్త చిగురులు కన్పించాయి - ఎప్పుడూ ఎ ఆశలూ, ఆవేదనలూ ఎరుగని ఆకాశం కూడ అవతార పురుషుల మేని రంగులో నీలంగా స్వచ్ఛంగా నిర్మలంగా వుంది - రోజూ చూసే సూర్యోదయమే అయినా అందులోని ఏంత కాంతి రేపటి ఆశల కిరణాల్లా 'ద్యోతకమయిందితనికి - అదే సూర్యోదయంలో కాలచక్ర ప్రగతి కన్పించింది -జ్ఞానం కనిపించింది - తమ జీవితాలకి వెలుగును చూపే భగవానుడు కన్పించాడు - ఎగిరే పక్షుల్లోనూ, వీచే గాలిలోనూ స్వేచ్ఛ కన్పించింది - శివరామయ్యగారి మనసు ఆనందంతో పులకరించింది

ఆ అనుభూతికి, ఆ ఆనందానికి కారణం ఆయనగారి రెండో పుత్రరత్నం శ్రీను పదో తరగతి పరీక్ష ప్రథమ శ్రేణిలో పాసవడమే -తూర్పు ఆకాశంలో లేత వెలుగులు విరజిమ్మే సమయానికే పేపరు పట్టుకొచ్చి ఆ సంతోష వార్తను ఆయన చెవిన వేశాడు శ్రీను-

దేవుడి గదిలోంచి గంట విన్పించడంతో లేచి, లోపలికి నడిచారు శివరామయ్యగారు - పారిజాత కుసుమాలతో కృష్ణ విగ్రహాన్ని అలంకరించి, పూజ పూర్తి చేసి వస్తూన్న మహాలక్ష్మమ్మగారు లక్ష్మీదేవిలా కన్పించారాయన కళ్ళకి ఆమె వదనంలోనూ ఆనందమే - ప్రసాదాన్ని ఆయన కందిస్తూ -

'విన్నారా -ఈ ఏడు పాతిక శాతమే పాసయ్యారట -అందులో మనవాడు ఫస్టునొచ్చాడంటే గొప్పే" అంది

గొప్పకాక? వాడెవరనుకున్నావ్ నిత్యం వందలాది విద్యార్థులకు విద్యాదానం చేసే ఉపాధ్యాయుడి కొడుకు - ఇంట ఎర్రని ఏగానీ మిగలక పోయినా విద్య చేత గొప్పవారిమే మనం' అంటూ ఒంకికున్న లాల్చీని తీసి వేసుకొని బయటకు నడిచేరాయన

తనక్కావల్సిన వాళ్ళకి, తన మేలును కాంక్షించే వారికి, తన కష్టసుఖాల్లోనూ ఆలోచనల్లోనూ పాలుపంచుకునే ఆప్తులకి పుత్రరత్నం పాసైన సంగతి చెప్పి ఒకగంటలో తిరిగొచ్చేరాయన

'మీవాడు పస్టున రాకపోతే యింకెవ రొస్తారూ? చదువు, సంస్కారం, విజ్ఞత వున్న వంశం మీది - ఆ కుటుంబంలోంచి వచ్చినవాడు ఆ తెలివితేటల్ని పుణికి పుచ్చుకోకుండా ఎలా వుంటాడు " అన్నారంతా

అవును మరి ఆర్థిక స్థితిగతులూ, కుటుంబ సమస్యలూ తనను చదువుకో నివ్వలేదుగాని లేకుంటే తను యూనివర్శిటీలో ప్రొఫెసరే అయి వుండేవాడు -

పెద్దవాడు కృష్ణమోహన్ మాత్రం? తెలివి తక్కువవాడేం కాదు. కాలేజీలో అడుగు పెట్టిన దగ్గర్నించీ స్కాలర్‌షిప్పుల మీదే చదివేడు తిండి, బట్ట ఖర్చు మినహా వాడి చదువుకేం తను ఖర్చు పెట్టలేదు -వాడు కలెక్టరవ్వాలని వాళ్ళమ్మ ఆశపడేది. ఐ. ఎ. యస్ కి వెళ్తే అందులో నిలిచేవాడే - కానీ ఎన్ని తెలివితేటలున్నా దాని వెనుకే అదృష్టం కూడ కల్సిరావాలి - నొసట గీత ప్రకారం జీవిత గమనం నిర్దేశించబడుతుందని నమ్మేవాళ్ళలో తనొకడు - అనుకోకుండా వచ్చిన బేంకు ఉద్యోగంలో కృష్ణమోహన్ స్థిరపడిపోయాడు - స్వయం కృషి, పట్టుదల వున్నవాడువి రంగంలో వున్నా రాణించగలడు-ఆ నమ్మకం తనకుంది - దూరంగా ఒక్కడూ వుంటున్నాడన్న బాధ తప్పితే మరో చింతలేదు వాడి గురించి -నెమ్మదిగా వాణ్ణో ఓ యింటివాడిని చేసేస్తే ఆ బాధా తీరిపోతుంది ఇద్దరు కొడుకుల మధ్యా ఉన్నది ఒకే ఒక ఆడపిల్ల సరస్వతి ఎలాగో దానికి తగిన వరుడిని వెతక్కపోలేదు!

శివరామయ్య గారి తలపులు పరిపరి విధాల పోతున్నాయి.

'వంటయింది వడ్డించెయ్యమంటారా' అంటూ వచ్చారు మహాలక్ష్మమ్మగారు- ఆలోచనల్ని అంతటితో కట్టిపెట్టి లేచారు శివరామయ్యగారు -

మధ్యగదిలో శ్రీను ఏదో పుస్తకం చదువుతూ కన్పించాడాయనకు - శ్రీను అందరి పిల్లల్లాంటి ఆట ధ్యాస పిల్లాడు కాదు- వాడికి చదువు మీద ఎంత శ్రద్ధో! సమయం దొరికితే చాలు ఏదో ఒక పుస్తకం తీసి చదువుతూనే వుంటాడు -అదృష్టం

కల్సిరావాలేగాని వాడు వాళ్ళమ్మ ఆశయం మేరకు ఐ ఎ యస్ పాసై కలెక్టర్ తప్పకుండా అవుతాడు శివరామయ్యగారి కళ్ళు మెరిశాయి

భోజనం చేసి యధాప్రకారం స్కూలుకు బయల్దేరారు – ఆ రోజంతా సరస్వతీదేవి ఆవహించినట్లే పిల్లలకు పాఠాలు చెప్పారు సాయంకాలం యింటికి తిరిగొస్తుంటే పోస్ట్‌మేన్ కన్పించి, 'మాష్టారూ మీకో ఉత్తరముంది' అని ఓ కవరందించాడు–

ఆ కవరుపై నున్న దస్తూరి చూడ్డంతోనే శివరామయ్యగారికి మనసులోంచి సంతోషం పొంగుకొచ్చింది –హైదరాబాదు నుండి పెద్దకొడుకు కృష్ణమోహన్ రాసినదది –వెంటనే కవర్ని చించి ఏం రాసేడో చదివేయాలనిపించింది కానీ ఆతృతను మనసులోనే అణచుకుని కవర్ని లాల్చీ జేబులో పెట్టుకున్నాడు –కృష్ణమోహన్ అందర్లా అక్కడ క్షేమం, యిక్కడ క్షేమం అంటూ నాలుగు పొడి ముక్కలు రాసి ఉత్తరం ముగించెయ్యడు –వాడు రాసిన ఉత్తరం చదువుతూంటే వాడితో మాట్లాడుతూన్న అనుబవం కలుగుతుంది – అంత చక్కగా



ఉత్తరాలు రాస్తాడు వాడు —అక్కడి వివరాల్ని విశేషాల్ని కళ్ళకు కట్టినట్టు రాస్తాడు —అటువంటి ఉత్తరాల్ని అదరాబాదరగా చదివితే లాభం లేదు —వాలుకుర్చీలో తీరిగ్గా కూర్చుని చదవాలి—

నడకలో వేగం పెంచి యింటికొచ్చి, కాసింత కాఫీ తాగి, తాపీగా ఉత్తరం చదవడం మొదలు పెట్టేరు —ఉత్తరమంతా చదివేక, ఆశించిన దానికంటే ఎక్కువ ఆనందం కలిగిందాయనకు

పెళ్ళి ప్రస్తావన ఎప్పుడు తెచ్చినా దాటేస్తూ 'ఇప్పుడు నాకేం తొందర' అనేవాడు యీ ఉత్తరంతో ఆ సంగతి వ్రాయడం ఆశ్చర్యమనిపించింది —ఆవెంటనే భార్యని పిలిచి ఉత్తరాన్ని పూర్తిగా చదివి వినిపించారు—

'పోన్లెండి. మనవాళ్ళూ మనూరి పిల్లా — మీ అంగీకారమైతే చూసుకుంది కట్నాలగూ వస్తానంటున్నాడు —శుభం. మంచిది రమ్మని ఓ కార్డు రాసి పడెయ్యండి' అందావిడ—

భార్య మాటలకు సరేనన్నట్టు తలూపి సంతృప్తిగా నిట్టూర్చారు శివరామయ్యగారు.

★ ★ ★ ★

శ్రీనివాస్ చాల హుషారుగా వున్నాడు -

ఆ రోజు కాలేజిలో చేరే రోజు - ఉన్న ఒక్కగానొక్క ఫేంటూ, టెరికాటన్ చొక్కా ఉతికి యిస్త్రీ చేయించుకున్నాడు. పదో తరగతి పాస్ సర్టిఫికేటూ, మార్కుల లిస్టూ, తదితర సర్టిఫికేట్లూ, పాస్‌పోర్టు

ఓనమాలు

సైజు ఫోటోలూ, కాలేజీవారు పంపిన ఇంటిమేషన్ కార్డూ . కాలేజీ అడ్మిషన్ టైమప్పుడు కావల్సిన అన్ని సర్టిఫికేట్లూ ఒక ఫైల్లో పెట్టుకున్నాడు. అవికాక హైస్కూల్లో తను డిబేటింగ్‌లోనూ, ఎస్సే రైటింగ్‌లోనూ పాల్గొని ఫస్టులు తెచ్చుకొన్న సర్టిఫికేట్లు కూడ వాటి అడుగున పెట్టాడు వాటన్నిటినీ సంతృప్తిగా చూసుకుంటూ మార్కుల జాబితాను మరొక్కమారు చూసుకున్నాడు సగటున ఎనభై ఆరు శాతం మార్కులొచ్చాయి ఏ ఒక్క సబ్జెక్టులోనూ ఎనభైకి తగ్గలేదు

అందుకే వూళ్ళో మొత్తం మూడు జూనియర్ కాలేజీలున్నా మూడింటిలోనూ మంచి కాలేజీ అనుకున్న ఒక్క కాలేజీకే ఎప్లయ్‌చేసి వూరుకున్నాడు ఎంత కాంపిటీషన్ వున్నా తనకు మాత్రం సీటు రావటం ఖాయమనుకున్నాడు తన స్నేహితులు చాలమంది మూడింటికి ఎప్లయ్‌చేసి, ఏ కాలేజిలో సీటొచ్చినా చాలన్నట్టు చూశారు తను అనుకున్నట్టే తనకు సీటొచ్చింది.

ఈ రెండేళ్ళ కాలేజీ చదువూ తన భవిష్యత్తును నిర్ణయిస్తుందంటారు నాన్నగారు

ఏమైనాసరే తను యింతకంటే బాగా చదవాలి. నలుగురిలోనూ పేరు తెచ్చుకోవాలి! అనుకున్నాడు.

అతని మనస్సు ఆ క్షణంలో ఆనందడోలికలూగింది


కాలేజీలో ప్రిలిమనరి యింటర్వ్యూ పది గంటలకు కాబట్టి తొమ్మిది గంటలకే యింటి దగ్గర బయల్దేరారు తండ్రీ, కొడుకూ


శివరామయ్యగారు ఆ పూట స్కూలుకి శెలవు పెట్టేశారు ఆయన కాలేజీలో అడుగు పెట్టేసరికే కాలేజీ ఆవరణంతా కోలాహలంగా వుంది అక్కడో బోర్డుమీద మెరిట్ ప్రకారం సెలెక్టు చేసిన విద్యార్థుల లిస్టు వుంది ఆతృతగా దాన్ని పరికించారు శివరామయ్యగారు అందులో నాలుగో పేరే శ్రీనివాస్‌ది

సరిగ్గా పది గంటలయ్యేసరికి యింటిమెషన్ కార్డులన్నీ కలెక్టు చేసి వరుసగా పిలవడం మొదలుపెట్టారు. శ్రీనివాస్ పేరు పిలవగానే శివరామయ్యగారు కొడుకుని తీసుకొని లోపలికెళ్ళారు అక్కడ ఒరిజినల్ సర్టిఫికేట్సన్నీ వెరిఫై చేస్తున్నాడో వృద్ధ జంబూకం అతన్ని చూస్తే అలానే అన్పించింది శివరామయ్యగారికి అన్ని సర్టిఫికేట్లూ చూశాక, అప్లికేషన్ ఫారాన్ని ప్రిన్సిపాల్‌గారి సంతకం కోసం పంపిస్తాం యీలోగా మీరు ఫీజు చెల్లించి రండి" అంటూ ఓ చిన్న స్లిప్‌ను శివరామయ్యగారి చేతికందించాడతను

"ఫీజు ఎంత కట్టాలో సెలవిస్తే " అంటూ ఆగిపోయారాయన

'అందులోనే వుంటుంది చూడండి' జవాబు చెప్పి తన పనిలో తాను లీనమయ్యాడా వృద్ధ జంబూకం





స్లిప్ వంక చూశారు శివరామయ్యగారు అందులో రెండే అంకెలున్నాయి. మొదటిది రిజిస్ట్రేషన్ నెంబరు – రెండోది అది చెల్లించాల్సిన ఫీజా? అతని నవనాడులూ ఒక్కసారి కృంగిపోయినట్లయ్యాయి. ఆ అంకె అరువందల ఎనభై!

శివరామయ్యగారికి ఒక్క క్షణం అంతా అయోమయమైపోయినట్లు తోచింది. ఎక్కడో ఏదో పొరపాటు జరిగింది. లేదా తన లెక్కయినా తప్పయి వుండాలనుకున్నారు.

'ఇది జూనియర్ ఇంటర్మీడియెట్‌కి కట్టాల్సిన ఫీజేనా' అడిగేరు అనుమానంగా.

'అవును ' అంది వృద్ధ జంబూకం తలెత్తకుండానే

"మరి .. మీరిచ్చిన ప్రాస్పెక్టస్ ప్రకారం నూట ఎనభయ్యే అవుతుంది కదా"

ఈమారు వృద్ధ జంబూకం కుందేలుపిల్ల వైపు మృగరాజు చూసినట్లు కోపంగా చూశాడు శివరామయ్యగారి వంక

'అవును ఫీజు నూట ఎనభయ్యే కాలేజి బిల్డింగ్ ఫండు ఐదు వందలు డొనేషన్ల విషయం ప్రాస్పెక్టస్‌లో వుండవు కదా' అన్నాడు అతి సౌమ్యంగా మారిపోతూ

'మరి డొనేషన్ చెల్లించకపోతే ' అమాయకంగానే వుందా ప్రశ్న.

'ఈ కాలేజీలో చేరాలంటే అది చెల్లించాల్సిందే ' జవాబు మాత్రం కరుకుగా వుంది

శివరామయ్యగారికి ఏంచెయ్యడానికి పాలుపోలేదు గది బయటకొచ్చేసి, ఆవరణలో నీడ నివ్వకుండా ఎత్తుగా పెరిగిన అశోక చెట్ల దగ్గర నిలబడ్డారు పూర్వం తను చదువుకున్న స్కూల్లో ప్రహరీ అంచునా మామిడి, సపోటా, జామి, మొదలైన ఫల వృక్షాలుండేవి అవి పిల్లలకు పళ్ళనిచ్చేవి నీడనిచ్చేవి ఆ కొమ్మల రెమ్మలలో ఎన్నో ఆనందాల్ని పంచేవి! ఇప్పుడా రోజులు మారిపోయాయి నాగరికత ప్రబలిపోయింది కాగితం పూల అందాలే నిజమైన అందాలయ్యాయి. ఈ నీడనివ్వని నిరుపయోగమైన చెట్లలాగే, యీ అందమైన ఎన్నో అంతస్థులున్న కాలేజీలు కూడ విద్యనర్థించే సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయా అన్పించింది. అదే నిజమైతే విద్యకు డబ్బు విలువ కాక మరేముంటుంది? విద్యను బోధించే ఒక ఉపాధ్యాయుడై యుండి కూడ తనవంటివారు దానిని సమర్థించి సహించవలసిందేనా? శివరామయ్యగారి మనసులో గాంభీర్యం, హృదయంలో నిబ్బరం, ధైర్యం ఒక్కమారు నిండుగా తొణికిసలాడేయి. అంతే!మరుక్షణంలో ఆయన ప్రిన్సిపాల్‌గారి రూంలో వున్నారు

'యస్. కమిన్ అని లోనికాహ్వానించి కూర్చోమని కుర్చీ చూపించారు ప్రిన్సిపాల్‌గారు కుర్చీలో కూర్చుంటూ ఆయనవంక చూశారు శివరామయ్యగారు–

వయసు ఏభై అయిదేళ్ళుండొచ్చు– ఎర్రగా దృఢంగా వున్నారు నెరసిన క్రాఫింగూ; నుదుట విభూతి; తెల్లని పంచ, లాల్చీ, కండువాలో హుందాగా వున్నారు.

తన ముందున్న అప్లికేషన్ల మీద సంతకాలుచేసి పంపేసి, 'చెప్పండి' అంటూ శివరామయ్యగారివేపు చూశారాయన.

'మా అబ్బాయి శ్రీనివాస్‌ని మీ కాలేజీలో చేర్పిద్దామని వచ్చాము – టెంత్‌లో ఎనభైఆరు పర్సెంట్ మార్కులొచ్చాయి– మీరు ఎన్నికచేసిన మెరిట్ లిస్టులో నాలుగోవాడు "

'వెరిగుడ్ చేర్పించండి ఫీజు కట్టేసేరా ?'

"బిల్డింగ్ ఫండ్ ఐదొందల రూపాయలు కంపల్సరీగా కట్టాలంటున్నారు– నేనందుకు ప్రిపేరై రాలేదు. మీరనుమతిస్తే ప్రస్తుతం ఫీజుమాత్రం కట్టగలను" అన్నారు–

ప్రిన్సిపాల్‌గారీమారు ఆశ్చర్యంగా చూశారు– ఆయనకి కేసు కొత్తదిగా అన్పించింది– ఫీజు ఎంతంటే అంత ఎప్పుడంటే అప్పుడు క్యూల్లో నిలబడి కట్టేవారేగాని యిలా కట్టలేనని, చెప్పేవారింతవరకూ తారసపడలేదాయనకు

"చూడండిసార్, ఈకాలేజీ స్థాపించి అయిదేళ్ళయింది– ఇంత తక్కువ వ్యవధిలోనే విద్యచేత, క్రమశిక్షణచేత మంచి కాలేజీ అని పేరు సంపాదించుకుంది– ఒక మంచి విద్యా సంస్థను అభివృద్ధి పరచడానికి సహృదయులైన మీవంటివారి సహకారం లేకపోతే ఎలా?' అని ప్రశ్నించారు–

"నిజమే విద్యాసంస్థను అభివృద్ధి చేయడానికి అందరూ సహాయ సహకారాలనందజేయాలి– కానీ అది నిర్బంధంగా కాకుండా సహకరించేవారి ఆర్థిక స్థితిగతులను బట్టివుంటే బావుంటుందని నా అభిప్రాయం– కొన్ని కాలేజీల్లో డొనేషన్లు తీసుకుంటారని నేనూ విన్నాను కానీ మెరిట్ విద్యార్థులనుండికూడ యింత ఎక్కువ మొత్తం వసూలు చేస్తారని వూహించలేక పోయాను. నామట్టుకు నాకు కేవలం ఫీజులు చెల్లించి, పుస్తకాలుకొని చదివించడమే గొప్ప– కాకుంటే కాస్త వ్యవధి తీసుకుని శక్త్యానుసారం విద్యాసంస్థకు తోడ్పడగలను– మీకుతెల్సు యీ దేశంలో స్కూలుమాష్టారెంత స్థితిపరుడో! నేనొక స్కూలుమాష్టార్ని నా గురించి ప్రత్యేకంగా ఆలోచిస్తారనే మిమ్మల్ని కల్సుకున్నాను' అన్నారు శివరామయ్యగారు

ఒక్క క్షణం ప్రిన్సిపాల్‌గారేం మాట్లాడలేదు ఆ తర్వాత యిలా అన్నారు.

"చూడండి మాష్టారూ మీకిపాటికి విద్యా సంస్థల నిర్వహణలోని లొటుపాట్లు గురించి తెలిసే వుండాలి మాదొక రకంగా ప్రైవేటు సంస్థే. ప్రభుత్వం గుర్తించిందేగాని నిధులివ్వటంలేదు– అంచేత ఫండ్స్ సమకూర్చుకోవడం తప్పనిసరి అవుతోంది. మీ అబ్బాయిలాంటి తెలివైన విద్యార్థి మా కాలేజీలోనే చదవాలి– చదివి గొప్పవాడు కావాలి– మీకూ మాకూ పేరుతేవాలి–

అందుకొసమైనా మిరి ఖర్చుపెట్టక తప్పదు- అయితే యిక్కడ మిరొక్క సంగతి గుర్తించాలి. నిర్బంధంగా ఫండ్ వసూలు చేస్తున్నామని దీన్ని మిరొక వ్యాపార సంస్థగా భావించకూడదు ఇక్కడ సిటొచ్చిన విద్యార్థి తప్పకుండా ఏ ఇంజనీరో, డాక్టరో సైంటిస్టో, కలెక్టరో అయితీరుతాడు. ఆ గౌరవ ప్రతిష్టలు నిలుపుకోడానికే ఎంతమంది 'ఫండ్' పేరిట సిటుకోసం వేలకు వేలు గుప్పిస్తామన్నా మేము తెలివైన విద్యార్థులనే తీసుకోవాలని నిర్ణయించుకున్నాం ఆలోచించండి- పిల్లల అభివృద్ధికోసం, చదువుకోసం మనం కొన్ని కష్ట నష్టాలను భరించక తప్పదు అంటూ ఆగేరాయన - అది ఒక చిన్న పిల్లాడికి చేసిన హితబోధలా వుందేగాని ఒక కాలేజి ప్రిన్సిపాల్ ఒక విద్యార్థి తండ్రితో మాట్లాడినట్లు లేదనిపించింది శివరామయ్యగారికి

ఎన్ని కారణాలున్నా డొనేషన్ రూపంలో తను ఐదు వందల రూపాయలు కట్టడం అసంభవం- తలకు మించిన పని- కట్టకపోతే పని అయ్యేట్టు లేదు ఏంచేయాలి? జరిగేదేదో జరుగుతుంది- అంచేత మనసులోని మాటను దాచుకోవాలనుకోలేదు చూడండి సార్- నాగురించి చెప్పుకోవడం కాదుగాని రెండేళ్ళక్రితం ఉత్తమ ఉపాధ్యాయ బిరుదాన్ని ప్రభుత్వం నించి అందుకున్న వాణ్ణి- చదువు చెప్పటమే గాని దాని ద్వారా డబ్బు సంపాదించాలన్న కోరిక లేనివాణ్ణి- డబ్బే జీవితానికి ముఖ్యంకాదనుకున్న వాణ్ణి- మధ్యతరగతికుటుంబీకుణ్ణి మనమంతా సరస్వతీపుత్రులమని నమ్మిన వాణ్ణి ఆ దృష్టితో చూసి అయినా మీరు నా అభ్యర్థనను మన్నించాలి- కేవలం డొనేషన్ కట్ట లేదన్న కారణంగా ఒక మంచి విద్యా సంస్థ ఒక తెలివైన విద్యార్థిని వెనక్కు పంపేయడం న్యాయం కాదు విద్యాలయాలు తెలివైన పేద విద్యార్థులకు చేయూత నివ్వాలి 'డబ్బుంటేనే చదువు' అన్న అపోహను పోగొట్టాలి. మీరు మార్కులకే ప్రాధాన్యత నిస్తారనీ యిక్కడ సిటు ఖాయమనీ మరోచోట దరఖాస్తు చేయలేదు- నా అసమర్థత కారణంగా విలువైన వాడి సంవత్సర కాలాన్ని వృధా చెయ్యలేను- మీరు మన్నిస్తే ఏ

ఓనమాలు

బాధలైనాపడి ఓ రెండొందలు మి ఫండ్‌కి చెల్లిస్తాను ఓ నెల గడువివ్వండి" అని ,సమాధానం కోసం ఆత్రంగా ప్రిన్సిపాల్ గారిముఖంలోకి చూశారు శివరామయ్యగారు

ఒక్కక్షణం ఏమి మాట్లాడలేదు ప్రిన్సిపాల్ గారు- ఆ తర్వాత దించిన తలను ఎత్తకుండానే యిలా అన్నారు "మాష్టారూ- ఎంత ప్రిన్సిపాల్ నయినా, ఎన్ని వ్యక్తిగత అభిప్రాయాలున్నా నేనూ ఉద్యోగినే- మి అభిప్రాయాలు కొన్నిటితో నేనూ ఏకీభవిస్తాను- కాని కొన్ని కారణాల చేత నేనశక్తుడని నా చేతిలో వున్నది నేనొక యాభై రూపాయలు తగ్గించగలను మి కోసం ప్రత్యేకించి రెండురోజుల గడువివ్వగలను- అంతే నేను చేయగలిగింది- మీ వాడికి మంచి భవిష్యత్తు కలగాలని ఆశీర్వదిస్తున్నాను ' అంటూ తన పనిలో తాను లీనమయ్యారు.

నిస్సహాయంగా లేచి బయటకొచ్చేశారు శివరామయ్యగారు

* * * * *

ఇల్లుజేరిన శివరామయ్య గారి మనసు మనసులో లేదు-జరక్కూడనిదేదో జరిగినట్టు భావించారు- ఓటమితోనూ, అవమానం తోనూ కుంచించుకు పోయారు

'మరియీ యేడాదికి కాలేజీలో చేరేది లేదా నాన్నా అనడిగాడు శ్రీను కాలేజీగడప దాటుతూంటే-వాడి రెండు కళ్ళలోనూ సుళ్ళు తిరుగుతున్న బాధను చూడలేక పోయాడు తను- ఏం చెప్పగలడు? ఎలా ఓదార్చగలడు వాడిని? మౌనమే అన్నిటికీ సమాధానం- సాయంకాలం వరకూ ఎక్కడెక్కడో తిరిగాడు- ఎవరెవర్నో కల్సుకున్నాడు- మనసు మరింత బరువెక్కిందే గాని తేలికవలేదు ఆకలవటం లేదని అన్నం కూడ మానేసి మంచం మీద మేను వాల్చాడు- అప్పుడాయన మదిలో పెద్దకొడుకు కృష్ణమోహన్ మెదిలాడు- లేచి, డైరిలో దాచిన కొడుకు రాసిన ఉత్తరాన్ని మరొక్కమారు తీసి చదవడం మొదలుపెట్టేరు-

నాన్నా'

మికో కొత్త సంగతి తెలియజేయాలనే యీ ఉత్తరం రాస్తున్నాను- ఎన్నాళ్ళగానో మిరూ, అమ్మా నా పెళ్ళిని గురించి ఆలోచించమని రాస్తూ వచ్చారు- పెళ్ళినీ గురించి నాకు కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి కనుకనే యిన్నాళ్ళూ మౌనం వహించాను- నాకు అన్ని విధాలా నచ్చి, నా ఆలోచనలకు సరిపోయే అమ్మాయి తారసపడక మికు నేనేం జవాబు చెప్పలేదు- ఇప్పుడు తారస పడిందనే అనుకుంటున్నాను- వాళ్ళది మనవూరే- మనవాళ్ళే-- చదువు, సంస్కారమూ ఉన్న కుటుంబమే- మిరంగికరిస్తే ఆ అమ్మాయిని మికు చూపించడానికి వచ్చేవారం వస్తాను- ఏమైనా మి నిర్ణయమే తుది నిర్ణయం


మి కృష్ణ ,

ఉత్తరం చదివిన శివరామయ్య గారి మనసులో ఆనందంతోపాటు ఒకింత గర్వం కూడ చోటు చేసుకుంది. 'నా పిల్లలు రత్నాలు- పెద్దల మాటలకు విలువిచ్చే సంస్కారులు' అనుకున్నారు సరిగ్గా అదే సమయంలో మరో ఆలోచన కూడ మెరుపులా మెరిసింది అవును' వచ్చేది రేపేగా' శ్రీను విషయమై వాడొక పరిష్కారాన్ని ఆలోచించక పోడు అనుకున్నారు- ఆ సమయంలో ఆయన దృష్టి ముందుగదిలో చాపమీద బోర్లా పడుకున్న శ్రీను మీద పడింది పొంగి వస్తున్న దుఃఖాన్ని అపుకుంటూ వెక్కుతున్నాడు వాడు


శివరామయ్యగారి మనసు ఒక్కసారి ద్రవించి పోయింది- లేచి కొడుకు దగ్గరకు వెళ్ళి వాడి తల నిమురుతూ, ఒరేయ్ శ్రీనూ, ఎన్ని యిబ్బందు లెదురైనా నీ చదువు మాత్రం ఆపెయ్యను లేరా నన్ను నమ్మ అన్నారు- శ్రీను తలెత్తి అయన ముఖంలోకి వింతగా చూశాడు- వాడి కళ్ళలో ధారాపాతంగా నీళ్ళు'


అవును నన్నునమ్ము' అంటూ తన కళ్ళలో తిరుగుతున్న నీటిని ఆ పసివాడికి చూపించడం యిష్టం లేక గిరుక్కున వెనుదిరిగి వచ్చేశారాయన- ఆ రాత్రి కలత నిద్రే అయింది శివరామయ్య గారికి

మర్నాడు ఉదయం ట్రైన్‌లో వచ్చేడు కృష్ణమోహన్- ఇంట్లో మార్పు లేకపోయినా మనుమల్లో కొత్తగా వచ్చిన గాంబీర్యాన్ని



కీళ్ల పట్లు తనని కట్టి పడేయడం దేనికి?





నయం చేసే శక్తి మీ చేతుల్లోనే ఉంది.

మీ చేతుల వెచ్చని సౌమ్యమైన స్పర్శ, అయొడెక్స్‌లో గల నయం చేసే శక్తి— ఇవే తనకి కావలసినవి. అందుకే అయొడెక్స్‌ను అందుబాటులో ఉంచుకోండి. ఎందుకంటే అయొడెక్స్‌లో గాయపడిన ధాతువులను నయంచేసే అయొడిన్, నొప్పిని తగ్గించే మిథైల్ శాలిసిలేట్ చేరి ఉన్నాయి.

అయొడెక్స్ రోజుకు రెండుసార్లు రెండింతలు గుణకారి.

నొప్పి తగ్గేవరకూ, ఆ తర్వాత రెండు రోజుల వరకూనూ రోజుకు రెండుసార్లు అయొడెక్స్ వాడమని సిఫారసు చేస్తున్నారు డాక్టర్లు. ఎందుకంటే, నొప్పి ఒక లక్షణం మాత్రమే కాగా అసలు సమస్య లోపలి ధాతువులైన గాయం.

కనుక మీ ఆప్తులు ఎవరైనా కీళ్ల పట్లు బెణుకులు, కండరాల పట్లు, ఒళ్లు నొప్పులతో బాధపడటం జరిగితే కాస్త అయొడెక్స్ మర్దించండి. రోజుకు రెండుసార్లు. తమని రెండింతలు శీఘ్రంగా మళ్లీ చురుకుగా చేసినందుకు వారు మీకు ఋణపడి ఉంటారు.

అయొడెక్స్® — నయం చేసే శక్తిగల నమ్మకమైన బామ్.

SKOF — ఎస్‌కేఎఫ్ ఉత్పాదన

పసిగట్టేడు చెల్లెల్ని చాటుగా పిలిచి విషయాల్ని సేకరించేడు- అయింటి ఆర్ధిక పరిస్థితులు చెల్లెలు ద్వారానే తెల్సుకుంటాడతడు- ఎంత యిబ్బందొచ్చినా తండ్రి తనతో డబ్బు ప్రస్తావన తేడని అతనికి బాగా తెల్సు-

అందుకే పరిస్థితిని బాగా అర్ధం చేసుకుని మధ్యాహ్న భోజనమయ్యాక తండ్రిగదిలోకి వెళ్ళి ఆ విషయాన్ని ప్రస్తావించేడు- 'అప్పుడే నీకెట్లా తెల్సింది విషయం' అన్నట్లు చూశారాయన కొడుకు వైపు

'శ్రీను చదువు విషయమై నీకు సమస్యేం లేదు నాన్నా ఇక్కడ కాకపోతే వాడు నాదగ్గరుండిచదువుతాడు- ఇవాళ కాకపోయినా మరో సంవత్సరం పోయాకైనా మీరంతా నాదగ్గర కొచ్చేసే వారేగా అనవసరంగా మనసుపాడు చేసుకోకండి అంటూ ఎంతో తేలిగ్గా ఆ సమస్యను పరిష్కరించేసిన కొడుకు వైపు చూస్తూ మాటలు రాని బొమ్మల్లే వుండిపోయారు శివరామయ్య గారు

* * * * *

గుమ్మంలో అడుగు పెడుతూనే పెళ్ళికూతురి తండ్రిగా పరిచయమైన వ్యక్తిని చూసి ఆశ్చర్యపోలేదు శివరామయ్యగారు - అయన ప్రిన్సిపాల్ గారు! కానీ ప్రిన్సిపాల్ గారు మాత్రం ఒక్కక్షణం మాటలు రాని స్థితిలో కొయ్యబారిపోయి, తర్వాత తేరుకుని పశ్చాత్తాప పడి వారిని సాదరంగా లోపలి కాహ్వానించారు-

పెళ్ళిచూపుల ఏర్పాట్లు ఘనంగానే వున్నాయి-

'ఓనమాలు

'చూపులూ, ఫలహారాలూ అయ్యాక మధ్య వర్తిగా వున్నాయన మధ్యలో కొచ్చి, "పెళ్ళికూతురు అన్నదమ్ముడూ, పెళ్ళికొడుకూ స్నేహితులు కాబట్టి, పెళ్ళికొడుకూ, పెళ్ళికూతురూ అంతకుముందే చూసుకుని యిష్టపడ్డారు కాబట్టి వారిద్దర్నీ ఒకటి చేసే ప్రయత్నంలో మిగతా విషయాలు మాష్టారు గారు నిర్మొహమాటంగా మాట్లాడితే బావుంటుందని నా అభిప్రాయం" అన్నాడు-

"ఇందులో యింకమాట్లాడే దేముంది?" అన్నారు శివరామయ్యగారు- ఆ మాటకి ప్రిన్సిపాల్ గారూ, కృష్ణమోహనూ ఆయన వంక అదోలా చూశారు

"అదికాదు మాష్టారూ పిల్లలిలాగూ యిష్టపడ్డారు. కాబట్టి కట్నకాన్కల విషయం మీరు తేలిస్తే ముహూర్తాలు పెట్టుకుందాం. అబ్బాయి వుద్యోగ యోగ్యతలను బట్టి పదిహేను వేల వరకూ కట్నం ఎవరైనా యిస్తారు- కాని నాకంత శక్తి లేదు- పదివేలిచ్చి పెళ్ళి చేయగలను- మీరు అంగీకరిస్తే అది మా అదృష్టమే అన్నారు ప్రిన్సిపాల్‌గారు ఆయన వైపు ఆశగా చూస్తూ-

శివరామయ్య గారు అతని కళ్ళలోకి చూశారు- అభ్యర్ధిస్తున్నట్లు వున్నాయాకళ్ళు- కొడుకువైపు చూశారాయన! 'నాకు నచ్చింది కానీ మీ నిర్ణయమే తుది నిర్ణయం' అన్నట్లున్నాయి అతని చూపులు

'ఇవి జీవితాలు బావగారూ ఇందులో వ్యాపార సరళిలో డబ్బు ప్రసక్తి రాకూడదు- నేను నాకొడుకుని నా బాధ్యత మేరకు చదివించి పెద్దవాణ్ణి చేశాను- వాడి అదృష్టం కొద్దీ మంచి ఉద్యోగ మొచ్చింది. నాకూ ఒక ఆడపిల్ల వుంది కానీ కూతురిపెళ్ళి కొడుక్కి తీసుకున్న కట్నంతో చేయాలన్న వూహ నాకులేదు- ఎవరి జీవితాలు వారివి! డబ్బు అవసరం ఎంతున్నా వాడి యిష్టాన్ని కాదనలేను- మీ అమ్మాయి వాడు కోరుకున్న జీవిత భాగస్వామి- జీవితాలకి డబ్బు అవసరమే- కానీ డబ్బే జీవిత సర్వస్వం కాదు- నాయీ అభిప్రాయంలో ఎప్పుడూ మార్పురాదు- ముహూర్తాలు పెట్టించండి అంటూ లేచారు

అందరి ముఖాల్లోనూ ఆనందం తాండవించిందా క్షణంలో -

మర్నాడే ముహూర్తాలు పెట్టించుకొచ్చి శివరామయ్యగార్ని యేకాంతంగా కలిశారు ప్రిన్సిపాల్ గారు- 'నన్ను క్షమించండి మాష్టారూ అభిప్రాయాలెన్నివున్నా మీలా పాటించడం చేతకాలేదిన్నాళ్ళూ మనుషులలోని విజ్ఞానాన్నీ, మంచి తనాన్ని డబ్బుతో కొలవలేమన్నది నిజం నేనారోజు ఆస్థానంలో వుండి అలా జవాబు చెప్పినందుకు సిగ్గుపడుతున్నాను జీవితమనే చదువులో యీనాడు మీదగ్గర ఓనమాలు నేర్చుకున్నాను నా అభిప్రాయాలను నేనే గౌరవించే స్థితికెదగాలని నిశ్చయించుకున్నాను అందుకే నేనా కాలేజీ ఉద్యోగానికి రాజీనామా చేశాను

నమ్మలేనట్లు అతని ముఖంలోకి ఆశ్చర్యంగా చూశారు శివరామయ్య గారు ఆయన నయనాలు శాంతిగా కాంతితో మెరుస్తున్నాయి ' ☐

వారఫలం

8–11–1985 శుక్రవారం మొదలు 14–11–1985 గురువారం వరకు

★ **మేషం:** ఈ వారం మీకు రాబడికి ఏ విధంగా తక్కువ లేదు ఎంతో చేతికందుతుంది. వ్యాపారమైతే బాగా పుంజుకొంటారు. అయినా ప్రయోజనం? అంతకు అంత వ్యయం అప్పులు తీర్చవలసిన అగత్యం కూడా ఏర్పడుతుంది స్త్రీలకు ఉద్యోగరీత్యా ఒక మెట్టు ఎక్కడం, శుభవార్తా శ్రవణం

★ **వృషభం:** ఎవరిని నమ్మాలో, ఎవరిని కూడదో తెలిసికోలేక తికమకపడుతారు. ఇచ్చిన డబ్బు, చేతికందుతుందా? అనే అనుమానం కూడా రావచ్చు. కొంత నష్టపోనూ పోవచ్చు. సాటివారిలో గౌరవానికి భంగం రావచ్చు ఇలాంటి స్థితిలో మీ అంతర్యాలు యితరులకు చెప్పకండి: స్త్రీలకు: వస్తుసేకరణ, సమయానికి ద్రవ్యం అందటం లాంటి మేళ్ళు

★ **మిధునం:** పైకి బాగా నటిస్తూ లోలోపల మిమ్ము వ్యాఖ్యానించే వారుంటారు, గమనించండి ఎలాగైనా మీ రహస్యాలు బైట పెట్టాలని కొందరి యత్నాలు. ఇన్నింటికీ గ్రహస్థితియేకారణం. అలవాటుగా చేసే పనులకుఅంతరాయాలు రావచ్చును. స్త్రీలకు: ధనలబ్ధి, ఉద్యోగమందు అభివృద్ధి

★ **కర్కాటకం:** ఒక విషయంలో అపజయం కలిగిందని ఊరక వాపోకండి. అందువలన ప్రయోజనం లేదు. 'కృషితో నాస్తి దుర్భిక్షమ్' యత్న లోపం చేయరాదు అనుకోకుండా బంధువులో, మిత్రులో యింటికి రాగలరు. ఆదరించవలసిన అగత్యమున్నది. అధిక వ్యయమున్నది. స్త్రీలకు:వస్తుసేకరణ. అప్రయత్నంగా ధనాదాయం గ్రహించండి

★ **సింహం:** ప్రభుత్వ పరంగా, వ్యాపారరీత్యా మీకేదైనా రావలసి ఉంటే, దినం శ్రేష్ఠమే. విలువ గల వస్తువులు గాని, వాహనంగాని కొందరు సమకూర్చుకోగలుగుతారు. పదిమందిలో ప్రతిష్ఠకు అవకాశమున్నది స్త్రీలకు:నాలుగు విధాలా అనుకూలం, కళారంగావకాశాలు లభ్యం కాగలవు.

★ **కన్య:** అయినదానికి కానిదానికి యిబ్బంది పడతారు. నూతన వ్యక్తులు యింటికి రావటం వలన ఏవో ఉపచారాలు చేయవలసి రావచ్చు మిత్రవర్గాన్నుండి మీకూ ఏదో మేలు చేకూరుతుంది. వ్యాపారాన మీకుగల చాకచక్యం బయలుపడనీయకండి. స్త్రీలకు:ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. కుటుంబానందానికి కొరత యుండదు. గ్రహించండి.

★ **తుల:** మీకు ప్రభుత్వానికో, పరిపాలనా విధానానికో సంబంధముంటే బహుజాగ్రత్తగా ఉండాలి. ఆదాయంలో ఏమాత్రం లోపం రాదని గ్రహించాలి. నూతన మిత్రులు దాపునకు రానున్నారు మేలే. స్త్రీలకు: సుఖశాంతులు, ధనాదాయం, కుటుంబవృద్ధికి అవకాశం గలవారమే

★ **వృశ్చికం:** అన్ని విధాలా అనుకూలముంటుంది ప్రజారంగాన పేరుప్రతిష్ఠల కవకాశమున్నది నల్లని వస్తు విక్రేతలు మీరయిన మంచి లాభాలే పుంజుకుంటారు కొందరు భూమిగాని, యిల్లు గాని కొనాలని యత్నిస్తారు కూడ స్త్రీలకు ఆరోగ్యాభివృద్ధి, వృత్తి యందు అభివృద్ధి ప్రయాణానుకూలత కూడ చేకూరగలదని గ్రహించాలి.

★ **ధనుస్సు:** వ్యవహారరీత్యా యిది ఉత్తమ ఫలదాయక దినం. ఇంట శుభం జరుగునేమో గమనించేది నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడగలదు, తద్వారా మేలు కూడా సంభవమే శుభప్రస్తావనల కవకాశం కూడా ఉంటుంది. స్త్రీలకు:ధనసంపత్తికి, ఇంట శుభం జరిగే అనుకూలతకు నెలవైన వారం

★ **మకరం:** ఇటీవల ఒకటి రెండు మార్గాల యిబ్బందులొచ్చాయి. అధికంగా ఖర్చు కూడా చేయటం జరిగింది నూతన వ్యక్తులు కూడ యింటికి రావటం జరిగింది. అప్పులు వసూలగుటకు అవకాశం ఏర్పడింది గదా! స్త్రీలకు: అనుకోకుండా ప్రయాణాలు తగులుతాయి. ఆశించినట్లుగా కొందరకు 'ప్రమోషన్' లభించవచ్చు

★ **కుంభం:** వ్యాపారరీత్యా అనుకూలత, వ్యవహారం మీ ప్రక్కనే మొగ్గు చూపటం, ఇంట శుభం జరగటం, మీకు రావలిసిన డబ్బు సమయానికి అందటం గమనించగలుగుతారు. శుభప్రస్తావనల నిమిత్తం, బంధువుల యింటికి పోవటం కూడా కొందరకు చెప్పవచ్చు. స్త్రీలకు:నూతన విధానాన ఆదాయం, వృత్తి యందభివృద్ధి.

★ **మీనం:** రాజకీయంగా ఎలాంటి అనుకూలత జరుగబోదని గ్రహించగలుగుతారు. ఇతరుల పరంగా నిలిచిన డబ్బు చేతికి అందగల అవకాశం కూడా ఉన్నది. ఒకానొక విషయంలో నష్టపడవలసిన అగత్యముంటుంది. స్త్రీలకు:స్థితి యందు పెంపు, ధనలబ్ధి, నూతన వస్తుసేకరణకు అవకాశం గలవారం, గ్రహించండి.

–విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

వ్యక్తిగతం



శ్రీమతి సరళా గ్రేవల్ ప్రధాన మంత్రి అంతరంగిక కార్యదర్శి పదవిలో నియమింపబడిన తొలి మహిళ గతంలో ఈమె వైద్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖలో కార్యదర్శిగా పని చేశారు ఇటీవల కార్యదర్శుల శాఖల పునర్ వ్యవస్థీకరణలో ఈమె ఈ పదవిలోకి వచ్చారు. గతంలో పార్లమెంటరి కార్యదర్శిగా, ప్రధాని రాజీవ్ గాంధీకి అత్యంత సన్నిహితుడిగా ఉన్న శ్రీ అరుణ్‌సింగ్ నిర్వహించిన బాధ్యతలని ఇక ముందు ఈమె చూస్తారు 1952లో పంజాబ్‌నించి ఐ. ఎ ఎస్ కి ఎంపిక అయిన ఈమె దేశంలో ఐ ఎ ఎస్. లోకి వచ్చిన మహిళలలో రెండవ వ్యక్తి. ప్రధాన మంత్రి కార్యాలయంలో అనధికారుల నియామకాన్ని ప్రయోగాత్మకంగా ఎత్తివేయాలన్న శ్రీ రాజీవ్‌గాంధీ ఉద్దేశ్యానికి కార్య రూపమే ఈమె నియామకం మరో రెండు నెలలలో ఈమె పదవీ విరమణ చేయాల్సి ఉన్నామరి కొంతకాలం కొనసాగే అవకాశం ఉన్నది □



శ్రీమతి శాలినీబాయి కురాడే పూనేలోని ఒక సంఘ సేవకురాలు. వ్యభిచారవృత్తిలో ఉన్న పడతులని సంఘటిత పరచి వారి ప్రయోజనాలని కాపాడటం కోసం ఈమె ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు. రేణుకా వైభవ్ అర్బన్ కో ఆపరేటివ్ సొసైటీ పేర దానిని రిజిస్టర్ చేయించారు పదకొండు మందిగల డైరెక్టర్ల బోర్డులో ఎక్కువమంది వ్యభిచార గృహ యజమానురాళ్లే ఉన్నారు స్థానిక వడ్డీవ్యాపారస్తుల దోపిడీకి గురికాకుండా సభ్యులకి తక్కువ వడ్డీకి అప్పులు ఇవ్వడానికి, వృత్తి మానివేసి స్వతంత్రంగా చిన్నచిన్న వ్యాపారాలని పెట్టుకోడానికి సహకార సంఘం సహాయపడుతుంది సదాచార సంపన్నులైన చుట్టుపక్కల కుటుంబాల వారుకూడా సానుభూతి కనపరుస్తూ ఉండటం ఆశాజనకంగా ఉంది. పూనాలోని రెండు పెద్ద ధర్మ సంస్థలు ఈమె స్థాపించిన సహకార సంఘానికి నిధులు సమకూర్చడానికి ఆసక్తిని కనపరుస్తున్నాయి □

సీరియల్

త్రివేణీసంగమం

దూరాల వెంకటరావు

(గత సంచిక తరువాయి)

రోజులు గడుస్తున్నాయి పిల్లలు నా దగ్గర బాగా చేరికయిపోయారు. తల్లిలేని ఆ పసికందులను చూస్తే నా హృదయం ద్రవించుకుపోయింది అందుకే నా కడుపున పుట్టిన బిడ్డల కంటే ఎక్కువగా వాళ్ళను చూడాలని నిర్ణయించుకున్నాను

దీనికి వారెంతో పొంగిపోయారు ఒక రెండు మార్లు తన కృతజ్ఞతలు కూడా తెలియజేసారు

ఉన్నట్టుండి ఓ మారు, "నువ్వు అపరేషను చేయించుకోకూడదూ' అన్నారాయన అర్థంగాక వెర్రిమొహం వేసాను

'అదే, పిల్లలు కలగకుండా వుండటానికి '

"అదేమిటి ఒక బిడ్డైనా లేకుండా ఆపరేషనా?" ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసాను.

'ఇప్పుడెలాను, ముగ్గురు పిల్లలు ఉండనే వున్నారు. వాళ్ళు మాత్రం నీ పిల్లలు కారా?'

అతడి మాటలు నాకు చాలా బాధనిపించాయి

అవేం మాటలండి. ప్రతి స్త్రీ మాతృమూర్తి కావాలని తపిస్తుంది నా కడుపునో కాయ కాయనివ్వండి తర్వాత మీరు చెప్పినట్టే అపరేషను చేయించుకుంటాను" అన్నాను స్థిరంగా

ఇంతకీ ఇది అతనికి పుట్టిన బుద్ధి కాదని, వాళ్ళ వాళ్ళు మప్పిందని తర్వాత తెలిసింది నా కడుపునో కాయ కాస్తే అతగాడి పిల్లల్ని అలక్ష్యం చేస్తానేమోనని వాళ్ళ బెంగ వాళ్ళ తెలివి తక్కువతనానికి నవ్వొచ్చింది. నాకు పిల్లలు లేకుంటే మాత్రం వాళ్ళను ప్రేమగా చూడాలని ఎక్కడుంది? వాళ్ళ సంకుచిత మనస్తత్వం బయటపడటంతో వాళ్ళ మీద సదభిప్రాయం పోయింది,

నేను ససేమిరా అందుకు అంగీకరించలేదు

అత్తగారు, ఆడబడుచులు అందరూ ప్రోద్బలం చేసారు నానా దుర్భాషలూ ఆడారు

ఐతే నా మొండితనం వాళ్ళ ప్రయత్నాన్ని విరమింపజేసింది

ఆ తర్వాత ఏం జరిగిందో తెలుసా? నువ్వెంతో ఆశ్చర్యపోతావు ఒకరోజు అయనే స్వయంగా హాస్పిటలు కెళ్ళి వెసక్టమీ చేయించుకున్నారు.

అనాటి నుండి నా గుండె బండైపోయింది నేను రాక్షసినైపోయాను.

జరిగిన కథ–5 : అరుంధతి రూంమేట్స్ వనజ, గిరిజ, మాల. అరుంధతి వరకట్నం తీసుకునే యువకుడిని పెళ్ళి చేసుకోనని పెళ్ళి మానేస్తుంది ఆమె ఇద్దరి చెల్లెళ్ళకు పెండ్లి చేసి, పెద్ద కూతురు పెళ్ళి చేసుకోలేదనే బెంగతో నే మరణిస్తాడు తండ్రి మాధవరావుగారు అరుంధతి అంటే రమేష్‌కి అభిమానం తను చదివిన కాలేజీలో నే పోస్టులు ఖాళీలున్నాయని తెలుసుకున్న అరుంధతి అక్కడికి వెళ్ళి అప్లై చేస్తుంది. ప్రిన్సిపాల్ వారం రోజుల్లో పోస్టింగ్ ఆర్డర్సు పంపిస్తానని వాగ్దానం చేస్తారు. తిరుగు ప్రయాణంలో తన క్లాస్ మేట్ వనజను కలుస్తుంది వనజ భర్త ప్రకాష్ అని, వారిద్దరు విడిపోయారని తెలుసుకుంటుంది. రమేష్, అరుంధతి రిజిస్టర్ మ్యారేజి చేసుకుంటారు మాల అరుంధతికి ఉత్తరం రాస్తుంది

"నీ పిల్లల కోసం, నాకు పిల్లలు కలిగే అవకాశం లేకుండా చేసావు నీ పిల్లలిలా సుఖపడతారో చూస్తాను " అనుకుని ఆ ఇంట్లో అందరిని అలక్ష్యం చేయసాగాను. నేనలా ప్రవర్తించడంలో అర్థం లేదంటావా? నేనే కాదు ఆ స్థితిలో ఎవరైనా అలాగే వుంటారు.

నా ప్రవర్తనపై అతను తరుచూ విరుచుకుపడుతూ వుండేవారు. రోజూ పోట్లాటలు. ఇలా రెండేళ్ళు గడిచాయి. ఆ ఇంట్లో శాంతి సౌఖ్యాలు పూర్తిగా మృగ్యమయ్యాయి మనసు బాగోలేనప్పుడెల్లా పుట్టింటికి వెళ్ళటం రావడం నా స్థితిని చూసి మా వాళ్ళందరూ ఎంతో బాధపడ్డారు. సానుభూతి చూపడం మినహా వాళ్ళేం చేయగలరు?

అహర్నిశలూ ఆలోచించి ఆలోచించి నా మెదడు అలసిపోయింది నాకో పాపో, బాబో కావాలి. నలుగురిలా నేనూ తల్లి ననిపించుకోవాలి. ఎలా? అతనికి డైవోర్సిచ్చి ఆ కలుషిత వాతావరణం నుండి బయటపడి స్వేచ్ఛా వాయువుల్ని పీల్చుకుని జీవితంలో మళ్ళీ నూతనోధ్యాయ మారంభించటమే దాని పరిష్కారమనుకొంటున్నాను. ఐతే నా నిర్ణయాన్ని ఆచరణలో పెట్టే ముందు నీ సలహా తీసుకోవాలనిపించింది చెప్పు అరూ! నా నిర్ణయంలో ఏమైనా లోపముందా? ఇప్పుడు నన్నేం చేయమంటావో చెప్పు. నీ ఉత్తరం కోసం వొళ్ళంతా కళ్ళు చేసుకుని మరీ ఎదురు చూస్తూ వుంటానని మరచిపోకు

నీ ప్రియమైన స్నేహితురాలు

మాల

అరుంధతి మొహంలో నెత్తురు చుక్కలేదు

ఆమె హృదయపు లోతుల్లోకి ముల్లు ఏదో దిగబడి నట్టనిపించింది. ఆమె కళ్ళల్లో సన్నగా కన్నీటిరేఖ మెరిసింది. మళ్ళీ ఉత్తరం కేసి చూసింది. మౌనంగా ఏడవసాగింది

"తొందరపడి చెసుకునే పెళ్ళి గురించి తీరుబడిగా కృంగిపోవలసి వస్తుందన్న' ఆంగ్ల మహాకవి మాటలు తన స్నేహితురాలి విషయంలో అక్షరాలా ఋజువయ్యాయి

ఒక ప్రక్క చితికిన వనజ కాపురాన్ని నిలబెట్టాలనుకుంటున్న తరుణంలో మాల జీవితం మరో సమస్య అయి కూర్చుంది తాము నలుగురూ ఒకే ఆశయంతో ఒకే దగ్గర చదూకున్నారు ఐతే నలుగురి దారులూ నాలుగు రకాలుగా మారిపోయాయి వారిలో ఏ ఒక్కరూ సఖపడటం లేదన్న తలంపు రావడంతో ఈ దేశంలో, స్త్రీగా పుట్టడమే నేరమనిపించింది

ఐతే, లోకంలో అందరూ అలాగే వుంటున్నారా? ఎంతమంది పెళ్ళిళ్ళు చేసుకొని సుఖంగా కాపరాలు చేసుకోవటంలేదు వనజ, మాలలాంటి జీవితాలు ఏ సినిమాల్లోనో చూస్తాం తప్పా వాస్తవంలో కనుచూపు మేరలో కానరావు ఐతే తన స్నేహితుల జీవితమే అలా మారినందుకు, బాధతో ఆమె హృదయం బరువెక్కిపోయింది.

మాల వ్రాసిన ఉత్తరానికేదో సలహా యివ్వాలి ఏమని సలహా ఇవ్వాలి? అందరికీ సలహాలిచ్చేటంత ఆరిందయి పోయిందా తను?

మాల తనకు తాను తీసుకున్న నిర్ణయమే ఆమోదయోగ్యంగా అనిపించిందా క్షణంలో వెంటనే వనజ దైన్యంగా కళ్ళ ముందు మెదిలింది తొందరపడి భర్తను దూరం చేసుకుని ఆమెంత మధనపడుతున్నది? - ఇలా

విభిన్న కోణాలలోంచి అలో చిస్తూ వుంటే శరీరమంతా ముచ్చెమటలు పోసాయి. ముఖంమీద పేరుకున్న స్వేద బిందువులను చీర చెంగుతో తుడుచుకున్నది

ఉత్తరం మరోమారు చదివింది. మళ్ళీ దీర్ఘాలోచనలో పడింది. డ్రాయర్లోంచి పెన్ను, కాగితం తీసి వ్రాయడాని కుపక్రమించింది. కాగితంపై కలం ఆగకుండా జరజర పరుగెత్తింది

వ్రాసిన ఉత్తరం మరో సారి చదివి మడతపెట్టి కవర్లో వుంచింది.

8

'హల్లో రమేష్ ఇదేనా రావడం" చిరునవ్వుతో పలకరించాడు ప్రకాష్ అతడి ఆకస్మిక రాక కాశ్చర్యపోతూ.


"ఊఁ నీతో పని పడి ఇలా బయలుదేరి వచ్చాం" చేతిలో వున్న బ్రీఫ్‌కేసు, భుజాన ఉన్న బేగు క్రిందికి దింపాడు

"చాలా మంచి పని చేసావు. ముందుగా, వస్తున్నట్లు లెటరు డ్రాప్ చేసుంటే స్టేషనులో నే రిసీవ్ చేసుకుని వుండేవాణ్ని. రండి కూర్చోండి

అరుంధతి రమేష్ అక్కడున్న సోఫాలో చతికిలబడ్డారు వారికెదురుగా వున్న సోఫాలో కూర్చున్నాడు ప్రకాష

నౌకరు పెట్టి, బేగు లోనికి తీసుకెళ్ళాడు.

గదంతా పరికించసాగాడు రమేష్. వైట్ పెయింటు చేయబడ్డ గోడలకు



రెండు మూడు చిత్రపటాలు వ్రేలాడుతూ మరింత శోభను చేకూర్చాయి

కిటికీలకు, ద్వారమందాలకు ఖరీదైన కర్టెన్లు వ్రేలాడుతున్నాయి గోడమీద వున్న బ్లాక్ డయల్ వాల్ క్లాక్ ఎనిమిది గంటలు చూపుతోంది

అరుంధతి ప్రకాష్ వైపు ఓ క్షణంపాటు తేరిపారి చూసింది. ఆ రోజు తన భర్తతో వచ్చినప్పుడు స్లిమ్‌గా వుండేవాడు ఇప్పుడు రవంత లావెక్కినట్లనిపించింది అరుంధతి కళ్ళకు అతడి ముఖంలో, మాటలలో భార్యను వదలేసానన్న బాధకాని, నైరాశ్యంకాని మచ్చుకైనా గోచరించలేదు

చదువూ - హోదా, సభ్యత - సంస్కారం వుట్టిపడుతున్న ప్రకాష్‌ను చేజేతులా దూరం చేసుకున్న వనజపై అంతులేని జాలేసింది

ప్రకాష్ కూడా ఆమెనో మారు సూటిగా చూసి సభ్యత కోసం వెంటనే దృష్టి మరల్చాడు ఆమెను ఎక్కడో చూసినట్లనిపించిందతనికి

ఆమెకు, రమేష్‌కు గల సంబంధాన్ని వూహిస్తున్న ప్రకాష్‌తో

'చెప్పడం మరిచాను ఈమె నా మిసెస్ అరుంధతి" పరిచయం చేసాడు రమేష్

త్రివేణీసంగమం

సమస్కారం చేసింది అరుంధతి అతి వినయంగా.

నువ్వు పెళ్ళి చేసుకున్నావా?' అతడి గొంతుకలో ఆశ్చర్యం ధ్వనించింది

'ఏం? చేసుకోకూడదా?"

అబ్బే, అది కాదు ఎవరికీ తెలియపరచకుండా

'కొన్ని అనివార్య పరిస్థితులలో మీకెవ్వరికి ఇన్విటేషన్స్ పంపకుండా చేసుకోవలసి వచ్చింది

నేను మీకు జ్ఞాపకమున్నాననుకుంటాను అరుంధతి వంక చూస్తూ అడిగాడు ప్రకాష్

లేకేమి ఆ రోజు మీరు ఈయనతో మా ఇంటికి

ఎగ్జాట్లీ కరెక్ట్ నా ఎక్స్‌పెక్టేషన్ రైటేనన్న మాట

ఫరవాలేదే, మనుషుల్ని ఒక్కమారు చూస్తే చాలు గుర్తుపట్టగలరన్న మాట

ఈ సంబంధం తప్పి పోయిందనుకున్నాను.'

అనుకోవడమేమిటి పూర్తిగా తప్పిపోయింది మా నాన్నకి సంబంధం బొత్తిగా అయిష్టం ఆయన కట్నాలకిచ్చే ప్రాధాన్యత పిల్లకివ్వరు అందుకే వారి ఆశీర్వాదం లేకుండానే ఈమెను చేపట్టవలసి వచ్చింది' అన్నాడు రమేష్

అందుకే మేరేజస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ అన్నారు పదండి బాత్ రూమ్‌కెళ్ళి కాస్త రిఫ్రెష్ అవండి ఎప్పుడు బయలుదేరారో ఏమిటో

అతని మాట ప్రకారం అరుంధతి, రమేష్ సోఫాలోంచి లేచారు

అరుంధతి బాత్‌రూము నుండి వచ్చి అద్దం ముందు టాయిలెట్ అవసాగింది అప్పుడే వ్యాండుకున్న చీరలు, లంగాలు కంటపడ్డాయి

అవి ఎవరివై వుంటాయాయని ఒక క్షణం ఆలోచించింది ప్రకాష్ ఎవరినైనా వుంచుకున్నాడా? ఏమో' అతడు మగవాడు ఏం చేసినా ఈ సమాజంలో ఆక్షేపణ వుండదు

అదే నిజమైతే, ఆ ఇంట్లో ప్రకాష్ తప్ప మరో వ్యక్తి కాన రావడం లేదు తన వూహ పొరపాటేమో' అవి వనజ చీరలై ఎందుకు వుండకూడదు? - ఇలా ఆలోచిస్తూ వంటగది వైపు వెళ్ళింది

ప్రకాష్ కిచెన్‌లో స్టౌ అంటించి నలభీమ పాకం ప్రారంభించాడు

'అన్నయ్యగారూ' ఆ వంట పని నాకు వదిలేయండి నేను చూసుకుంటాను' అన్నది అరుంధతి సానుభూతిగా

నో నో మీరు గెస్టులు మీ చేత వండించడమా?

'ఫరవాలేదు ఇది ఆడవాళ్ళు చేసే పని మీరూ, ఆయన హాల్లో కూర్చుని మాట్లాడుకుంటూ వుండండి క్షణంలో ఈ పని పూర్తి చేస్తాను'

'సరే మీ యిష్టం చూడండి - ఇది పెసరపప్పు, ఇది పోపుల డబ్బా, అవిగో కూరలు ' అని చెప్పి అక్కడ నుండి జారిపోయాడు ప్రకాష్

భోజనం ముగించి హాల్లోకొచ్చేసరికి పన్నెండు దాటింది

'నాతో ఏదో పని అన్నావ్ ఇప్పుడు చెప్పు అన్నాడు ప్రకాష్

అరుంధతి, రమేష్‌లు ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు ప్రస్తావనెలా ప్రారంభించాలో వారి కర్థంకావడంలేదు

రమేష్ ఒక నిముషం తటపటాయించి - నువ్వు మరోలా అనుకోకుండా వుంటే నీ గురించి కొన్ని ప్రశ్నలు వేయాలనుకొంటున్నాను

"నిరభ్యంతరంగా స్నేహితుల మధ్య 'అనుకోవడాలు' వుండవు

నీ భార్యకు డైవోర్సిచ్చావని తెలిసింది"

అది చాలా పాత విషయం వెరీ ఓల్డ్ ఇన్సిడెంట్ '

కారణం తెలుసుకోవచ్చా

చెప్పుకుపోతే చాలా కారణాలు వున్నాయి అవిప్పుడు మననం చేసుకొని మనసు పాడు చేసుకోలేను మరే విషయమైనా నిస్సంకోచంగా అడుగు ఓపిగ్గా సమాధానమిస్తాను .

'పోనీ విడాకులిచ్చాకా ఎలా ఫీలవుతున్నావో చెప్పు

"హేపీగా వున్నాను

ఆమెతో అంతకాలం కాపరం చేసావు కదా ఒక్కమారు కూడా ఆమె గుర్తుకు రావడంలేదా?'

మనం నిద్ర పోయేటప్పుడు అనేకమైన కలలు కంటాము వాటిలో మరచిపోలేనివి, మధురాతి మధురమైన స్వప్నాలుంటాయి అలాగే పీడకలలూ వుంటాయి పీడకలల్ని మనం ఎప్పుడూ గుర్తుకు తెచ్చుకొనేందుకు ప్రయత్నించం అది అంతే

'మీరు మగవారు అందుకే అంత తేలిగ్గా వైవాహిక బంధానికి తిలోదకాలిచ్చి గతం పీడకలలా మరచిపోగలుగుతున్నారు కాని ఆమె హైందవస్త్రీ అంత తేలిగ్గా తీసి పారేయలేదు" అన్నది అరుందతి వాళ్ళ సంభాషణలో పాల్గొంటూ

'క్షమించండి ఇటువంటి విషయాలలో స్త్రీలకే సానుభూతి చూపిస్తారందరూ ఆమె సంగతి మీకు సంపూర్తిగా తెలియక అలా మాట్లాడుతున్నారు ఆమెను స్త్రీ అని అనుకుంటే యావత్ మహిళా లోకానికే కళంకం కాస్త కోపాన్ని అభినయిస్తూ స్థిరంగా పలికాడు ప్రకాష్

త్రివేణీసంగమం

మీరు పొరబడుతున్నారు వనజ మీరనుకున్నంత

ఆమె పేరు వనజని మీరెలా తెలుసుకున్నారు? ఆశ్చర్యాన్ని వెళ్ళగక్కాడు

వనజ నా క్లాస్ మేట్ అంతేకాదు మేమిద్దరం ఒకే రూములో వుంటూ చదూకునే వాళ్ళం ఆమె మనస్తత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకున్న దానిని

'అలాగా', అంటూ డ్రాయరులోంచి కొన్ని కాగితాలు తీసి - ఇవి ఆమె వ్రాసిన ఉత్తరాలు భారతదేశంలో పుట్టిన ఏ ఆడది తన భర్తకిలా వ్రాయగలదేమో చూడండి వీడని అనురాగంతో అన్నిటికీ సహించి ఆమెకెన్ని ఉత్తరాలు వ్రాసానో ఆమెనే అడగండి నా ఓరిమి,, మంచితనం ఆమె దృష్టిలో చేతగాని తనమైంది అటువంటి స్త్రీని మీరు సమర్థించడం ఆశ్చర్యంగా వుంది

అరుంధతి ఆమె వ్రాసిన ప్రతి వుత్తరం పరిశీలించింది

ఏం మాట్లాడాలో తెలియక మౌనం వహించాడు రమేష్

అవి ఆమె ఆవేశంలో, వుద్రేకంలో వ్రాసినవి అవిప్పుడు మచ్చుకైనా కనిపించవు అన్నీ కాలగర్భంలో కరగిపోయాయి ఆమె పశ్చాత్తాపంలో కడిగిన ముత్యం రాత్రింబవళ్ళూ తన అవివేకానికి తానే నిందించుకుంటోంది ఆమె తండ్రి పోయాడు అన్నదమ్ముల ఆదరణ కరువైంది విరక్తిగా యోగినిలా జీవిస్తోంది ఆమె పరిస్థితిని కళ్ళారా చూసిన నా హృదయం మంచులా కరగిపోయింది ఆమె చేసింది తప్పే ఆమె తప్పును సమర్థించటం లేదు అసలు తప్పు చేయని వారెవరున్నారీ లోకంలో? ఆమె తన తప్పు తెలుసుకుంది పశ్చాత్తాపానికి మించిన శిక్ష మరొకటుండదు ఇప్పుడామె మీ కరుణా కటాక్షాల కోసం పరితపిస్తోంది ఆమె పరిస్థితిని మీకు వివరించి ఇరువుర్నీ కలపాలనే సదుద్దేశంతో వచ్చాం చెప్పండి ప్రకాష్‌గారూ! మాట్లాడరేం? ఆమె తన కన్నీటితో మీ పాదాలను కడిగి పాపప్రక్షాళన చేసుకోవాలనుకుంటున్నది కరడు గట్టుకుపోయిన మీ మనసు మరి కరుగదా? మళ్ళీ ఆమెను స్వీకరింపలేరా? ముక్తకంఠంతో పలికింది అరుందతి

ఎక్స్క్యూజ్‌మీ అరుందతిగారూ, వెరీ ఎక్స్క్యూజ్‌మీ నేనిప్పుడు వివాహితుణ్ణి "

ఆ మాటలకు విభ్రాంతి చెందారు అరుంధతి, రమేష్ వారి నోట నుండి మరి మాటలు పెగలలేదు

కొన్ని క్షణాలు నిశ్శబ్దం వారి మధ్య చోటు చేసుకుంది

తిరిగి అరుంధతే అన్నది -'మీరు సెకెండ్ మ్యారేజ్ చేసుకున్నారని తెలియక మీరిరువుర్నీ కలుపుతానని వనజకు మాట ఇచ్చి వచ్చాను ఆమె నా కోసం ఎదురు చూస్తూ వుంటుంది మళ్ళీ ఆమెకు నా మొహం ఎలా చూపను ?

ప్రకాష్ మరి మాట్లాడలేదు

'నువ్వు వివాహం చేసుకున్నంత మాత్రాన ఆమెను చేరదియకూడదని ఎక్కడుంది? వేర్ దేరీజ విల్ దెరీజె వే అన్నాడు రమేష్

ఔను ప్రకాష్‌గారు వారు చెప్పినట్లు మనసుంటే మార్గముండకపోదు అన్నది అరుంధతి తన ఆదుర్దాను కూడా బహిర్గతం చేస్తూ

'అదెలా సాధ్యం? ఆమెకు, నాకూ లీగల్‌గా అన్ని సంబంధాలు తెగిపోయాయి ఇప్పుడు ఆమెకు నాపై ఎట్టి అదికారం లేదు అన్నాడు ప్రకాష్

ఆమెకు కావలసింధి మీపై అధికారం కాదు హక్కు అంతకన్నా కాదు ఆదరణ అనురాగం '

వారి మాటలకు నిశ్చేష్ఠుడై చూడసాగాడు ప్రకాష్

మళ్ళీ అరుంధతే అన్నది – ఆమె ఇప్పుడు వుద్యోగం చేస్తోంది మీరు ఆమెపై ఆర్థికంగా ఏమీ వెచ్చించనవసరం వుండదు మీ రామెకు 'భర్త' అని సంఘంలో సగౌరవంగా చెప్పుకునే అవకాశం అంతే ఇక కోర్టులు – అవి నామమాత్రం కలసి వున్న ఆలుమగల్ని అవి విడదీయలేవు విడిపోయిన జంటల్ని ఏకం అంతకన్నా చేయలేవు అందువల్ల మనస్ఫూర్తిగా మీరు కోరుకుంటే చెప్పండి రేపు ఈపాటికి మీ పాదాలపై వ్రాలిపోతుంది '

ఆమె ఆప్తురాలిగా మీ ఆరాటాన్ని అర్థం చేసుకున్నాను ఆమె పట్ల మీకు గల ప్రేమాభిమానాలకు జోహార్లు కాని నాకిప్పుడు బార్య వుంది ఆమెను కూడ తీసుకు వస్తే ఇద్దరికి పొత్తు కుదరటం అనూహ్యం అలా అనుకోవడం కూడా అవివేకమౌతుంది ఒకే వరలో రెండు కత్తులెప్పుడూ ఇమడవు అందువల్ల ఇక ప్రస్తావన విరమించడం శ్రేయస్కరం మీరు కూడా చదూకున్నారు నన్ను సరిగ్గా అర్థం చేసుకునేందుకు ప్రయత్నించండి

మరి మాట్లాడలేదు అరుంధతి

'బైది బై ఐ లైక్ టు టిల్ యు ఎ గుడ్ న్యూస్ రేపో నేడో నేను తండ్రిని కాబోతున్నాను

ఆ మాటల కిద్దరూ అనాలోచితంగా కంగ్రాట్యులేషన్ చెప్పారు

నా బార్య కొడుకు పుట్టాలని కోరుకొంటోంది నాకు పాపే కావాలని వుంది ఆ శుభ సమయంలో మీ రాక కోసం ఎదురు చూస్తూ వుంటాను ఇదుగో ఎడ్రస్ అక్కడికి వస్తే నా బార్య శ్యామల్ని కూడా చూద్దురు గాని ఆమెకూ ఆత్మీయులన్నా, అభిమానులన్నా ప్రాణం "

యాంత్రికంగా యడ్రస్ కాగితం అందుకున్నాడు రమేష్

బిడ్డ పుట్టగానే టిలిగ్రాం ఇస్తాను తప్పకుండా వస్తారు కదూ!"

డెఫినెట్లీ ఇక్కడ నీ స్టేట్‌మెంటులో చిన్న సవరింపు బిడ్డ పుట్టాకా కాదు కాన్పు ముందే టిలిగ్రాం ఇవ్వాలి అన్నాడు రమేష్

చిరునవ్వు నవ్వి 'అలాగే' అన్నాడు ప్రకాష్

వనజ జీవితంలో మళ్ళీ వసంతం రావాలని ఊరంత ఆశతో వచ్చారు అనుకున్న దొకటి ఐనది మరొకటి 'మేన్ ప్రపోజస్ గాడ్ డిస్పోజస్' నిస్పృహగా, నిరాశగా ప్రకాష్ వద్ద శలవు పుచ్చుకుని తిరుగు ముఖం పట్టారు


(ఇంకా ఉంది)

నిత్యదీపావళి

ఉగ్రవాదులు భారతోర్వి చీకటినింప
చట్టాల దివ్వెలు పట్టుకొనుచు
అస్సాము పంజాబు నావరించిన యంధ
కారంబు చర్చల కాంతి దుడిచి
తమిళుల హృద్దర్పణముల గ్రమ్మిన తమి
పాప ధైర్యపు చిచ్చుబుడ్ల కాల్చి
బహు సమస్యా పత్ర ధ్వాంత విహంగాలు
కలగ నెత్తుల టపాకాయలేసి

ఏటికొకసారి కాక యీనాటి కిట్లు
భరత భూమిని నిత్యదీపాళి జరుపు
కాలమరుదెంచె నేతకు; పూలపాన్పు
ముళ్ళపాన్పయి కష్టాల ముంచుచుండ

– సూర్యదేవర రవికుమార్



ఎవరన్నారు నేను రిటైర్ అయ్యానని. కొత్త జీవితాన్ని ప్రారంభించానంతే! ప్రతి రోజు చిన్ననాటి స్నేహితులతో కలిసి షికారుగా పార్కుకి వెడతాను. పాట కచేరీలకు, హరికథలకు, గ్రంథాలయానికి వెడతాను. పెరట్లో మొక్కలకు నీళ్ళు పోస్తా. మనవలతో ఆడుకుంటా. ఇలా రోజంతా గడిచిపోతుంది. నేను రెండుపూటలా హార్లిక్స్ తాగుతాను. నా పనులు నేను చేసుకుని, హాయిగా కాలం గడపడానికి హార్లిక్స్ నాకు తోడ్పడుతుంది.
మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికరమైన పానీయం.
పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?
Horlicks
The Great Nourisher
కొత్త సమయం, కొత్త రూపం
మంచి పుష్టికరమైనది
HTD-HMM-8071 TEL

కరుణాకర్ గిరక్కున తిరిగి ఆ ఏడంతస్థుల మేడవైపు ఒక్కసారి చూసినాడు!

కనుబొమ ముడిపడింది! ఆ తరువాత చేతిలోని సర్టిఫికెట్ల వైపు చూసిండు. కండ్లల్లో గిర్రున నీళ్ళు తిరిగినాయి!

దీపావళి కథలపోటీలో రూ. 650/- బహుమతి పొందిన కథ

ఖాండవదహనం

"ఛీ ఛీ! ఏం మనుష్యులో?...సంస్కారం లేని మనుష్యులు. కోట్లు బూట్లు తొడుక్కొని టైలు కట్టుకొని కుర్చీల నిండుకు కూర్చుంటే సరిపోతుందా? ఎదుటి మనిషిని ఇంటి పని మనిషిగా చూసే రోగి మనస్తత్వాలకు నకళ్ళు వాళ్ళు!....

ఒక అభ్యర్థిని ఇంటర్వ్యూ చెయ్యడానికి కూర్చున్న అభ్యర్థులా వాళ్ళు? మనది సెక్యూలర్ స్టేట్ కదా? మరి మన ముఖ్యమంత్రి కాషాయ వస్త్రాలెందుకు ధరిస్తున్నాడు? మన దేశాధ్యక్షుడికి గడ్డ మెందుకుంది? అశ్వమేధయాగం ప్రపంచ శాంతికి ఎంత వరకు దోహదం చేసింది? మొన్న మొన్ననే వరుణ జపం చేసినారు కదా? వర్షమెందుకు రాలేదు?

ఇవేనా వాళ్ళడిగే ప్రశ్నలు! పోనీ! ఉద్యోగం యిచ్చేది వాళ్ళు కాబట్టి వాళ్ళ కిష్టమైనట్లు అడుగుతారు! అనుకొంటె ఈరోజుల్లో డూప్లికేటింగ్ మహా జోరుగా జరిగిపోతూ ఉంది కొంపదీసి యివన్నీ! అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తూ నా సర్టిఫికేట్ల వైపు చూస్తూ ఆ ముగ్గురు మూర్ఖులు ఒకరి మొగం ఒకరు చూసుకొంటూ బాన కడుపులు బద్దలయ్యేటట్లు నవ్వుతారా?"

అర్ధగంటకు మునుపు ఆ ఏర్‌కండిషన్డ్ గదిలో బాన కడుపుల్ని మోస్తున్న కుర్చీలు అదిరి పడేటట్లు నవ్విన నవ్వులు చెవుల్ని తొలుస్తున్నాయి!

"నావి డూప్లికేట్ సర్టిఫికేట్లా? రాత్రింబవళ్ళు కంటికి వత్తేసుకొని కష్టపడి చదివి సంపాదించిన సర్టిఫికేట్లు డూప్లికేట్లా? వాళ్ళ తెలివి మండా? వాళ్ళకు నోరెట్లా ఆడిందో? పేదవాడి శ్రమకు విలువ లేదు పేదవాడి మాటకు నీతినిజాయితీలకు విలువలేదు పేదవాడి సర్టిఫికేట్లకు విలువలేదు ఉంటే నాకెందుకు ఉద్యోగం రాదు? రాలేదంటే యివన్నీ డూప్లికేట్లే!"

కరుణాకర్ మనస్సులో తిరుగుతున్న ఆలోచనలు అది ఒక ప్లాట్‌ఫారం అనీ, తానొక చదువుకొన్న యువకుడన్న తలంపుకే దూరం చేసినాయి

ఇవన్నీ డూప్లికేట్ సర్టిఫికేట్లు!, అసలు నేనే ఒక డూప్లికేట్‌ని! అని కరుణాకర్ తనలో తాను గొణుక్కొన్నట్లున్నా మాటలు మాత్రం పదిమంది చెవుల్లో పడుతున్నాయి

ఆ ప్లాట్‌ఫారం మీద నడుస్తున్న జనం 'అయ్యో! పాపం! పిచ్చి పట్టినట్లుందే?' అని సానుభూతిగా చూస్తున్నారు కొంతమంది ఒక రకంగా చూస్తూ యింకొక రకంగా నవ్వుకొంటున్నారు

ఆ చూపుల్ని భరించలేక పోతున్నాడు కరుణాకర్ బాన కడుపుల నవ్వులు చెవుల్లో జోరిగలైనాయి గుండు చెంబు తలకాయల మాటలు బొమ్మలో కుమ్మరిపురుగులైనాయి

మంచి గొడ్డుకు ఒక్క దెబ్బ!

మంచి మనిషికి ఒక్క మాట"

కరుణాకర్ అరికాలిమంట ఉచ్చికెక్కింది

ఇవన్నీ డూప్లికేట్లే! అని అరుస్తూ చేతిలోని సర్టిఫికెట్లను 'పర్' మని చింపినాడు ఇరవై యేండ్ల కృషి ఫలితం ముక్కలై ఈ చేతిలో ఏడికెడు ఆ చేతిలో ఏడికెడుగా మిగిలింది ఆ రెండు ఏడికెళ్ళను పైకెత్తి పట్టి చూస్తూ పిచ్చిగా నవ్వుతున్నాడు కరుణాకర్! అతడు నవ్వుతున్నా - గుండెల్లో బాధ కండ్లల్లో చేరి ముత్యాలుగా మారి తన కృషి ఫలితాన్ని అభిషేకం చేయలేక నేలపాలవుతున్నాయి!

నవ్వుతూ ఏడుస్తూ, ఏడవలేక నవ్వుతూ అప్పటికేదో ప్రతీకార వాంఛ తీరినట్లుగా చేతిలోని కాగితం ముక్కల్ని పిచ్చిగా చూస్తూ అట్లాపై ఆ ముక్కల్ని గాలిలోకి విసిరికొట్టాడు

ఆ ముక్కలు గాలివాటంగా పరుగిడుతున్నాయి బడి విడిచిన పిల్లల్లాగా! వాటి వెంట పరుగిడుతున్నాడొక కుర్రవాడు బడిపిల్లల వెంటపడిన పచ్చోడిలాగా!

కరుణాకర్ దృష్టి ఆ కుర్రవాడి మీద పడింది.

పొట్ట నిండని సగం వొంటికి కూడా చాలని చొక్కా, తెల్లని కాగితాల ముక్కలు ముక్కలుగా చించి నెత్తికెత్తించినట్లు గూడు కట్టుకున్న తల ఆ బాట మీద తిరుగుతున్న మురికంతా వాడి వొంటిమీదనే కాపురం పెట్టినట్లుంది వాడు గాలివాటంగా కాలికొద్దీ పరుగెత్తుతున్నాడు ఒక కాలికిందొక కాగితాన్ని, యింకొక కాలికిందొక కాగితాన్ని తొక్కి పట్టుకొంటున్నాడు అట్లానే వొంగి చేత్తో యింకొక కాగితాన్ని, ఏరుకొంటున్నాడు ఆ తరువాత నింపాదిగా నిలబడి కాళ్ళకింది కాగితాల్ని చేతికందుకొంటున్నాడు వీపు మీద గోనె సంచిని కిందికి దించి ఈ కాగితం ముక్కల్ని అందులో వేసుకొంటున్నాడు మళ్ళీ పరుగెత్తుతున్నాడు

నాలుగు కాగితాలు చేతికి దొరికి ఆ కాగితాల్ని వాడు సంచిలో వేసుకొంటున్నపుడు చూడాలి వాడి మొగంలో తృప్తి!-అది సటపట మైన తృప్తి కాదు దొంగల్ని తరిమి తరిమి పట్టుకొన్న పోలీసు మొగంలో విల్లివిరిసే తృప్తి!

చిత్తు కాగితాల్ని ఏరుకొంటున్న ఆ కుర్రవాడి తృప్తిని చూస్తుంటే- కరుణాకర్‌కి చిత్రంగా ఉంది. రెప్పార్పకుండా ఆ కుర్రవాడి వైపు చూస్తూనే ఉన్నాడు కాని ఆ కుర్రవాడు మాత్రం ఎవరివైపు చూడటం లేదు వాడి పని వాడిది!

ఈ ప్రపంచంలో ఇంత మంది ఇన్ని విధాల బతుకుతూంటే నేనిన్నాళ్ళూ ఈ కాగితాల్ని చేత పట్టుకొని ఉద్యోగం! ఉద్యోగం అంటూ కాళ్ళరిగేట్టు తిరిగినానే!

కరుణాకర్‌కి ఏదో జ్ఞానోదయం కలిగినట్లయింది

ఇరవై యేండ్లు పాటుపడి సంపాదించిన యోగ్యతా పత్రాలు తనకు పనికి రాకపోయినా ఆ కుర్రవాడికి ఇచ్చిన తృప్తిని తలుచుకొంటే ఎంతో ఆనందంగా ఉంది

అతను నడుస్తున్నాడు' - ఆనందంగా నడుస్తున్నాడు''

భవితవ్యంలో వెలుగు రేఖా మాత్రంగా



గోచరిస్తూంటె – ఉంచుకోవడాని కన్నట్టుగా ఆనందంగా నడుస్తున్నాడు!

ఆ మహాపట్నం శివార్లలో శ్రీవేంకటేశ్వరా కాటన్ మిల్సు గిడ్డంగులు. ఆ గిడ్డంగుల ప్రక్కన్నే గాదె పక్కకొదిగిన కోడిపెట్టల్లా పూరిగుడిసెలు ఆ గుడిసెల్లో ఒకానొక గుడిసెలో ఒక ముసలి ప్రాణ ఉందూర్లోనే ఏదో ఉద్యోగం వస్తుందని వెళ్ళిన కొడుకు ఎప్పుడొస్తాడో? వస్తూ వస్తూ ఏం కబురు తెస్తాడో? అని ఎదురు చూస్తూ ఉంది

నడక పరుగ్గా వచ్చిన కరుణాకర్ గడపలో అడుగు పెట్టాడు తల్లి కంట పడింది ఆమెను చూస్తూనే – 'అమ్మా! నాకు ఉద్యోగం వచ్చిందమ్మా!" అంటూ అరిచినాడు గుడిసెంటి పైకప్పు ఎగిరి పోయేటట్టు అరిచినాడు

ఆ మాట చెవిని పడేసరికి ఆ పూట ఉదయం పడిన కష్టమంతా ఎటు పొయ్యిందో? ఏమో? – ఆ ముసలి ప్రాణికి వెయ్యేనుగుల బలం వచ్చినట్లయింది "అవునా! నాయనా!' అంటూ అమాంతంగా కరుణాకర్‌ని గుండెల కదుముకొనింది ఇన్ని సదువులు సదివిన నా బిడ్డకే రాకపోతే యింకెవరికొస్తుంది ఉద్యోగం' దేముడు నా మొరాలకించినాడు అంటూ ఆ తల్లి ఆనందంతో పరవశించి పోతుంటె కరుణాకర్ గుండెలు వెళ్ళగక్కలేని బాధతో విలవిలలాడుతున్నాయి ఉద్యోగం రాలేదని చెప్పలేదు వచ్చిన 'ఉద్యోగం ఫలానా అని చెప్పలేదు ఆ నిస్సహాయతతో

ఖాండవదహనం

నలుగుతున్న గుండెలు కరిగి నీరవుతున్నాయి కన్నుల నుండి పైకుబుకుతున్నాయి

లేగదూడకు పాలిస్తూ ఆప్యాయంగా దాని వొళ్ళు నాకుతున్న ఆవులా – కరుణాకర్‌ని గుండెల్లో పొదివికొని తల నిమురుతున్న తల్లి ఉన్నట్టుండి ఉలిక్కిపడింది –చల్లని గుండెల మీద వెచ్చని తడి తగిలేసరికి!

అంతే! రెండు చేతుల్తో తలను పొదివి పట్టుకొని పైకెత్తింది

"కండ్లల్లో ఏకధారగా కన్నీళ్ళు!

"యాడుస్తా వుండావా? ఎందుకు నాయనా? మన కష్టాల్తీరినయాళలో కండ్లల్లో నీళ్ళా? ఎందుకయ్యా? ఏం జరిగిందో చెప్పయ్యా!'

ఆ తల్లి మాటల్లో ఆతురత ఆర్ద్రత పెనవేసుకొన్నాయి

ఏమని చెబుతాడు? చెప్పి తన మీద, తాను చదివిన చదువు మీద కొండంత ఆశలు పెట్టుకొన్న తల్లి గుండెల్ని ముక్కలు ముక్కలు చేయగలడా? అందుకే ఎటూ తోచక ఆ తల్లి గుండెల్లోనే తలదాచుకొని బావురుమన్నాడు.

అయోమయ స్థితిలో ఆ తల్లి గుండె విలవిల లాడింది

కరుణాకర్ ఏడుపు ఎక్కిళ్ళుగా మారి ఆ ఎద మీద ఎగిరెగిరి పడ్తూ ఉంది

ఎట్లా సహించ కలుగుతుందా తల్లి? – అందుకే బిడ్డ తలను రెండు చేతులతో పట్టుకొని మొగాన్ని పైకి లేపింది ఏకధారగా కారుతున్న కన్నీళ్ళను చూసేసరికి గుండె కలుక్కుమనింది. కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగినాయి ఒక చేత్తో బిడ్డ కారుస్తున్న కన్నీళ్ళను తుడుస్తూ 'చెప్పు నాయనా! చెప్పు ఎందుకీ కన్నీళ్ళో చెప్పరా!' అని అడుగుతూ ఉంది అయితే 'ఎందుకీ కన్నీళ్ళని!' అడుగుతూ తాను కన్నీళ్ళు కారుస్తున్న సంగతి మరిచిపోయింది.

కన్న పేగు కారుస్తున్న కన్నీళ్ళు కరుణాకర్ కంట పడింది.


తల్లి కంట తడిని సహించలేక తన్ను తాను సమాధాన పరుచుకొన్నాడు


'అమ్మా! నేనేడవడం లేదమ్మా! . నిజంవమ్మా! నేనెందు కేడుస్తాను? ఇవి కన్నీళ్ళు కాదమ్మా! ఆనందభాష్పాలు! ఉద్యోగం వచ్చిందన్న ఆనందంలో ఆనందభాష్పాలమ్మా!'

ఆ మాటల్ని నమ్మాల్నో లేదో తెలియకుండా ఆ పిచ్చితల్లి కొడుకు వైపు వెర్రిగా చూస్తూ ఉంది

"ఏంవమ్మా? ఎందు కట్లా చూస్తున్నావ్? నా మాట మీద నమ్మకం లేదా?"

"ఎంత మాటింత మాటరా తండ్రీ! గొంతు కోసినా తప్పు పలకని నా బిడ్డ మాటే నేను నమ్మకపోవడవా?'





ఈ మాట సమ్మెట దెబ్బలా సూటిగా కరుణాకర్ గుండెలకే తగిలింది అయినా తానేమీ తప్పు చెప్పడం లేదు కదా? అని నిబ్బరించుకొన్నాడు

అమ్మా' నువ్వే చూస్తావుగా' ఈ వేళ సాయంకాలమే డ్యూటీలో చేర్తానమ్మా'' అంటూ తల్లి చేతుల్ని మెల్లగా విడిపించుకొన్నాడు లేని నవ్వు మొగాన పులుముకొని హుషారుగా ముందుకు నడిచినాడు ఆ గుడిసెలో నులక మంచం కింద చెక్కపెట్టె ఆ పెట్టెను తెరిచి రెండు పాత ప్యాంట్లను తీసుకొన్నాడు ఒక పాత కాగితంలో చుట్టుకొన్నాడు ఒక్కసారి మళ్ళీ తల్లి వైపు చూసినాడు

ఆమె కన్నార్పకుండా తన వైపు చూస్తూనే ఉంది

'ఏంవమ్మా? ఎందుకట్లా చూస్తున్నావే? నేను చెప్పేది అబద్ధమనుకొన్నావా? లేదమ్మా' లేదు నువ్వేమీ యింక దిగులు పడద్దమ్మా' ఇంక మీద నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తానమ్మా' అంటూనే గబగబ బయటికి నడిచినాడు

ఆయనే బతికుంటే నా బిడ్డకిన్ని తిప్పలా? అదేదో ఆయనే పడేవోడు ఇప్పుడట్లాకాకపాయ అయినదానికి కానిదానికి అన్నిటికీ నా బిడ్డ పడరానిపాట్లు పడ్తా వుంటే – కడుపు తరక్కపోతా వుండాది అయినా నేనేం చెయ్యగల్ను? ఊరికి ఉత్తరం దక్షిణం తెలవని ముదనష్టపుదాన్ని అన్నిటికీ ఆ బగవంతుడే ఉండాడు'' అని ఆ తల్లి కొడుకు వెళ్ళిన వైపే చూస్తూ ఆలోచిస్తుంటే చెవులు చిల్లులుపడేటట్లు మిల్లులో సైరన్ కూసింది'

"అయ్యో' అప్పుడే గెంట పన్నెండైపొయ్యిందే' ఇయ్యాలవదాకా పొయ్యిట్లా రాజెయ్య లేదు పొద్దుతో గూడ లేసి పొయ్యిన బిడ్డ ఏం తిన్నాడో? ఏంవో? పాపం' వాడొచ్చేకుంది కంత ఉడక బెట్టియ్యకపోతే ఎట్లా?' అనుకొంటూ లేచి ఆమె వంట ప్రయత్నంలో పడింది

పొద్దు తిరుగుతున్న వేళలో పొట్లం ఒకటి చేత పట్టుకొని కరుణాకర్ ఆడుతూ పాడుతూ ఆనందంగా వచ్చినాడు ఆ పొట్లాన్ని చెక్కపెట్టెలో పెట్టి వచ్చి కూర్చున్నాడు

తల్లి ఎదురుగా బిడ్డ బిడ్డ ఎదురుగా తల్లి ఒకరి ఎదురుగా ఒకరు కూర్చుని తృప్తిగా తిన్నారు

సెకండ్లు నిముషాలై నిముషాలు గంటలై కలబడి ఆటగాళ్ళులా సూర్యుణ్ణి బంతిని తన్నినట్లు తన్నుతూంటే గోల్ వైపు పరుగెడుతున్న బంతిలా సూర్యుడు పడమటి దిశకు జారుకొంటున్నాడు

పొద్దు గూట్లో పడింది

గుడిసింటి నట్టింట గూట్లో దీపం వెలిగింది

కరుణాకర్ కాళ్ళుచేతులు కడుక్కొన్నాడు మంచం కింద చెక్క పెట్టెను తెరిచి పొట్లాన్ని చేతికెత్తుకొని విప్పినాడు

అందులో రెండు నిక్కర్లు'

తాను తొడుక్కొంటున్న రెండు పాత ప్యాంట్లను కత్తిరించి కుట్టించుకొన్న నిక్కర్లు ఒక నిక్కరు చేతికందుకొన్నాడు అట్లాగే కాసేపు పరీక్షగా దాని వైపు చూస్తుంటే మనస్సు ఒక్కసారిగా వెనక్కు వెళ్ళింది

ఆ రోజు' నిక్కర్లను వదిలేసిన రోజు' ప్యాంటు తొడుక్కొని కాలేజికి వెళ్ళుతున్నామని సంబర పడిన రోజు'

ఈ రోజు' వదిలేసిన నిక్కర్లని మళ్ళీ తొడుక్కొంటున్న రోజు'

అంటే? – బ్రదుకు మళ్ళీ ఆ రోజు నుండే ప్రారంభమవుతూ ఉందన్న మాట' ఈ మధ్యకాలంలో చదివిన చదువులు, గడిచిన జీవితం అంతా వృదా అయిపోయిందన్న మాట' ఈ పని ఆ రోజే చేసి ఉంటే? –

గుండెల్లో వ్యధ' – పెదవులపై చిరునవ్వు''

కరుణాకర్ గబగబ ఆ నిక్కర్ని తొడుక్కొన్నాడు ఒకసారి తనకు తానే కిందికి పైకి మార్చి మార్చి చూసుకొని తృప్తిగా నవ్వుకొన్నాడు ఆ తరువాత తానెంతో అపురూపంగా చూసుకొంటున్న ఒక పుస్తకాన్ని చేతికందుకొన్నాడు అయిదారు పేజీల్ని కసిదీరా విడివిడిగా చింపినాడు 'అమ్మా' ఈ కాగితాల్ని చేత పట్టుకో' అమ్మా' అంటూ తల్లి చేతికిచ్చినాడు

ఆ తల్లికి అంతా అయోమయంగా ఉంది కాగితాల్ని చేతపట్టుకొని కన్నార్పకుండా కొడుకు వైపు చూస్తూ ఉంది

కరుణాకర్ ఒక గోనె సంచిని చేతికందుకొన్నాడు తల్లి దగ్గరికి చేరి 'అమ్మా' ఆ కాగితాల్ని అట్లా వాకిట్లోకి పారేయమ్మా! అన్నాడు

ఆమె పారేసింది

ఆ కాగితాలు గుడిసింటి ముందర గాలికి పరుగెడుతున్నాయి – గద్దను చూసన కోడి పిల్లల మాదిర

కరుణాకర్ ఒక్క ఊపులో బయటికి దూకినాడు ఆ కాగితాల వెంటపడి పట్టుకొన్నాడు గోతంలో వేసుకొన్నాడు నేరుగా తిరిగి వచ్చి వంగి తల్లి పాదాలకు నమస్కరిస్తూ 'నన్ను ఆశీర్వదించమ్మా'' అన్నాడు

ఆ తల్లి బోరుమని ఏడుస్తూ కుప్పగా కూలిపోయింది

కరుణాకర్ గోనె సంచిని భుజాన వేసుకుని ముందుకు నడుస్తున్నాడు తిరిగి చూడకుండా ముందుకు నడుస్తున్నాడు

చుట్టు గుడిసెలో ఆ ముసలిదాని ఏడుపు సుళ్ళు తిరుగుతూ ఉంది

ఎయల్దేరడమైతే కరుణాకర్ మహా జోరు మీద బయల్దేరినాడు తన ధ్యేయాన్ని సాధించి తన ఈడు వాళ్ళకు తానొక ఆదర్శంగా నిలబడాలన్న పట్టుదలతో బయల్దేర్నాడు అందుకే పొట్టి నిక్కరుతో, మాసిన చొక్కాతో వీపున గోతంతో రాజాలా నడుస్తున్నాడు

రాజాలా నతుస్తున్న కరుణాకర్ 'రకి'' మని ఆగి పోయినాడు ఎదురుగా రాచబాట' –నల్లని ఆ తారురోడ్డు తన దారి కడ్డంగా పడుకొన్న నల్లత్రాచులా కనిపిస్తూ ఉంది

కాళ్ళు నిలబడినా మనసు నిలకడగా లేదు దాని

వారి దానిది!

ఈ బాటమీద తెలిసిన మొగా లెదురైతే? కొంపదీసి స్నేహితులే పలకరిస్తే! ఛాఛా! ఎందుకింత తొందర పడినాను ఇప్పుడు మాత్రం ఏం కొంపలు మునిగి పోతున్నాయ్? తిరిగి వెళ్ళిపోతే? వెళ్ళి అమ్మకు మొగ మెట్లా చూపించేది? చూపితేయేం? ఆ తల్లి యింకా సంతోషిస్తుంది! – అయినా యిదేమిటి పిరికి తనం? దొంగతనం చేస్తున్నానా? ద్రోహం తలపెడుతున్నానా? కష్టపడ్తాను నా కాళ్ళమీద నేను నిలబడ్తాను మొదట మొదట బెరుకు బెరుగ్గానే ఉంటుంది అలవాటైతే అంతా సరిపడి పోతుంది కరుణాకర్ మనస్సు రకరకాలుగా ఆలోచిస్తూ ఉంది

అంతలోనే నాలుగైదు చిత్తు కాగితాలు పెద్ద పెద్ద కాగితాలు! ఏ చేతి నుండి జారిపడినాయో? ఏమో? గాలికి కొట్టుకొంటు పోతున్నాయ్ తన ప్రక్కనే పోతూ కంట పడినాయి అప్రయత్నంగానే వంగి జపురుకొన్నాడు

ఆలోచనల్ని పుటుక్కున తెగినాయి తెగిన ఆలోచనల్ని చేతికందిన చిత్తు కాగితాల్ని కలగలిపి సంచిలో వేసుకొన్నాడు మనస్సు నిమ్మళించింది

ఇప్పుడు కరుణాకర్ దర్జాగా నడుస్తున్నాడు!

వీధి దీపాలు వెంట పడి తరుముతూంటే చీకటి ఆ మహాపట్టణంలో సందు గొందుల్లో, శివార్లల్లో చేరి చిక్కపడుతూ ఉంది కరుణాకర్ అట్లాంటివే అనువైన స్థలాలనుకొన్నాడు వంచిన తలెత్తనట్లే నడుస్తూ చుట్టూ గమనిస్తూ ఊరి శివార్లను చేరుకొన్నాడు అయినా మనసు బిక్కు బిక్కుమంటూనే ఉంది అక్కడ కూడా తెలిసిన మొగమేదైనా కంట పడుతుందేమో? అని ఒక కంట గమనిస్తూనే కంటపడిన చిత్తు కాగితాల్ని ఏరుకొంటున్నాడు

పల్లె కొంపల్లో అయితే చీమ చిటుక్కుమంటే ఊరూ నాడు ఒక్కటై పోతుంది మహాపట్నాల్లో ఏముంది? ఎవరి బ్రతుకు వాళ్ళది ఎవరి దారి వాళ్ళది

ఆ పూట కరుణాకర్ దారికి ఎవ్వరూ అడ్డు రాలేదు

నిండిన గోతాన్ని వీపున మోసుకొని కరుణాకర్ యిల్లు చేరేసరికి రాత్రి పదకొండు గంట లయింది గోతాన్ని గుడిసెంట గోడకు నిలవేసి లోనికి తొంగి చూసినాడు

నట్టింట గూట్లో దీపం నిశ్చలంగా మండుతూ ఉంది గోడకు చేరగిలబడిన తల్లి నిరామయంగా శూన్యంలోకి చూస్తూ ఉంది కారిన కన్నీళ్ళు కర్ర కట్టాయి!

కరుణాకర్ గుండెల్లో కెలికి నట్లయింది అడుగుమీద అడుగ్గా నడిచి అమ్మ ముందు తలవంచుకొని నిలబడినాడు ఆమె పట్టించుకొనే స్థితిలో లేదు కంటపడ్తే కావిలించుకొనే తల్లి కన్నెత్తి చూడకపోవడం ఆ లేత గుండెల్ని కోత కోసినట్లయింది తట్టుకోలేక అమ్మా! అని పిలిచినాడు

మంచి వెలుగులు

సంచడిగా దీపావళి
సంబరాల సంరంభం
బాణా సంచాల తోన
జన జీవన సాయూజ్యం!

పసి పిల్లల కేరింతలు
సుందరీల విన్యాసం
కన్నెల చిరు చిరు నవ్వులు
వెన్నెల మతాబుల పువ్వులు

అల్లుడి ఆశల ఎత్తులు
తారా జువ్వల ఏగురులు
వినాయకుల వాగ్దానపు
అగాధాల పిలాపన

చోటా నాయకుల ప్రతిభ
తాటాకు టపాకాయలు
పార్టీలో విభేదాలు
నమ టపాకాయలు

ఆయారాం గయారాంల
మార్పిడి కప్పల గంతులు
ఒక్కసారి ప్రేకగను
విచ్చుబుడ్ల ఉద్యమాలు

కేడుక పెరిటి పంపల
రూపాయిల వృదాఖర్చు
మధ్యవర్గ కుటుంబాల
వేడుకలో వేదన!

బాహ్యతిమిరంబును వాపి
విపమ్ముల ఎరుప లేల?
మనస్సుమీర నాశకమగు
మంచితనం వెలిగింపుము!

—లతిక

ఖాండవదహనం

ఆ తల్లి ఉన్నట్టుండి ఒక చూపు చూసింది!

ఎన్ని అర్థాలో ఆ చూపులో?

కరుణాకర్ గిల గిల లాడినాడు అయినా నిబ్బరించుకొని 'అమ్మా! అంత అన్నం పెట్టమ్మా!' అన్నాడు ప్రాధేయపూర్వకంగా

'ఛీ! నేన్ని కమ్మనూగాదూ! నువ్వు నాకు బిడ్డవూకాదు ఫో దూరంగా!'

'నీ కంటికి దూరంగా పోవాల్సినంత తప్పుపని నేనేం చేసినానమ్మా!'

'నువ్వేం తప్పు చేసినావు తండ్రీ! తప్పంతా నాదే! నిన్ను కడుపున మోసి కనిందొక తప్పు నా చావు నన్ను చావమని అయనేవో లచ్చిణంగా ఎలబారిపోతే యింటింటా శాకిర్జేసి నిన్ను సదివించిందింకొక తప్పు నా కంటి కెదురుగా నువ్వు సిత్తు కాగితా లేరుకొన్నానుపోతే నేనింకా బతికుండానే అది అన్నిటికన్నా తప్పు!

అమ్మా! గుండెలు పగిలేటట్లు అరిచినాడు కరుణాకర్ ఆ అరుపుల్లో బాధ ఆ తల్లి గుండెల్ని తాకితే ఆమె గొంతు మూగపోయింది

ఆ గుడిసెంటిలో మళ్ళీ రెండు క్షణాల నిశ్శబ్దం!

ఆ రెండు క్షణాల్లోనే కరుణాకర్ తెప్పరుకొన్నాడు

'అమ్మా! నువ్వు నన్ను నీ చెమటతోనే చదివించినావు నేను చదువు కొన్నాను ఇంత బాగా చదివినవాడు యింకొకడు లేదన్నట్లుగా చదివినాను ఏం ప్రయోజనం? ఈ కాలంలో ఉద్యోగానికి అర్హతలు తెలివితేటలు మార్కులూ కాదమ్మా! డబ్బుండాలి లంచాలు కుమ్మరించాలి రెకమెండేషన్లయినా ఉండాలి ఇవేవీ లేకపోతే కులమైనా ఉండాలి ఏవీ లేనప్పుడు నన్నేం చెయ్యమంటావ్? చెప్పమ్మా? ఎన్ని పరీక్షలు? ఎన్ని ఇంటర్వ్యూలు? పరీక్షల్లో నెగ్గుతున్నా! ఇంటర్వ్యూల్లో రాలిపోతున్నా! నా మాట నమ్మమ్మా! నేను చదివిన చదువులు నువ్వు నమ్ము-కొన్న ఈ చదువులు మనబోటోళ్ళకు కూడు పెట్టవమ్మా!

"అయితే ఈ చిత్తుకాగితాలు కూడు పెడ్తాయా నాయినా?"

"ఇప్పుడు కాకపోయినా ఒకనాటికి పెడ్తాయి!'

"అప్పటికి నేనుండను

"అమ్మా! అసలే పుండు పడిన గుండెమీద కారం చల్లుతావెందుకమ్మా?

"ఆ పన్జేస్తున్నది నువ్వా? నేనా?

'అమ్మా! నన్నర్థం చేసుకోమ్మా! ఈ వయస్సులో నువ్వు కష్టపడి తెస్తుంటే తినేసి హాయిగా తిరగలేను. పోనీ! ఊరి మీద పడి అడుక్కుతిందామంటే–'నీకేమ్రా చేటు! గూటం మాదిరుండావే? ఏదైనా పనిచేసుకొని బతకరాదా?' అని చెప్పి చెప్పి పొడుస్తారు చదువుకు తగిన ఉద్యోగమా? రాదు ఏదో ఒకటి చేద్దామంటే యిచ్చేవాళ్ళు లేరు కడకే టీ కొట్టులోనో, కిరాణా కొట్టు లోనో పని చేద్దామంటే–! ఈ చదువుకున్నోళ్ళను నమ్మిన వాళ్ళెవరు? ఎంత డిపాజిట్టు కడ్తావు?' అంటారు. ఇంకేం చెయ్యమంటావమ్మా? పెట్టుబడి లేకుండా చెయ్యగలిగిన వ్యాపారం యిదొక్కటే!– బాగా ఆలోచించే ఈ నిర్ణయాని కొచ్చినాను. 'ఈ పని కూడ చెయ్యొద్దు!' అంటే – యింక చేయ్యగలిగిన పని ఒక్కటే!... అంత విషం తిని చావడం!'

"నాయినా!" అంటూ ఆ తల్లి అమాంతంగా పైకి లేచి బిడ్డను గుండెల కదుముకొనింది.

బిడ్డను చూసి తల్లి తల్లిని చూసి బిడ్డ. ఒకర్ని చూసి ఒకరు ఏడుస్తున్నారు. ఎంతసేపు ఏడ్చినా ఎవరున్నారు ఓదార్చడానికి?––

కాలం బరువుగా సాగిపోతుంది.

ఇక తప్పుదన్నట్లుగా ఎవరి బాధను వాళ్ళు దిగమింగినారు. ఒక బాధ తీరే మనిషికి యింకొక బాధ. అనడి జాములో అయిష్టంగానే అంత ఎంగిలి పడినారు. ఎవరి దారిన వాళ్ళు వెళ్ళి పడుకున్నారు

ఆ రాత్రి అట్లా గడిచి పోయింది.

ఆ తరువాత ప్రతిరాత్రీ కరుణాకర్ ఊరి మీద పడుతున్నాడు దాదాపు అర్ధరాత్రి వరకు తిరగని చోటు లేదన్నట్లుగా తిరిగి చిత్తు కాగితాల్ని సేకరిస్తున్నాడు. అట్లా సేకరిస్తూంటే ఎన్ని అనుభవాలో?–

ఒక రోజు రాత్రి దాదాపు అర్ధరాత్రి కావస్తూ ఉంది. మూట నిండడానికింకా కాసిన్ని కాగితాలు తక్కువగా ఉంటే తిరుగుతున్నాడు. ఒకా నొక నాలుగు రోడ్ల కూడలిలో రాజకీయ నాయకుడి పొట్టలా ఉబ్బిన ఒక కుప్ప తొట్టి కంట పడింది దుర్వాసన ముక్కుపుటాల్నదర కొడ్తూ ఉంది. అయినా భరించి తొట్టి మీదికి వంగి కాగితాలేరు కొంటున్నాడు అంతలోనే వట్టి కాలి మీద ఒక దెబ్బ 'ఫత్' మని పడింది. గబుక్కున వెనక్కు తిరిగి చూస్తే గాడిద! వెనుక్కాళ్ళతో ఒక్క తన్ను తన్ని ఓండ్రిస్తూ ఉంది.

"ఒరే చదువు కొన్న గాడిదా! ఇదేం పనిరా? చదివినంత చదువు చదివి కడకు గాడిద కూడు కుడుస్తున్నావు కదరా? ఇదేనా నీ సంస్కారం?" అని అడిగినట్లుందా ఓండ్రింత.

కరుణాకర్ వేదాంతిలా ఒక చిరు నవ్వు నవ్వి దానికొక నమస్కారం కూడా పెట్టి ముందుకు కదిల్నాడు.

ఇంకొకరోజు రాత్రి గోనె సంచి భుజాన వేసుకొని దర్జాగా నడుస్తున్నాడు. గోడకంటించిన సినిమా వాల్ పోస్టర్. ఒక పక్క ఊడి గాలికి రెపరెపలాడుతూ ఉంది అప్పుడే కాక పోయినా మరి కాసేపటికి అది ఊడి నేల పడడం ఖాయం. అంతలావు సినిమా హీరోని నేల పడనీయడ మెందుకని కరుణాకర్ ఆ పోస్టర్ని లాగుతున్నాడు. 'ధం' అని వీపున ఒక పిడి గుద్దు పడింది. అదిరిపడి వెనక్కు తిరిగి చూస్తే తన ఈడు వాడే!

'ఏరా లోఫర్‌నా కొడకా? ఈ దేశంలో అభిమాన సంఘాలున్నాయను కొన్నావా? చచ్చినాయను కొన్నావా?" కోపంతో కొంకర్లు తిరిగి పోతున్నాడా భావి భారత పౌరుడు

కరుణాకర్ వంచిన తలెత్తలేదు

"ఏరా? చిత్తుకాగితాల వ్యాపారమేనా? లేకుంటే వేళకాని వేళ ఈ సాకుతో కత్తిరించే వ్యాపారమా? ప్రతి రాత్రి పోలీసు మొగుళ్ళ దెప్పుళ్ళు

అయినా కరుణాకర్ పట్టు వదలని విక్రమార్కుడే అయినాడు.

పదహైదు రోజులకు పది మూటలు సేకరించినాడు అమ్మితే కొంత డబ్బు వచ్చింది చెక్క పెట్టెలో భద్ర పరిచినాడు ఆ తరువాత పదహైదు రోజుల్లో పదహైదు మూటలు సేకరించాడు అమ్మినాడు ఈ డబ్బు ఆ డబ్బు కలిపినాడు

నాలుగు డబ్బుల్లు చేతికొస్తే నలభై రకాల ఆలోచనలు మనిషికి!

'ఇంటింటికి తిరిగి న్యూస్ పేపర్ ఎందుకు కొన కూడదు? అనుకొన్నాడు అంతే! ప్యాంటు షర్టు తొడిగి జాడుగ సైకలెక్కినాడు. పగటి పూట వీధి వీధి తిరిగి న్యూస్ పేపర్ కొనడం, రాత్రి పూట చిత్తు కాగితాలు సేకరించడం!"–

చిత్తు కాగితాల వ్యాపారం కొత్త ఊపిరి పోసింది కరుణాకర్‌కి!

ఇప్పుడు కరుణాకర్ ఒక కొత్త సైకిలు కొనుక్కొన్నాడు. ఒక కుర్రవాడిని పనికి కుదుర్చు కొన్నాడు ఆ కుర్ర వాడు వీధులు తిరిగి న్యూస్ పేపరు కొంటుంటే తాను ప్రింటింగ్ ప్రెస్సుల్లో కటింగ్ జల్లి కొంటున్నాడు

కరుణాకర్ శ్రమకు పట్టుదల తోడయింది

ఆరు నెలలు తిరిగే సరికి గుడిసింటి ముందర లారి భర్తీ అవుతూ ఉంది.

"అయ్యో పాపం!" అన్న వాళ్ళే 'ఆహా! ఓహో' అంటున్నారు

'వాడి కేదో పిచ్చి పట్టింది' అన్న వాళ్ళే తెగ మెచ్చుకొంటున్నారు

కరుణాకర్ తల్లికి ఒక ప్రక్క ఆనందంగా ఉన్నా ఇంకొక పక్క చదువు కున్న బిడ్డ ఉద్యోగం చెయ్యకుండా ఏందో ఈ చిల్లరాట్లు?' అని అసంతృప్తి గానే ఉంది


అయినా కరుణాకర్ ఇదంతా గమనించే స్థితిలో లేడు. అతని కిప్పుడు క్షణం తీరిక చిక్కడం లేదు ఒకటి రెండు సార్లు తల్లి దగ్గర కూర్చుని ఆమెను చాకిరి నుండి విముక్తురాల్ని చేయాలని సతపోర్తినాడు కానీ! కాలాడేదాకా ఈ బతుకులో చెయ్యాడాల్సిందే!' అని ఆమె మొండి పట్టు పట్టడంతో ఆ ప్రయత్నాన్ని విరమించు కొన్నాడు


వ్యాపారం బాగా పెరిగింది. ఇప్పుడతని దగ్గర అయిదారు మంది కుర్రాళ్ళు పని చేస్తున్నారు. ఆ కుర్రవాళ్ళు తెచ్చిన పాత న్యూస్ పేపర్ని, చిత్తు కాగితాల్ని, కటింగ్ జల్లిని తూకాలు వేసుకోవడం..... వాళ్ళకు పైసలిచ్చి పంపడం... మళ్ళీ ఆచిత్తును బస్తాల్లో భర్తీ చేయించడం... తూకాలు వేయించడం. ఆ తూకాల్ని ఆయా బస్తాల మీద సిరాతో మార్కు చేయించడం– ఈ పనులన్నీ చేస్తున్న కూలీలకు కూలీలు బట్వాడా చేయడం- 'కార్య వాదికి కార్యం మీదనే కన్ను!' అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు

నాలుగు డబ్బులు చేతికి మిగులు తూగే కాలం గడిచినట్లే తెలియడం లేదు

ఒకరోజు మధ్యాహ్నం, కరుణాకర్ కాగితాల్ని తూకం వేయిస్తున్నాడు అప్పుడతని దృష్టి ఒక కాగితం మీద పడింది ఆ కాగితంలో ఒక ప్రకటన ఆ ప్రకటన వైపే చూస్తూ చాలా సేపు ఆలోచించినాడు కరుణాకర్. ఒక్క సారిగా నాలుగైదు మెట్లు పై కెక్కడానికి అదే మార్గంగా తోచింది. తల తాకట్టు పెట్టి అయినా అందులో దిగవలసిందే! అనుకొన్నాడు.

కాటన్ మిల్సులో 'వేస్ట్' తాలూకు బహిరంగ వేలం





ప్రకటన అది ఆ వేలానికి దాదాపు యిరవై రోజులు వ్యవధి ఉంది అయితే డిపాజిట్టు మాత్రం రెండు రోజుల్లోపలే చెల్లించాలి

కరుణాకర్ చేస్తున్న పనిని విడిచి పెట్టి నేరుగా బ్యాంకుకు వెళ్ళినాడు బ్యాంకు మేనేజర్ని కలుసుకొన్నాడు పరిస్థితిని వివరించి చెప్పినాడు ఒక వేళ పాటదారుడు తానైతే ఆ 'స్క్రాప్స్' మీద అప్పు మంజూరు చేయమని అభ్యర్థించినాడు

మేనేజర్ ఒక్క క్షణం ఆలోచించినాడు

'చూడు కరుణాకర్! నువ్వు ఈ బ్యాంకులో అక్కౌంట్ ప్రారంభించి నప్పటి నుండి నిన్ను గమనిస్తున్నా ముఖస్తుతి కాదు కానీ చదువు కొన్నప్రతి విద్యార్థి నిన్ను ఆదర్శంగా తీసుకొంటే- దేశంలో నిరుద్యోగ సమస్య ఏమవుతుంది? తోక ముడుచుకొని పారిపోతుంది ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి కావాల్సింది నీలాంటి వాళ్ళే బాబూ!- ప్రొసీడ్!- నా సహాయం ఎప్పుడూ నీకు తప్పకుండా ఉంటుంది అంటూ మేనేజర్ అభయ మిచ్చాడు

కరుణాకర్ ఆనందానికి అవధులు లేవు

ఆ బ్యాంకులో అంత వరకు తాను దాచుకొన్న డబ్బును డ్రా చేసుకొన్నాడు నేరుగా కాటన్ మిల్స్‌కు వెళ్ళినాడు కాటన్ మిల్స్ నిబంధనల మేరకు ధరావత్తు చెల్లించినాడు తృప్తిగా యిల్లు చేర్నాడు అయితే ఆ తరువాత వొళ్ళొ చేతులు పెట్టుకుని కూర్చోకుండా ఒక్క కిలో వేస్ట్ మార్కెట్ వెల ఎంత? దాన్ని శుభ్ర పరచ డానికెంత ఖర్చవుతుంది? అన్న వివరాలు సేకరించినాడు కిలో మీద తన కెంత కిట్టుబాటుండాలో నిర్ణయించు కొన్నాడు ఆ ప్రకారమైతే తాను వేలం పాట ఎంత వరకు పాడవచ్చో నిర్ణయించు కొన్నాడు ఆ రోజు కోసం నిరీక్షిస్తున్నాడు

ఇది రాతి యుగంకాదు రాకెట్ యుగం ఇరవై రోజులు గడవడం ఎంతసేపు?

ఆ రోజు రానే వచ్చింది

అనుకోని విధంగా కరుణాకర్ వేలం పాట దారుడు కావడం కూడా జరిగిపోయింది

కరుణాకర్ అగ్రిమెంటులో సంతకాలు పెట్టాడు అటునుండి అటే బ్యాంకుకు వెళ్ళి మేనేజర్‌కి విషయాన్ని తెలిపినాడు నెలరోజుల్లో స్క్రాప్స్ క్లియర్ చేయాల్సిన సంగతి కూడా వివరించినాడు మేనేజర్ నిజంగా సంతోషించినాడు యోగ్యుడు తెలివిమంతుడైన పేద యువకుడికి సహాయం చేస్తున్నామన్న ఆనందంతో బాబూ! ఈ రోజే అనుమతి కోసం హెడ్డాఫీసుకు రాస్తున్నా వారం పది రోజుల లోపుగానే తప్పకుండా అనుమతి లభిస్తుంది ఆ పూటన నువ్వు ఎప్పుడైనా వచ్చి డబ్బు తీసుకోవచ్చు బాబూ! అంటూ అభినందించినాడు

కరుణాకర్ ఆనందలహరిలో తేలిపోతున్నాడు గాలిలో తేలిపోతున్న 'కాళ్ళను నిలదొక్కుకుని ఊహల్లో [illegible]కుల పరుగుల మీద ఉన్న మన

దీపహాసము

అధిక తృష్ణ నిదాఘాన నలమటంచు
నిలకు నమృతంపు వర్షధారలను తృప్తి
సంఘటించిన జగతి కొసంగు వరము
నాగ పైరు పచ్చల శోభ లలముకొనియె

జాతి సకలమ్ము నతులితాజ్ఞాన తిమిర
జాలములు క్రమ్ము వేళ విజ్ఞాన కరణ
ములను పోలి జగత్తును ముంచు చక
టులను తొలగించు దీపాల కళికలలమె

బ్రహ్మమును లిచ్చు ప్రేమ మార్గమును విడచి
కర్మ భూమిని కన్నీటి కాల్వ చేయ
భరతమాత కాటుక కంట వరద సరు
ముంచెనన నంధకారమ్ము ముంచె జగతి

అతుల ధవళకాంతి నలరారు తారకల్
మాకు సాటి యౌనె మహాతదివ్వె
ననుచు దీపరాజి యతి మాత్ర కాంతితో
నాక్రమించె ననగ **అ**వని యొప్పె

తెల్లువూ నెపమ్మున నవ్వె పృథ్వికాంత
తేరిన ప్రవాహ సుగతి నదికుమారి
పరువు లెత్తె; వినిర్మల వారిదముల
తూగుటుయ్యేల జాబిల్లి యూగవొదగె

– మొవ్వ వృషాద్రిపతి

ఖాండవదహనం

స్సును స్వాదినానిక తెచ్చుకొని గాలిలో తేలి వచ్చినట్టుగా యిల్లు చేర్నాడు

ఆ రోజు నుండి కరుణాకర్ కూర్చున్నా పడుకొన్నా తల నిండుకు ఆలోచనలే! వేలం పాటలో కొన్న వేస్ట్ మీద ఆలోచనలే! ఆలోచనలో ఆనందం ఇక ఖచ్చితంగా తన బ్రతుకు ఒక మలుపు తిరుగుతుందన్న ఆనందం!

కాలం పరుగిడుతూ ఉంది

వారం రోజుల తరువాత ఒకరోజు రాత్రి దాదాపు అర్ధరాత్రి కావస్తూ ఉంది అప్పటిక తర్తె

కరుణాకర్ వెళ్ళి పడుకొన్నాడు పడుకొన్నా నిద్ర పట్టడం లేదు గతాన్ని నెమరు వేసుకొంటూ భవిష్యత్తుపై బంగారు కలలు కంటూ మనసు దాని దారిలో అది అదుపూ ఆపూ లేకుండా పోతూ ఉంది దాన్ని అదుపులోకి తెచ్చుకొందామని సతమతమవుతూంటే ఉన్నట్టుండి హాహాకారాలు చెలరేగినాయి కరుణాకర్ ఎగిరిపడి లేచినాడు ఒక్క అంగలో బయటపడినాడు

కాటన్ మిల్స్ గోడౌన్ తగలబడి పోతూ ఉంది!

మంటలు ఆకాశాన్నంటుతున్నాయి పూరిగుడిసెల్లో పేదజనులు గుండెలు బాదుకొంటూ గుడిసెల్ని రక్షించుకోవాలని హడావిడిగా అటుయిటూ పరుగెత్తుతున్నారు

అంతవరకు అదృష్టం! గాలి మరొక దిశగా వీస్తూంటే మంటలు గుడిసెల జోలికి రాలేదు

అయితే కరుణాకర్ వేలం పాటలో కొన్న వేస్ట్ ఆ వేస్ట్‌తో కలిసి లారీ లోడు చిత్తు కాగితాలు - తన యింటి వాకిట్లో చోటు లేక గోడౌన్ గోడల కానించి పెట్టు కట్టిన చిత్తు కాగితాల బస్తాలు - కాలి పోతుంటే కరుణాకర్ గుండెలు కాలిపోతున్నాయి అయినా ఏం చేస్తాడు? నిలువు రాయిలా నిలబడి చూస్తున్నాడు

అదే సమయంలో ఎర్‌కండిషన్డ్ గదిలో కాటన్ మిల్స్ యజమాని పరశురామ్ ఎ హెచ్ బ్యాంకు గోడౌన్స్ సూపర్‌వైజర్ అర్జునరావు ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ కృష్ణారావు విందు సేవిస్తూ విచ్చలవిడిగా ఉన్నారు

కాలుతున్న గోడౌన్ మంటలకు తన నవ్వుల్ని కలగలిపినట్టుగా కృష్ణారావు

అయ్యో! 'అపవాదిగారూ' అనుకొన్న ప్లాన్ ప్రకారం ఖాండవదహనం జరిగిపోయింది అర్జునరావు తన పాత్ర సమర్థవంతంగా నిర్వహించినారు రిజల్టు అద్భుతంగా ఉంది మీ ఆకలి తప్పకుండా తీరిపోతుంది ఆ పూచ నాది సందేహించవలసిన పనిలేదు అయితే అలనాడు ఖాండవదహనంలో కృష్ణుడికి పార్థుడితో ఏకంగా పాంచజన్యం లభించింది మరి నాకో! కనీసం ఒక మారుతి కార్! అంటుంటే, గాండీవమంత అస్త్రాన్ని బహుమతిగా యిచ్చి నా నావిద్యలో నేను నిపుణుడనే కాని విలువిద్యలో కాదు కాబట్టి నాకొక డాల్ఫిన్ కారు చాలు! అని అంటున్నారు అర్జునరావు ఆకలి తీరిన అగ్నిహోత్రుడు అదే పరశురామ్ ఎ హెచ్ సహకరించిన ఫైర్ సర్వీసును కూడా సన్మానించాలి కదా? అని అంటుంటే ఆయన సహృదయతకు అర్జునరావు కృష్ణారావు చేతులెత్తి నమస్కరిస్తూ నవ్వుతూంటే బానకటువులు లయబద్ధంగా ఆడుతున్నాయి!

ఇది నిజంగా ఖాండవదహనమే! ఈ దేశంలో ఇలాంటి దహనాలు జరుగుతూనే ఉంటాయి

కరుణాకర్ లాంటి సాధుజంతువులు కాలబూడిద అవుతూనే ఉంటారు! □

అంతర్జాతీయయువజన సంవత్సరంలో కూడా యువమేధస్సుకు తగిన ప్రోత్సాహం శ్రమకు తగిన ఫలితం, చదువుకి తగిన ఉద్యోగం పొందలేని కరుణాకర్ లాంటి అభాగ్య యువకులకు అంకితం కాదు కానీ కన్నీటి తుడుపు!

-రచయిత



"గారాల కూతురుకు పెళ్ళంటే సంతోషపడని తలిదండ్రులెవరుంటారు?
మా అమ్మాయికికూడా మంచి సంబంధం నిశ్చయమైంది. "పెళ్ళిచేసి చూడు ఇల్లుకట్టి చూడు"
అన్నారు పెద్దలు ఆ మాటలు అక్షరాలా నిజం! పెళ్ళంటే మాటలా? ఎన్ని పనులు? ఉరుకులూ
పరుగులూ తప్పవు కదా! మంచి కళ్యాణ మండపం ఎన్నుకోవడం దగ్గరనుంచీ, ఆహ్వాన పత్రికలు
అందరికీ పంచేవరకూ ఎన్నో పనులు! ప్రత్యేకమైన పట్టు చీరలు, బంగారు నగలు ఇంకా
చెప్పలేనన్ని ఎన్నో వస్తువుల జాబితా! పెళ్ళికి అవసరమైన అన్ని వస్తువులూ ఒక్కసారిగా
కొనడమంటే ఎంతకష్టం?

అయితే పాత్ర సామానులు కొనడం అన్నిటికంటే తేలికైన పని అనిపించింది, ఎందుకంటే మాకు
తెలుసు-అన్నింటిలోకి దళసరైన సేలం స్టెయిన్‌లెస్‌తో చేసిన స్టీలు పాత్రలు మన్నికైనవని
సేలం స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు అరిగి పోవు, బిల్లులు పడవు, మచ్చలు పడవు. సంవత్సరాల
తరబడి రోజూ ఉపయోగించినా మెరుపు అలాగే వుంటుంది.

మా కాలం పాత్రలలాగే, జీవితకాలమంతా మన్నికగా ఉండేంత దృఢంగా ఉంటాయి.
మరి పెళ్ళనేదికూడా జీవితకాలం నిలిచేబంధం కదా!."

సేలం స్టెయిన్‌లెస్ స్టీల్‌తో
తయారుచేయబడ్డ పాత్రలు
అన్ని ముఖ్యమైన స్టీల్ షాపులలోను
దొరుకుతాయి.

సేలం స్టెయిన్‌లెస్ తో
తంపూరైన పాత్ర సామగ్రి కొనుక్కునేటప్పుడు సందేహానికి తావేలేదు.

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
భారత ప్రభుత్వ వ్యాపార సంస్థ
సేలం స్టీల్ కర్మాగారం,
సేలం-636 013 తమిళనాడు

Sista's - SSP 366 85 TE D

సీరియల్

కాంచన సౌధం

రావినూతల సువర్ణాకన్నన్

(గత సంచిక తరువాయి)

సాయంత్రం నాలుగు దాటింది!

మమత చక్కగా ముస్తాబై బావకోసం ఎదురు చూస్తూ కూర్చుంది

క్షణాలు గడుస్తున్నకొద్దీ ఆమెలోని ఆరాటం ఎక్కువైంది కాలు కాలిన పిల్లిలా ఇంట్లోకి, వీధిలోకి తిరుగుతోంది

అతను రాలేదు!

ఏమై వుంటుంది బావ ఎందుకు రాలేదు! ఎమర్జన్సీ కేసేమైనా వచ్చిందా? లేకపోతే ఏ మెడికల్ రిప్రజెంటేటివ్ అయినా వచ్చాడా? అదీగాక ఎవరైనా ఫ్రెండ్స్ వచ్చారా? ఫ్రెండ్స్ వస్తే ఇంటికి తీసుకొస్తాడే! ఇలా పరి పరి విధాల ఆలోచనలు ముసురుతున్నాయామెని

మరో గంట గడిచింది

విశ్వం రాలేదు

మమతలో చిరాకు ప్రారంభమైంది

మరో అరగంటకూడా రాలేదతను

సినిమా టైం కూడా అయిపోయింది

ఆమెలోని చిరాకు రెట్టింపయింది

ఏదో తగినంత కారణం లేకపోతే బావ రాకుండా ఉండడు! అని మనసు చెప్తున్నా సినిమా ప్రోగ్రామ్ కేన్సిల్ అయిందే అన్న చిరాకు ఆమెని నిలవనివ్వలేదు

ఇంక ఇలా కాదని తంత్రతో చెప్పి హాస్పిటల్‌కి బయల్దేరింది

అయితే ఆమె అనుకున్నట్లు అక్కడ ఏ హడావిడీ లేదు పేషెంట్స్ కూడా వున్నట్టు లేరు మంగి మాత్రం వీధి వద్దగ ఊడుస్తూ కనిపించింది

దణ్ణాలమ్మా! అంది మంగి మమతని చూసి

డాక్టరు బాబుగారున్నారా? అంది మమత

ఉన్నారమ్మా!

జరిగిన కథ –6: పెద్దకామందు రాయుడుగారింట్లో పాలేరు వీరడు వీరడి భార్య మంగి వారి సంతానమయిన పోలిగాడికి జ్వరం వస్తే చౌదరి మేనల్లుడు డా విశ్వం వైద్యం చేస్తాడు విశ్వం కాంపౌండరు దాసుని పనిలోంచి తొలగిస్తాడు మంగిని హాస్పటల్ తుడవడానికి మంచి నీళ్ళు తేవడానికి పనిలో పెట్టుకుంటాడు మమతకు బావ విశ్వం అంటే ప్రాణం దాసు డాక్టరుపై కోపంతో మంగికి, డాక్టరుకి అక్రమ సంబంధం ఉందని వీరడితో చెపుతాడు మంగి వేరే ఇల్లు తీసుకుని కాపురం పెడుతుంది మమత గూడెపువాళ్ళకి చదువు చెప్తానని చెప్పింది మమత, విశ్వాలకు ఒకరంటే ఒకరికి ఆరాధన రాయుడి కూతురు డా కల్పన కొన్ని రోజులు విశ్వం దగ్గర అసిస్టెంటుగా పనిచేస్తానని అడిగితే విశ్వం ఒప్పుకుంటాడు ఇది తెలిసిన చౌదరి ఆగ్రహం చెందుతాడు నర్సు రమ తనని పెళ్ళి చేసుకోమని దాసుని ఒత్తిడి చేస్తుంది మంగి ఆడిన నాటకంతో మంగి, వీరడల జీవితం కుదుట పడుతుంది మమత తన పుట్టిన రోజునాడు సరదాగా పట్నం వెళ్ళి రావాలని ప్లాను వేస్తుంది విశ్వం అందుకు ఒప్పుకుంటాడు కాని హాస్పటల్‌లో కల్పనతో మాటల్లోపడి ఆ మాట మరిచి పోతాడు

'ఎవరితో నైనా మాట్లాడుతున్నారా?

ఎవరూ లేరు మన డాక్టరమ్మగారితో నే ఏదో మాట్లాడుతున్నారు! వస్తానమ్మా!' అంటూ బిందె తీసుకుని చెరువుకేసి నడిచింది మంగి

మమత కళ్ళు ముడుచుకున్నాయి

గేటు తీస్తున్న మమతకి లోపల్నుంచి విశ్వం, కల్పనలు నవ్వే నవ్వు అలలు అలలుగా వినిపించి అగ్నిలో ఆజ్యం పోసినట్టయింది అలాగే ఆగిపోయింది.

ఏవో నవ్వులు!

ఏవో మాటలు!

వినకూడదనుకుంటూనే మెల్లగా వరండాలో కొచ్చి నిల్చుంది వారి మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి

' కాని డాక్టర్! అదంతా ఓ తమాషాగా జరిగిపోయింది మీ వల్లనే వీరడు పూర్తిగా మారిపోయాడు అది కల్పన మాట

నా ఒక్కడి దయకాదు! సగం మీ దయకూడాను! నవ్వాడు విశ్వం

అబ్బే! ఇందులో నేను చేసిందేం లేదు! నాకన్నా వీరడి దగ్గర మీరే బాగా నటించారు!

అయితే ఆ దేవుడి దయ! వీరడిలో మార్పు రావాలని నిర్ణయించి వుంటాడు వచ్చేసింది!, అన్నాడు విశ్వం

అసలు వీరడు మారడానికి కారణం మన ఎవరి దయా కాదు! గంభీరంగా అంది కల్పన

మరి?

మంగిని కరవకుండానే వీరడి కంటపడిన పాముది! మంగి, మనం కల్పించినట్టుగా ఆడిన నాటకాన్ని అమాయకంగా నమ్మిన ఆ వీరడి దయ!

ఆ పన్నెండు కట్లపాము మంగి జీవితాన్ని బాగు చేశాయి! పెద్దగా నవ్వుతూ అంది కల్పన

నిజమే! కాని చిన్న అనుమానం! భయం నటిస్తూ అన్నాడు విశ్వం

ఏమిటి?

ఈసారి ఇంకెవరైనా నిజంగా పాము కరిచి వస్తే అది ఇలాంటి కేసనని

ఓ! అదా? ఏ పని చేసినా ఇద్దరం కలిసే చేస్తాంగా? ఓరగా అతనికేసి చూస్తూ అంది

బలే పన్నిగా మాట్లాడతారు కల్పనా! తెగ సిగ్గుపడిపోయాడు విశ్వం

మీకన్నానా? అదోలా అందామె

విశ్వం ఆమె ధోరణికర్థం కాక తికమకపడ్డాడు అయినా ఎందుకో ఈ రోజామె మాటలు అతనికెంతో హాయిగా ఉన్నాయి

పొగిడితే ఎవరికి మాత్రం బావుండదు ' అని మనస్సులో నే నవ్వుకున్నాడు

ఏమిటి నవ్వుతున్నారు?

మీ మాటలకే మళ్ళీ నవ్వాడతను

ఆ తరువాత వాళ్ళిద్దరి మాటలు స్పష్టంగా వినిపించలేదు నవ్వులు మాత్రం వినిపించాయి మమతకి

ఆమెలో ఆత్మ మనసు మెలిపెట్టింది



అసూయ బుస్సుమంటూ లేచింది

ఆగ్రహం అంచులు దాటింది

వారి నవ్వులు ఆమె చెవుల్లో సూదుల్లా గుచ్చుకుంటున్నాయి

ఇదా ఇక్కడ కూర్చుని బావ చేస్తున్నది" తనతో వస్తానన రాకపోవడం ఈవిడతో కబుర్లు చెప్పుకోవడానికా?

ఇతను ఈవిడగారితో కబుర్లు చెప్తూ లోకం మర్చిపోతే. అక్కడ తను ఎవేవో పనులున్నాయని వూహించుకొని గంటల తరబడి ఎదురుదాన్లా ఎదురు చూస్తూ గడిపిందా? నాకన్నా, నా పుట్టిన రోజుకన్నా బావకి డాక్టర్ ఎక్కువైందా" చ! మమతకి కోపానికి తోడు దుఃఖం కూడా కట్టలు తెంచుకుంటోంది

కాళ్ళు పట్టు తప్పుతున్నట్టనిపించింది

గిరుక్కున తిరిగింది వెళ్ళిపోవాలని అయితే అప్పుడే వస్తున్న ఎరుకు –

ఏటమ్మాయిగారూ! ఈడ నిల్చుండిపోనారు" లోపలికెల్లండి అనడంతో తృళ్ళిపడి తనని తాను నిలదొక్కుకుని నిల్చుంది

ఎరుకు మాటలు వినిపించడంతో లోపలి వారి మాటలు క్షణం ఆగాయి

విశ్వం బైటకొచ్చి చూశాడు ఎదురుగా పాలిపోయిన మొహంతో మమత!

అరే! మమతా! ఏమిటిక్కడ నిల్చుండిపోయావ్?" ఆశ్చర్యంగా అన్నాడు విశ్వం

లోపలికి రాలేక!

అసలేమిటిలా వచ్చావ్?

ఏం? రాకూడదా" కఠినంగా అంది మమత

ఛ! ఛ! అలా అనికాదు

ఇంతలో కల్పన కూడా వచ్చి –

ఓ! మమతా! మీరా? లోపలికి రండి" అంది అయితే ఆ సమయంలో మమత అక్కడ కనిపించడంతో ఎందుకో కల్పన మొహం తెల్లగా పాలిపోయింది

అది గ్రహించిన మమత –

సారీ! మీ ఆహ్వానం కోసం ఆగలేదు! లోపలికి రాకూడని సమయంలో వచ్చానేమో అని క్షణం ఆగాను! తక్షణంగా అంది

కల్పన మొహం మరింత పాలిపోయింది

బిత్తరపోయాడు విశ్వం

మమత అంత కఠినంగా ఎప్పుడూ మాట్లాడలేదు విశ్వం ఏదో అనబోయేంతలో –

బావా! నేను పట్నం వెళ్తున్నాను అసలు ఆ సంగతి చెప్పడానికే వచ్చాను! కాని నేను ఊహించని దృశ్యాలు కంటబడ్డాయి! సారీ! మీ ఏకాంతాన్ని భంగపరిచినట్టున్నాను! అంటూ గిరుక్కున వెనుతిరిగింది

అప్పుడు గుర్తొచ్చింది విశ్వానికి తనూ, మమతా కలిసి సినిమాకెళ్దామనుకున్న సంగతి

ఎంత పొరపాటు జరిగిపోయింది? అని తెగబాధపడి పోయాడు. తేరుకుని –

అదికాదు మమతా! నేను

ఏ అర్థంటు పన్నెవో నా దగ్గర ఏకరువు పెట్టక్కర్లేదు బావా! పుట్టంరోజు నాడు ఏదో సరదా పడ్డాను! నువ్వు వస్తావని చూశాను! రాలేదు! ఎందుకు రాలేదు? అని నేను అడగలేదు! అడగను కూడా!

కాని ఏదో అనుకొని వచ్చాను! ఏదో అయివెళ్తున్నాను వస్తాను కంపిస్తున్న కంఠంతో అనేసి ఎవరో తరుముతున్నట్టు వెళ్ళిపోయింది మమత

అయామ్ సారి! మెల్లగా అంది కల్పన

తృళ్ళిపడ్డ విశ్వం –

సారినా? ఎందుకు? అన్నాడు నిర్లిప్తంగా

నా వల్లే మీరు ఇంటికెళ్ళలేక పోయారు! సరదాగా ఏవో కబుర్లు చెప్తుండి పోయానే గాని ఈ రోజు మమత బర్త్ డే అని నాకు తెలియదు! మీరిద్దరూ కలిసి పట్నం వెళ్ళాలనుకున్నారని అంతకన్నా తెలియదు! బాధగా అంది

'నో! నో! . ఇందులో మీ తప్పేంలేదు! కల్పనా! ఎన్నటూ లేంది... **నేనే ఫూల్‌లా ఈ సంగతి మర్చిపోయాను అసలీ సంగతెలా మర్చిపోయానో నాకే అర్థం** కావడం లేదు! బాధగా నుదురు రుద్దుకుంటూ అన్నాడు విశ్వం

'వెంటనే వెళ్ళి సారి చెప్పెయ్యండి!,

లాభంలేదు కల్పనా! మమత సంగతి మీకు పూర్తిగా తెలియదు! తనని నేను నెగ్లెట్ చేశానని అనుమానం వస్తే నన్ను జీవితంలో క్షమించదు! అది బర్త్ డే విషయంలో!' భారంగా అన్నాడు.

కల్పనే మౌనంగా ఉండిపోయింది

అసలీ రోజు నాకేమైంది! అనుకున్నాడు విశ్వం

వెళ్దామా? రెండు నిమిషాల తర్వాత మెల్లగా అన్నాడు కల్పన లేచింది

*   *   *   *   *

మమత పట్నం నించి వచ్చేసరికి రాత్రి పదకొండు గంటలైంది జీపు తీసుకుని స్వంతంగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళింది

పంతానికి వెళ్ళడమైతే వెళ్ళింది గాని ఆమె మనసంతా తుపాన్‌లో చిక్కుకున్న నావలా వుంది!

సినిమా హాల్లో కూర్చుందే గాని ఒక్క సీనూ చూడలేదు . ఆమె కళ్ళ ముందు కల్పన రూపు, ఆమె చెవుల్లో వాళ్ళిద్దరి నవ్వులూ ప్రతిధ్వనిస్తున్నాయి

ఆలోచనలు కందిరీగల్లా రొద చేస్తున్నాయి

బావ కల్పన ప్రేమలో పడ్డాడా! అందుకే కల్పన అక్కడికి చేరిందా? అలాంటిదేం లేకపోతే ఈ రోజు ఇంత పెద్ద నేరం ఎలా చేశాడు? తన పుట్టినరోజు మర్చిపోవడం... ఇంతకన్నా... వృష్టిలో అతను చేసింది ఘోరాపరాధం!

కాని తనిప్పుడేం చెయ్యాలి? వాళ్ళిద్దరి ప్రణయాన్ని అంగీకరించాలా? లేక వారించాలా?

ఈ ఆలోచనలో మమతకి కోపం, నిస్సహాయత్వం, అసూయాద్వేషాలు, దుఃఖం కసి. ఒక్కసారిగా విజృంభించాయి

'సినిమా సగంలోనే వెళ్ళి పోదామా' అనుకుందో క్షణం కాని . ఇంటికెళ్ళి బావని చూడాలి! అతనితో మాట్లాడాలి! ఇప్పుడు అది తనకు సాధ్యం అయేలా లేదు అనుకొని ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది

ఆమె ఇంటికొచ్చేసరికి విశ్వం భోం చెయ్యకుండా హాల్లో కూర్చుని ఏదో పుస్తకం తిరగేస్తున్నాడు

అతన్ని చూసి చూడనట్టు లోపలికి వెళ్ళబోయింది మమత

మమతా! మెల్లిగా పిల్చాడు విశ్వం

మమత ఆగింది పలకలేదు ఊఁ! అని కూడా అన్లేదు

సినిమా బావుందా? నవ్వు తెచ్చుకుంటూ అన్నాడు

ఆఁ! అనేసి మరో మాటకవకాశం ఇవ్వకుండా లోపలికెళ్ళిపోయింది మమత

అలా చూస్తుండిపోయాడు విశ్వం.

కాళ్ళూ చేతులూ కడుక్కుని మేడ మీది కెళ్తూ –

కిష్టయ్యా! . నాకు పైకి ఓ గ్లాసు పాలు తెచ్చివ్వు!" అందీ మమత

అదేమిటి మమతా! .భోం చెయ్యవూ?' అన్నాడు విశ్వం.


. "హోటల్లో చేసే వచ్చాను!"


'హోటల్లోనా? ఆశ్చర్యంగా చూశాడు విశ్వం.

'**అవును బావా!** ఫ్రెండ్స్ వదల్లేదు!. అందుకే తినాల్సొచ్చింది, ఇష్టం **లేకపోయినా**" చేతి గోళ్ళు శ్రద్ధగా చూసుకుంటూ అంది మమత

నేను నీ కోసం భోం చెయ్యకుండా కూర్చున్నాను" బాధగా అన్నాడు. దానికి –

నా కోసం ఎందుక్కూర్చున్నావ్? నేనింకా నీకు గుర్తున్నానా? లాంటి మాటలు కోపంగా అంటుందని, అప్పుడు ఆమెకంతా వివరంగా చెప్పి ఆమె కోపాన్ని పోగొట్టాలని, అంతగా అవసరం అయితే క్షమార్పణ కోరైనా సరే . ఆమెని ప్రసన్నం చేసుకోవాలని, ఆపై ఎన్నో కబుర్లు చెప్పి . నవ్వించి మామూలు స్థితికి తేవాలని అనుకున్న విశ్వానికి మమత మౌనం నిరాశనే కలిగించింది!





నిజం మమతా! నేన్ని కోసం ఎంతో సేపట్నుంచి ఎదురు చూస్తున్నాను! అన్నాడు

వెరిసారి బావా! నువ్వు వెయిట్ చేస్తావని ఊహించలేదు! అంటూ వెళ్ళిపోయింది మమత

నిర్ఘాంతపోయాడు విశ్వం

మమత గదిలోకి వెళ్తూనే మంచానికడ్డం పడి భోరుమంది చాలా సేపు అలా ఏడుస్తూనే వుంది

కాసేపటికి కిష్టయ్య పాల గ్లాసుతో వచ్చాడు

గబాల్న లేచి కళ్ళు తుడుచుకుంది మమత గ్లాసు అందుకుని –

'బావ భోం చేశాడా? అంది మెల్లగా

లేదమ్మా! ఆకలిగా లేదన్నారు!

క్షణం బాధగా మూలిగిందామె హృదయం వెంటనే –

మరేం పరవాలేదు ఆ కల్పన మాటలతో నే కడుపు నిండిపోయుంటుంది! తన మూలంగా పుట్టింరోజు పండగ ఇలా అయిపోయింది

ఎంతో హాయిగా గడపాల్సిన టైమ్‌లో తిండి, తిప్పలు లేకుండా ఏడుస్తూ వున్నాను అయినా తను మాత్రం తిందేమిటి! మనసులో నే అనుకుంది

తాగండమ్మా! అన్నాడు కిష్టయ్య

వాళ్ళిద్దరిమద్యా వచ్చిన విరుకలహం గమనించాడతను తాగిన గ్లాసు అతనికిచ్చేస్తూ -

నాన్న పడుకునే వున్నారుగా? అంది మమత

ఆ! ఎందుకో ఇవాళ పెంద్రాళే పడుకున్నారమ్మా? లేకపోతే మి ఇద్దర్ని ఇలా తిండి తినకుండా పడుకోనిచ్చేవారేనా? నిష్టూరంగా అన్నాడతను

అతను, ఇద్దర్ని బతిమాలాడు అన్నం తినమని

'లేదు కిష్టయ్యా! నిజంగానే ఆకలిగాలేదు! అంటూ మరో మాటకు అవకాశం ఇవ్వకుండానే ముసుగు బిగించింది మమత!

★ ★ ★ ★ ★

మర్నాడు మమత నిద్ర లేచేసరికి చాలా పొద్దెక్కిపోయింది చౌదరి చీకటితో నే లేచి ఎక్కడికో వెళ్ళాడు

తొమ్మిదవుతున్నా తలుపు తియ్యలేదు మమత

ఒకటి రెండు సార్లు మేడమీదకొచ్చి పిల్చాడు విశ్వం మెలకువగా ఉన్నా తలుపు తియ్యలేదామె

మమతకి నామీద చాలా కోపం వచ్చింది! మరోసారి బాధగా అనుకున్నాడు విశ్వం అలాగే హాస్పిటల్‌కెళ్ళి పోయాడు

అతను వెళ్ళడం మేడమీంచి చూసిన మమత అప్పుడు మేడ దిగింది

అమ్మాయిగారికి కోపం పోయిందా? మొహం కడుక్కుంటున్న మమతని చూస్తూ నవ్వుతూ అన్నాడు కిష్టయ్య

కోపం ఎందుకు? మొహం చిట్లించింది మమత

నాకు తెలుసులెండమ్మాయిగారూ! ఎందుకో బావగారి మీద మీకు బాగా కోపం వచ్చింది!

కోపం లేదు తాపంలేదు! ముందు కాఫీ ఇవ్వు! విసుగ్గా అంది

కిష్టయ్య మారు మాట్లాడకుండా కాఫీ ఇచ్చాడు కాఫీ తాగి స్నానం అదీ కూడా కానిచ్చి హాల్లో కూర్చుంది

ఆమెకి బావ తనకి దూరం అయిపోతున్నాడన్న అనుమానం బాగా స్థిరపడిపోయింది

దానికితోడు రాత్రంతా కలతనిద్ర! ఆ నిద్రలో నే విశ్వం, కల్పన ఒకటై తనని హేళన చేస్తున్నట్లు పీడకలలు!

నిజంగా బావ, కల్పన ఒకటైతే తనేం చెయ్యాలి? అసలు తను బ్రతగ్గలదా?

ఆ వూహకే కంపించిపోతోందామె దుఃఖం కట్టలు తెంచుకుంది

పది నిమిషాలు శూన్యంలోకి చూస్తూండిపోయింది ఆ తరువాత మెల్లగా విశ్వం గదిలో కెళ్ళింది

అక్కడ టేబిల్ మీదున్న అతని ఫోటో కేసి చూస్తూ కూర్చుంది కాసేపు

చిరునవ్వులు చిందిస్తున్నట్లున్న అతని ఫోటో చూస్తున్నకొద్దీ ఆమె హృదయం మరీ బరువెక్కింది కళ్ళు నీళ్ళతో నిండుకున్నాయి

మసగబారిన కళ్ళతోనే అక్కడున్న 'పెరీమేసన్' పుస్తకం అందుకుంది

ఆ పుస్తకం మీదకూడా విశ్వం మొహమే కనిపడిందామెక యాంత్రికంగా పుస్తకం పేజలు తిప్పాయామె చేతులు

అందులోంచి ఓ ఫోటో జారి ఆమె కాళ్ళమీద పడింది మెల్లగా వంగి దాన్నందుకుంది మమత

అంతే!

ఆమె కాళ్ళ కింద భూమి కదిలినట్టు కంపించిపోయింది!

అది కల్పన ఫోటో!

* * * * *

మూడు రోజుల నుంచి మమత ఎవరితోనూ మాట్లాడ్డంలేదు తిండి తిప్పలూ మానేసింది అసలు విశ్వం ఎదుటికే రావడంలేదు అతనింట్లో వుండగా మేడ దిగడంలేదు సరిగదా తన గది తలుపులు కూడా తియ్యడంలేదు

జరిగిందంతా తెలిసింది చౌదరికి

ఆయన మనసు బాధతో మూలిగింది

విశ్వం అంటూ మెల్లగా మేనల్లుడి దగ్గరికొచ్చాడు

రా! మావయ్యా! ఏమిటి? నవ్వుతూ ఆహ్వానించాడు విశ్వం

ఇది నకేమైనా న్యాయంగా ఉందా?

ఏవిటి మావయ్యా?

చిన్నప్పట్నించి నిన్నే ఆరాదిస్తూ, నీ మీదే ప్రాణాలు పెట్టుకు, బతుకుతున్న మమతని కాదని, మనకి ఏరి ధన్య ఆ రాయుడి కూతుర్ని దగ్గరికి చేరుస్తావా' సీరియస్‌గా అన్నాడు చౌదరి

నువ్వుకూడా ఏవిటి మావయ్యా? బాధగా అన్నాడు విశ్వం

నేను కాదురా! అందరూ అనేదే' నిజంగా నీకా అమ్మాయిమీద ప్రేమలాంటిదుంటే మమతకి ఇన్ని ఆశలు కల్పించకుండా ఉండాల్సింది!

మీరంతా చాలా పొరబడుతున్నారు మావయ్యా! కల్పనమీద నాకున్నది కేవలం సాటి డాక్టరన్న అభిమానం మాత్రమే! వినికి రకరకాల కథలల్లుకుని బాధపడితే నేను మాత్రం ఏం చెయ్యగలను ?

'అయితే .అమ్మాయి . కారణం లేకుండానే ఇంత నరకం అనుభవిస్తోందా?' తీక్షణంగా అన్నాడు చౌదరి


నిజానికి ఆమె వూహించే కారణం కానేకాదు! పుట్టిం రోజునాడు వస్తానని రాకపోవడం నా తప్పే! అప్పుడు కల్పనతో కబుర్లు చెప్తూండటం కూడా కేవలం, సినిమా సంగతి మర్చిపోవడం మూలానే తప్ప మమతని అవమానించడమూ కాదు, కల్పనని ఆరాధించడమూ కాదు! కాస్త సీరియస్‌గా అన్నాడు విశ్వం


ఆ సంగతే మమతకి చెప్పొచ్చుగా'

ఆ అవకాశం - తను నాకెక్కడిచ్చింది? ఎన్నో విధాల ప్రయత్నించాను విషయం విడమర్చి చెప్పాలని! ఎక్కడా? నా మొహం చూస్తేనే పంచ మహాపాతకాలూ చుట్టుకుంటాయన్నట్టు తప్పుకు తిరుగుతోంది! నేను మాత్రం ఏం చెయ్యను?' నిస్పూరంగా అన్నాడు విశ్వం

పోనీ నేను చెప్తాను!

ఏమని?





"విశ్వం నీతో మాట్లాడతాడని!"

"నా ఇష్టం!" అన్నాడు విశ్వం.

అయితే ... మమత విశ్వంతో మాట్లాడ్డానికి ససేమిరా అంగీకరించలేదు.

నిస్సహాయంగా చూశాడు చౌదరి

"కోపం పూర్తిగా తగ్గలేదా మామయ్యా?" నిర్లిప్తంగా అన్నాడు విశ్వం. నాలుగు రోజులు పోతే మమత మామూలు మనిషవుతుందని అతనికి బాగా నమ్మకం!

ఆ సమయంలోనే అక్కడికి యాభై మైళ్ళ దూరంలో వుంటున్న విశ్వం తల్లిదండ్రుల దగ్గర్నించి కబురొచ్చింది. వెంటనే కొడుకుని ఓసారి రమ్మని.

అతను హాస్పటల్ అవీ కల్పనకి, వాళ్ళకి అప్పజెప్పి వెళ్ళిపోయాడు.

అంతవరకు జైల్లో ఉన్నట్టున్న మమత తేలిగ్గా ఊపిరి తీసుకుని బైటకొచ్చింది!

★ ★ ★ ★ ★

"విశ్వం లేకుండా వుంటే . తను స్వేచ్ఛగా తిరగచ్చు. గదిలో బంధితురాల్లా ఉండక్కర్లేదు' అనుకున్న మమత తన ఊహ . తప్పని ... అతను వెళ్ళిన కొద్ది గంటలకే తెలుసుకుంది.

ఆవేదన రెట్టింపయింది...

"ఒక్క రోజు కనిపించకపోతేనే ... ఇంత లోటుగా ఉందే ... జీవితాంతం అతనికి దూరంగా ... ఓహ్! నరకం! ...

కాని ... అలా అని ... తనమీద మనసు లేనివాడి కోసం తను తాపత్రయపడుతుందా? ... ఛ... ఛ...!" ఆమెలోని అభిమానం బుస్సుమని లేచింది

అయితే ... విశ్వాన్ని కల్పనని ఒకటిగా ఊహించి సహించలేక పోతోందామె కన్నె హృదయం ...

అగ్నిపర్వతంలోని లావాలా కుతకుత ఉడికిపోతుందామె మనసు.

"దణ్ణాలమ్మా! ..." నక్కలా వచ్చాడు దాసు.

"ఏమిటి?" ముఖం చిట్లించింది మమత.

"ఏవిఁటి ఒంటరిగా కూర్చున్నారు. ఓ! బావగారు లేరా?"

"...."

"నాన్నగారు?"

"లేరు ... చేలో కెళ్ళారు!" క్లుప్తంగా అంది.

"అయ్యో! ... ఒక్కరే ఒంటరిగా కూర్చున్నారా? పోన్లెండి! - నేను కాస్సేపు తోడు కూర్చుంటాను! ..." అంటూ బల్లమీద చతికిలపడ్డాడు దాసు.

అతని అతి చనువుకి చిరాకనిపించింది మమతకి.

"అక్కర్లేదు! నువ్వెళ్ళు!" అంది కఠినంగా.

"ఏవిఁటమ్మాయిగారూ! ... మీక్కూడా నామీద కోపమేనా ... అయినా నేను బాధపడను! ... ఎందుకంటే నా శ్రేయోభిలాషి అయిన చౌదరిబాబుగారి కూతురు మీరు!" వినయంగా అన్నాడతను.

మమత మౌనంగా ఉండిపోయింది.

"ఏవిఁటదోలా వున్నారు? ... కొంపదీసి బావగారు మీకా విషయం చెప్పేశారా?" ఆశ్చర్యంగా అన్నాడు దాసు.

"ఏ విషయం?" చివ్వున తలెత్తి అంది మమత.

"అదే ... ఆ కల్పనగారి ...విషయం ..."

"కల్పన విషయమా?" కళ్ళు చిట్లించింది.

"అదేనమ్మా! ... ఆ డాక్టరమ్మ విషయం!" రహస్యంగా అన్నాడు దాసు.

"ఏవిఁటా విషయం?" గుండె వేగంగా కొట్టుకుంటున్నా ... అతి సహజంగా అడిగినట్టు అడిగింది మమత.

"అయ్యో! ... అయితే ... మీకూ తెలియదన్న మాట ..." కంగారుగా లేవబోయాడతను.

"ఆగు! ... విషయం పూర్తిగా చెప్పి వెళ్ళు!" కఠినంగా అంది మమత.

"ఎందుకులెండి! ... బావగారికి తెలిస్తే నన్ను తిట్టిపోస్తారు! ... మీరూ మీరూ బానే ఉంటారు! ... చివరికి గాడిదయ్యేది నేను!"

"ఆ భయం ఉన్నవాడివైతే ఈ ప్రస్తావనే నా దగ్గర తెచ్చి వుండకూడదు! ఇప్పుడు సగం చెప్పి తమాషా చూద్దామనుకుంటున్నావా? ... చెప్పు!" గద్దించింది.

"వాళ్ళిద్దరూ ... అదేనమ్మా! ... బావగారూ, ఆ డాక్టరమ్మా ... ప్రేమించుకున్నారట ... త్వరలో పెళ్ళాడబోతున్నారట కూడా ... ఈ విషయం మీతో చెప్పాలని బావగారు ఎంతో ప్రయత్నిస్తూ కూడా చెప్పలేకపోతున్నారట!...

చివరికి మొన్న ఆ కల్పనమ్మ -

"మీరు చెప్తారా - లేక నన్ను చెప్పమంటారా?" అని గట్టిగా అనేసరికి -

"నేనే చెప్తాలే!" అన్నారట! ... అందుకే ఆ విషయం మీకు చెప్పారేమోనని .. అన్నాడు దాసు.

మమత మొహం మరింత పాలిపోయింది.

"ఈ సంగతులన్నీ నీకెలా తెలుసు?" అంది తక్షణంగా.

"నాకనేవిఁటమ్మా! ఊరందరికీ తెలుసు! ... అసలావిడ అక్కడికి చేరింది, ఆయన చేర్చుకున్నదీ ... ఎందుకనుకుంటున్నారు? .. అందుకే! ....

డాక్టరుకి డాక్టరే భార్య అయితే అనేక లాభాలున్నాయట! ... అవే బావగారన్నారు ... మీకు తెలియదుగాని ... ఈ విషయాలన్నీ నాన్నగారిక్కూడా తెలుసే!..." అమాయకంగా అంటూనే ... ఆమెలో చిచ్చుని మరింత ప్రజ్వరిల్లజేశాడు దాసు.

ముందు దాసు అబద్ధం చెప్తున్నాడనుకున్న మమత ... అతని మాటలు పూర్తిగా నమ్మేసింది. దానికితోడు కల్పన, విశ్వం కలిసి నవ్విన నవ్వులు, వారి మాటలు, వీటన్నింటిని మించి, విశ్వం గదిలో అతని పుస్తకంలో దొరికిన కల్పన ఫోటో ఆమె నమ్మకాన్ని పటిష్టం చేశాయి.

"పరాయివాళ్ళ ముందు తను బైటపడకూడదు!" అన్న సంస్కారాన్ని తాత్కాలికంగా మర్చిపోయిన మమత దాసుని అడిగి ఇంకా చాలా విషయాలు తెలుసుకుంది.

(ఇంకా ఉంది)

టపాకాయల కోసం

—శ్రీదేవి



దాదాపు పదేళ్ళ క్రితం ...

"యశోదకృష్ణ" చిత్రంలో నేను నటిస్తున్న రోజులవి ... ఆ చిత్రం షూటింగ్ చాలావరకు మైసూర్‌లోనే జరిగింది. దీపావళి పండక్కి మద్రాసుకు తిరిగొచ్చే ముందు ఒక రోజు కాస్త తీరుబడి దొరికితే, మా చెల్లెలికి కొన్ని టపాకాయలు పట్టుకెళ్దామనిపించింది.

మేం బసచేసిన లాడ్జ్‌కి కొంత దూరంలో ఉంది పెద్ద మార్కెట్. అక్కడ అన్ని రకాల టపాకాయలు అమ్ముతారని తెలిసింది. ఈ విషయమే అమ్మతో చెప్పాను.

"అలాగే. కారు వచ్చాక మనిద్దరం వెళ్దాంలే", అంది అమ్మ.

"కారు ఎప్పుడొస్తుందో ఏమో. అంతవరకు నేనేం చేసేది? బోర్ కొడుతోందమ్మా." అన్నాను.

"ఐతే, కాస్సేపాగు. ఈ రెండు ఉత్తరాలు రాసేసి వస్తా."

"నువ్వా ఉత్తరాలు పూర్తిచేసేసరికి ఎంత సేపవుతుందో! మన పనిపిల్ల లక్ష్మిని తీసుకెళ్తాలేమ్మా. అరగంటలో వచ్చేస్తాగా?" అంటూ నా హేండ్ బాగ్‌లో ఒక వంద రూపాయల నోటు ఉంచుకున్నా.

"యాభై రూపాయలకు కొను టపాకాయలు. చాలు. మద్రాసులో కావలసినంత కొనుక్కోవచ్చు. మిగతా యాభై రూపాయలకు పళ్ళు, స్వీట్లు కొనుక్కురా."

"అలాగే."

"జాగ్రత్త! ఎందుకైనా మంచిది. నా బాగ్‌లోంచి కొంత చిల్లరకూడా తీసుకెళ్ళు. ఈ ఊళ్ళో చిల్లర దొరకటం చాలా కష్టం." అంది అమ్మ.

అమ్మ హేండ్ బాగ్‌లోంచి చేతికందిన చిల్లర తీసుకుని, లక్ష్మితో బయలుదేరాను.

మేం కాంపౌండ్ గేటు దాటేసరికి ఒక ఖాళీ టాక్సీ కనిపించింది ఇద్దరం అందులో కూర్చున్నాం పెద్ద మార్కెట్ దగ్గర టాక్సీ దిగగానే హేండ్ బాగ్‌లోంచి వంద రూపాయలు నోటు తీశాను.

దాన్ని చూడగానే "షెడ్‌లోంచి టాక్సీని ఇప్పుడే బయటకు తీసుకొస్తున్నానమ్మా. మీదే బోణి. వంద రూపాయల నోటుకి చిల్లర నా దగ్గరెక్కడుంటుంది?' గొణిగాడు డ్రయివర్.

అమ్మ బాగ్‌లోని చిల్లర తేవడం ఎంత మంచిదైంది! ఆ చిల్లరలోంచి నాలుగు రూపాయలు తీసి ఆ డ్రయివర్‌కి ఇచ్చాను

అమ్మ చెప్పింది నిజమే చిల్లర లేకపోతే చాలా ఇబ్బందిపడాల్సొస్తుంది.

ముందు ఆ వంద రూపాయల నోటు మార్చి, చిల్లర సంపాదించాలి.

ఒక మిఠాయి కొట్టు దగ్గరికి వెళ్ళి, వంద నోటుకి చిల్లర ఉందా అని అడిగాను

"నై," అన్నాడా టోపీవాలా

"పోనీ యాభై రూపాయలకు స్వీట్స్ కొంటాను చిల్లర ఇస్తావా?"

టోపీవాలా మౌనంగా గల్లాపెట్టె సొరుగు తెరిచి చూపిస్తూ, పెదవి విరిచాడు. అందులో నిజంగానే చిల్లరలేదు.

బలంగా నిశ్వాస వదిలి బయలుదేరా.

"మీకు తెల్వదు సిన్నమ్మగోరూ! సిల్లర ఇమ్మంటె ఎవ్వరూ ఇవ్వరు. ముందు కొట్టులో ఏదైనా కొనేసి, ఆనక వంద రూపాయల నోటివ్వాలి. అప్పుడు సచ్చినట్టు సిల్లర ఇస్తారు." అని సలహా ఇచ్చింది లక్ష్మి.

"ఐతే, నువ్వే మార్చు." అంటూ లక్ష్మికి వంద రూపాయల నోటిచ్చా.

లక్ష్మి ఇటు అటు చూసింది ఓ మూల పువ్వులమ్ముతున్న ముసలమ్మ దగ్గరికెళ్ళి, రెండు రూపాయలకు పువ్వులు కొని, ఆ నోటు ఇవ్వబోయింది.

"నా బంగారు తల్లే! ఈ బుట్టలో ఉన్న పువ్వులన్నీ అమ్మినా— పాతిక రూపాయలకన్నా ఎక్కువ రావే! నా దగ్గర నూరు రూపాయల నోటుకు చిల్లరెక్కడుంటుంది తల్లే!" అందా ముసలామె.

లక్ష్మి నా వంక దిగాలుగా చూసింది.

నేను లోలోన నవ్వుకుంటూ, బాగ్‌లోంచి రెండు రూపాయల చిల్లర తీసిచ్చా.

ఇంతవరకు అనవసరంగా చిల్లర ఆరు రూపాయల దాకా ఖర్చయింది. త్వరగా ఆ వంద రూపాయల నోటును మార్చుకపోతే ఇబ్బంది పడాల్సొస్తుంది. అందుచేత, లక్ష్మి దగ్గర నుంచి ఆ నోటు తీసుకుని, ఒక ఐస్‌క్రీమ్ కొట్టు దగ్గరికెళ్ళా. రెండు కోన్ ఐస్‌క్రీమ్‌లు కొని, ఒకటి లక్ష్మికిచ్చా. తీరా నేను బాగ్‌లోంచి వంద రూపాయల నోటును తీసేసరికి ఆ కొట్టతను, "మూడు రూపాయల సరుకులు కొని, వంద రూపాయల నోటు ఇస్తే ఎలాగమ్మా? ఇంకో ఇరవై రూపాయలకైనా కొనండి. చిల్లర ఇస్తా." అన్నాడు.

"అంత ఐస్‌క్రీమ్ మేమేం చేసుకునేది?" అన్నాను.

"మరయితే మూడు రూపాయలు చెల్లించండి." అన్నాడతను.

తప్పుతుందా" చెల్లించాను. మరి కొంత చిల్లర కరిగి పోయింది

ఆ కొట్టు పక్కనే టపాకాయల షాపు కనిపించే-సరికి నా గుండె కాస్త దిటవుపడింది. అతని దగ్గర చిల్లర ఉండకపోతుందా? పైగా, నేను కొనేది యాభై రూపాయలకు. చచ్చినట్లు చిల్లర ఇస్తాడు—అనుకుంటూ, యాభై రూపాయలకు కొన్నా. అతనికి వంద రూపాయల నోటును చూపించేసరికి అముదం తాగిన వాడిలా ముఖం పెట్టాడు. "ఇప్పుడే ఉన్న కాషంతా బ్యాంక్‌కి పంపించేశానమ్మా," అంటూ కొట్లోని కుర్రాణ్ని పిలిచి, ఆ వంద రూపాయల నోటుకి ఎక్కడైనా చిల్లర పట్టుకు రమ్మని పంపించాడు. ఆ కుర్రాడు ఇక్కడా అక్కడా తిరిగి, పది నిమిషాలయ్యాక తిరిగొచ్చాడు చిల్లర లేదంటూ.

"సరే. ఆ టపాకాయలనంతా పాక్ చేసి ఉంచండి. నేనీలోగా ఎక్కడైనా చిల్లర మార్చుకుని వచ్చి పట్టుకెళ్తాను," అంటూ లక్ష్మితో నడక సాగించాను.

కొంత దూరంలో ఓ పుస్తకాల కొట్టు కనిపిస్తే, కొన్ని కామిక్ బుక్స్ కొన్నాను. అతని దగ్గరా చిల్లర లేదు. అంతకు మునుపే ఎవరికో చిల్లరంతా ఇచ్చేశాడట. ఇంకేం చేయడం? బాగ్‌లోని చిల్లర తీసివ్వక తప్పలేదు.

మరో తొమ్మిది రూపాయలు అలా దండుగ అయింది. ఇక నా బాగ్‌లో చిల్లర కొద్దిగానే మిగిలింది.

ఇంతలో లక్ష్మి 'సిన్నమ్మగోరూ! మీరా కొట్టులో టపాకాయలను వంద రూపాయలకే కొనేయండి. చిల్లర కోసం ఈ అవస్థలు తప్పుతాయి,' అంది

అది మంచిదేననిపించింది. కాని, తీరా మేం వెనుతిరిగి ఆ టపాకాయల కొట్టు దగ్గరికి చేరుకునేసరికి అది కాస్తా మూసి ఉంది లంచ్ టయిమ్ కాబోలు.

బాగ్‌లో చూసుకుంటే చిల్లర ఎనభై పైసలే ఉంది! ఇక లాడ్జ్‌కి ఎలా చేరుకోవడం! నాకేం పాలుపోలేదు.

ఆ విషయమే చెప్పా లక్ష్మితో

"మీరేమనుకోనంటే ఓ మాట సెప్తానమ్మగోరూ. మనం బస్సులో యెల్లిపోదామా?" అంది లక్ష్మి.

"ఒకవేళ మనిద్దరికీ కలిసి బస్ చార్జీలు ఒక రూపాయి అయితేనో?" అన్నాను.

"గట్టి సిక్కొచ్చి పడిందమ్మా. ఆ బస్ కండక్టర్ దగ్గర కూడా వంద రూపాయల నోటుకు సిల్లర ఉండక పోవచ్చు!" అని లక్ష్మి దీనంగా అంటూండగా ఓ ఆటో రిక్షా వచ్చి మా ముందు ఆగింది.


"చూడయ్యా, నా దగ్గర వంద రూపాయల నోటుంది. చిల్లర లేదు. ఏ పెట్రోల్ బంక్ దగ్గరైనా నువ్వు ఆపితే, చిల్లర దొరుకుతుంది," అన్నాను.

"దొరక లేదనుకోండి?" అన్నాడతను క్వశ్చన్ మార్కు ముఖం పెట్టి.

ఐతే, మమ్మల్ని లాడ్జ్ దగ్గర దింపేయి. అక్కడ మా అమ్మ దగ్గర నుంచి చిల్లర తెస్తా.

'మీ అమ్మ ఉండరనుకొండి ఉన్నా— ఆమె దగ్గర చిల్లర ఉండదనుకోండి. అప్పుడేమంటారు? ఆ హోటల్ రిసెప్షన్‌లో చిల్లర తెస్తానంటారు. ఒకవేళ అక్కడ కూడా చిల్లర దొరకలేదనుకోండి. అప్పుడేం చేస్తారు? వస్తా!" అంటూ తుర్రున ఆటోను డ్రయివ్ చేసుకెళ్ళిపోయాడు.

ఏ ముహూర్తాన బయలుదేరానో నా కన్ని ముప్పతిప్పలు వచ్చి పడ్డాయని నన్ను నేను నిందించుకుంటూండగా కారులో మా అమ్మ వస్తూ కనిపించింది. నన్ను చూడగానే "హమ్మయ్య! ఇంత సేపటమ్మా? నువ్వేమై పోయావో అని గాభరాపడి, నిన్ను వెతుక్కుంటూ బయలు దేరాను. అంటూ


చెక్స్, స్ట్రయిప్స్
మరియు టెక్స్చర్స్‌లో
ప్రతి నెలా వందపైగా
కొత్త డిజైనులలో.
షర్టింగ్స్
ఎక్స్‌క్యూటివ్ కలెక్షన్ ద్వారా.
BD/137/TEL

యువచిత్ర నిర్మాతతో ఇష్టాగోష్ఠి

ఒకరు ఆ తరం ప్రముఖులు

మరొకరు యువతరం ప్రముఖులు

ఇద్దరి పేర్లలోనూ కృష్ణుడున్నాడు.

ఇద్దరి మాటలూ పెళుసుగా ఉంటాయి. ఐతే, వారి గళాలలో కటువులు పలకవు; కరుకుదనం గిరి దాటదు. అంచేతే, ఇతరులు నొచ్చుకోరు. పైగా మెచ్చుకుంటారు. ఎందుకంటె వాళ్ళ మనసులు వెన్న కంటె మెత్తనివి; వెన్నెల కంటె చల్లనివి. ఇద్దరూ ప్రతివారితో తర్కం పెట్టుకుంటారు. ఆ వాదనలోనే అందరినీ ఆకట్టుకుంటారు. వాళ్ళు సర్వజ్ఞులన్న విషయం వారితో బాగా పరిచయమున్న వారికే తెలుస్తుంది. దృఢ సంకల్పం, నిరాడంబరత్వం ఆ ఇద్దరి వ్యక్తిత్వాలు.

వారిలో ఒకరు కీ. శే. చక్రపాణి – ఆ తరం ప్రముఖులు. గురువు.

రెండవ వారు నిర్మాత మురారి– యువతరం ప్రముఖులు. శిష్యుడు.

కొన్ని ప్రశ్నలకు తన గురువుగారిలాగే మురారి ముక్కుసూటిగా ఎలా జవాబులిచ్చారంటె –

ప్రశ్న: గుడి, బడి, మడి లాంటి సినిమాలంటే ఇష్టపడతారా లేక తడి, పొడి, సుడి లాంటి సినిమాలంటే ఇష్టపడతారా?

జవాబు: గుడి, బడి, మడి ఇష్టపడతాను. కాని, ఒక్కొసారి వాటికి సుడి కూడా అవసరమని పిస్తుంది

ప్రశ్న: ఇరవై లక్షలు పోయినా– జాతీయ అవార్డులు వచ్చే పక్షంలో అవార్డుల కోసం సినిమాలు తీస్తారా, లేక డబ్బులొచ్చే కమర్షియల్ సినిమాలు తీస్తారా?


జవాబు: ఒక్క రూపాయి నష్టపోయే సినిమా ఏదీ తీయను. అలాగని అశ్లీలాన్ని ప్రోత్సహించను.

ప్రశ్న: ఐతే, మీ "అభిమన్యుడు"లో అశ్లీలం లేదంటారా?

జవాబు: కర్రే అనుకుంటే పామైంది!

ప్రశ్న: మరి, కమర్షియల్ పిక్చర్ లాంటిది తీయడం ఇష్టం లేనప్పుడు కమర్షియల్ హీరో బాలకృష్ణతో ఎందుకు కొత్త పిక్చర్ "సీతారామ కల్యాణం" తీస్తున్నట్లు?

జవాబు: అందుకు ఉదాహరణ వాళ్ళ నాన్నగారే. సూపర్ హిట్స్ అయిన ఆయన చిత్రాల్లో మీరన్న



"కమర్షియల్" చిత్రాలు అట్టే లేవు. తీసేదే డబ్బుల కోసం. అసలు కమర్షియల్ అంటే అర్థమేమిటో నాకు తెలీదు.

ప్రశ్న: మీరు అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేశారు. నిర్మాతగానూ ఎంతో అనుభవముంది. మీరే ఎందుకు ఓ చిత్రాన్ని డైరెక్ట్ చేయకూడదు?

జవాబు:నాకు చాలా విషయాలు కొద్ది కొద్దిగా తెలుసు. పూర్తిగా ఏ విషయమూ తెలీదు.

ప్రశ్న: అవునండీ, మీరెందుకు ఎక్కువగా పెద్ద డైరెక్టర్‌లతోనే చిత్రాలు తీస్తుంటారు?

జవాబు: వాళ్ళతో పాటు నేనూ పెరుగుదామని.

ప్రశ్న: మీరు నిర్మించిన "సీతామాలక్ష్మి, గోరింటాకు" చిత్రాలు 125 రోజులకు పైగా ఆడాయి. "త్రిశూలం" ఒక్క విశాఖపట్నంలోనే 200 రోజులకు పైగా ఆడింది. కాని, "అభిమన్యుడు" దెబ్బ తింది. కారణం?

జవాబు: "సీతామాలక్ష్మి" విశ్వనాథ్‌గారి చిత్రం. "గోరింటాకు" దాసరిగారి చిత్రం. "త్రిశూలం" రాఘవేంద్రరావుగారి చిత్రం. "అభిమన్యుడు" నా చిత్రం.

ప్రశ్న: మీరు చిత్ర నిర్మాణానికి ఉపక్రమించే ముందు దేనిని దృష్టిలో ఉంచుకుంటారు? కథా? దర్శకుడా? లేక హీరో....?

జవాబు: కథ, సంగీతం సినిమాకు హీరో హీరోయిన్‌ల లాంటివి. మిగతావన్నీ వాటికి చేసే అలంకారాలే. కాని, ఈనాడు దర్శకుని అభిరుచిని, హీరో ఇమేజ్‌ని దృష్టిలో ఉంచుకుని కథను తయారు చేసుకోవాల్సొస్తుంది.

ప్రశ్న: నేటి సినిమా జర్నలిజంపై మీ అభిప్రాయం?

జవాబు: తులసివనంలో గంజాయి మొక్కలా అక్కడక్కడ ఒకటి రెండు పత్రికలు తప్ప తెలుగు సినిమా పత్రికా రంగం నిర్మాణాత్మకంగా లేకపోయినా– అఖిల భారత స్థాయిలో ప్రతిష్టాత్మకంగా ఉన్నాయి.

ప్రశ్న: నిర్మాణాత్మకంగా అంటే?

జవాబు: ప్రకటనల మీద ఆధారపడే ఈ పత్రికలు సినిమాలలోని చెడును చెప్పవు మంచి తప్ప. అందుకని నేను తప్పు పట్టను.

ప్రశ్న: ఇదివరకు విజయా, ఎన్.ఎ.టి., అన్నపూర్ణ లాంటి సంస్థలు నిర్మించిన చిత్రాలలో సంగీతం ప్రత్యేక ఆకర్షణగా ఉండేది. ఈ విషయమై ఇటీవల కొందరు దర్శకుల చిత్రాల గురించే చెప్పుకుంటున్నారు. సంస్థగా పేర్కొనవలసి వస్తే, మీ యువ చిత్ర ఒక్కటే స్ఫురిస్తుందంటారు చాలా మంది. అంత ఆకర్షణీయంగా మీ చిత్రాలలో సంగీతం ఉండడానికి కారణమేమిటంటారు?

జవాబు: కె. వి. మహాదేవన్.

ప్రశ్న: మీరు అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసే రోజుల్లో స్క్రిప్ట్ మీద కొన్ని నెలల తరబడి చర్చించి, పూర్తి స్క్రిప్ట్ తయారవనిదే షూటింగ్ మొదలెట్టేవారు కాదు. ఇప్పుడంతా "స్పీడ్" యుగం కదా? ఇప్పటి పరిస్థితులలో మీరు రాజీపడుతున్నారా?

జవాబు: ఇంతవరకు లేదు.

ప్రశ్న: చివరి ప్రశ్న.... నాగిరెడ్డి గారిలా వెలిగి పోవాలనుందా? చక్రపాణి గారిలా మిగిలి పోవాలనుందా?

ఈ ప్రశ్నకు జవాబుగా కె. మురారి గంభీరంగా చక్రపాణిగారి లాగే మందహాసం చేశారు. అంత గంభీరంగానే ఆయన కూర్చున్న రివాల్వింగ్ ఛేర్ పై భాగాన ఒక గంధపు మాల ఇటు అటు ఊగింది.

తల పైకెత్తాను.

గోడకు అమర్చబడి ఉన్న స్వర్గీయ చక్రపాణిగారి పెద్ద ఫోటోకు వేసి ఉన్న గంధపు మాల అది!

–(జి. వి. జి.)

కారు తలుపు తీసింది.

అక్క, నేనూ కూర్చున్నాం.

కారు కదిలింది.

"ఏమేం కొన్నారేమిటి? టపాకాయల పేకెట్ ఏదీ?" అమ్మ అడిగింది.

... వంద రూపాయల నోటు మార్చడానికి వచ్చ

టపాకాయల కోసం

అవన్నలన్నీ చెప్పాను.

"ఐతే నా హేండ్‌బాగ్‌లో మిగిల్చిన చిల్లరనంతా అలా తగలేశావన్న మాట. పోతే పోయింది లేమ్మా. మద్రాసులో టోకిడంత కొనుక్కుందాంలే!" అంది అమ్మ.

ఇటీవల ఒక హిందీ పిక్చర్ షూటింగ్‌కు మైసూరు వెళ్ళినప్పుడు కారులో ఆ పెద్ద మార్కెట్ ముందుగా పోతున్నప్పుడు నాకీ విషయాలన్నీ గుర్తొచ్చి, నాలో నేను నవ్వుకున్నాను.

–(జి. వి. జి.)

బాలకృష్ణ, రాఘవేంద్రరావు కాంబినేషన్‌లో షూటింగ్ పూర్తయిన "పట్టాభిషేకం"

కవిలాగ ఊహించి, చిత్రకారునిలాగ దృశ్యాన్ని రూపొందించి సాంకేతిక సమగ్రతను సాధించగల్గిన మేధావి కె. రాఘవేంద్రరావు. ఈయనా డ్రీమ్‌బాయ్ బాలకృష్ణ కాంబినేషన్‌లో రామకృష్ణా సినీ స్టూడియోస్ నిర్మించే "పట్టాభిషేకం" చిత్రం గొప్ప సంచలనాన్ని సృష్టించి తీరుతుంది. "ఇది టీనేజ్ లవ్ స్టోరి. ప్రేమకు పట్టాభిషేకం అక్టోబర్ 1 నుంచి 10 వరకు జరిగిన షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తయింది" అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో నందమూరి హరికృష్ణ నిర్మించే పై చిత్రంలో బాలకృష్ణ, శరత్‌బాబు, శారద, రావుగోపాలరావు, రాజీవర్మ, చిట్టిబాబు, పి. జె. శర్మ, సూర్యకాంతం, కల్పనారాయ్ ప్రధాన పాత్రధారులు. పరుచూరి సోదరుల రచన, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. ప్రకాష్ ఛాయ; భాస్కరరాజు శిల్పం, సలీం నృత్యాలు, విజయన్ సాహసాలు, సత్యం ప్రొడక్షన్, వి. ఎస్. రెడ్డి సహ దర్శకత్వం, వేమూరి రవీంద్రబాబు కూర్పుతో నందమూరి జయకృష్ణ సమర్పిస్తున్నారీ చిత్రాన్ని. ఈ చిత్రంలోని "రుక్మిణీ కల్యాణం" అంతర్నాటకంలో కృష్ణుడుగా బాలకృష్ణ అత్యద్భుతంగా నటించారట.

సినిమా

విశేషాలు

—జి.వి.జి.

చిత్రీకరణ ముగిసిన "అనాదిగా ఆడది"

"అణుయుగంలో అడుగెట్టినా రాతియుగం నాటి రీతులను విడనాడడు మానవుడు. అనాదిగా ఆడదాన్ని పీడిస్తున్న పిశాచి వరకట్నం. ఈ పిశాచి భయంకర రూపాన్ని మనం తరచు దిన పత్రికలలో చూస్తూనే ఉన్నాం. తరాలు మారినా, ప్రభుత్వాలు మారినా, చట్టాలు ఎన్ని చేసినా ఈ భారతావనిలో ఆడది వరకట్న సమస్య అనే సుడిగుండంలో నరకయాతన అనుభవిస్తూనే ఉంది. ఈ తీరని, మారని వికృతమైన సమస్యకు అందమైన రూపాన్నిచ్చి, పరిష్కార మార్గాన్ని కూడా చూపుతుంది మా చిత్రం," అన్నారు రాంప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత ఎన్. రామలింగేశ్వరరావు. షూటింగ్ ముగిసిన ఈ సామాజిక ప్రయోజనాత్మక చిత్రంలో భానుప్రియ, రాజేంద్ర ప్రసాద్, అశ్వని, గొల్లపూడి; నూతన్ ప్రసాద్, కనకాల దేవదాస్, చిట్టిబాబు, ప్రహ్లాదరాజా, జయ విజయ, బేబీ సీత పాత్రధారులు. పూసల మాటలు, సత్యం సంగీతం, శరత్ ఛాయ, రామచంద్ర సింగ్ శిల్పం, నాగేశ్వరరావు—సత్యం కూర్పు, నాగేశ్వరరావు సహకార దర్శకత్వం, బి. బులి సుబ్బారావు నిర్వహణతో నందిగం దేవీ ప్రసాద్ సమర్పించే ఈ చిత్రానికి అనిల్‌కుమార్ డైరెక్టరు.



"అనదిగా ఆడది" లో భానుప్రియ.

సుహాసిని నాయికగా క్రాంతికుమార్ దర్శకత్వంలో జయకృష్ణ నిర్మించే "స్రవంతి"


విజయదశమినాడు మద్రాసులో షూటింగ్ ప్రారంభించి నవంబర్ నెలాఖరుకు ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తి చేస్తాం సుహాసినిది డైనమిక్ రోల్, అన్నారు జయకృష్ణ ఈయన ముద్దు ఆర్ట్స్ మూవీస్ పతాకంలో నిర్మిస్తున్న స్రవంతి చిత్రానికి క్రాంతికుమార్ కథ స్క్రీన్‌ప్లే సమకూర్చి దర్శకత్వం వహించడం మరో విశేషం సుహాసిని, శరత్‌బాబు మోహన్, గుమ్మడి, శుభలేఖ సుధాకర్ పి ఎల్ నారాయణ అంజలీ దేవి నిర్మల, అనూరాధ వగైరా తారాగణం గణేష్‌పాత్రో మాటలు వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం హరి అనుమోలు ఛాయ, రామచంద్రసింగ్ శిల్పం, శివశంకర్ నృత్యాలు కృష్ణంరాజు కూర్పు రామారావు ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు

కృష్ణ ద్విపాత్రాభినయంతో షూటింగ్ ముగిసిన "మహా మనిషి"

నిజ జీవితంలో కృష్ణగారి వ్యక్తిత్వానికి మా చిత్రంలో ఆయన ధరిస్తున్న పాత్ర వ్యక్తిత్వానికీ సరిపోయే విధంగా ఉంది గనుక ఈ టైటిల్‌ని నిర్ణయించాం,' అన్నారు పద్మావతీ ఫిలిమ్స్ అధినేత యు సూర్యనారాయణబాబు ఈయన నిర్మించే మహామనిషి చిత్రంలో జె ఎ రాఘవులు స్వర కల్పనలో ఆత్రేయ, సి నారాయణరెడ్డి రాసిన ఆరు పాటలు వినసొంపుగా, వాటి చిత్రీకరణ కనుల విందుగా ఉన్నాయి కృష్ణ, జయప్రద, రాధ జగ్గయ్య, ప్రభాకరరెడ్డి గిరిబాబు, విజయచందర్, వేలు, సుధాకర్, ప్రసాద్‌బాబు, సంయుక్త, జ్యోతిలక్ష్మి నటించారు త్రిపురనేని మహారధి కథ, మాటలు రాశారు పుష్పాల గోపీకృష్ణ ఛాయ, కోదండం శిల్పం, శీను నృత్యాలు, రాజు సాహసాలు, గంగాధర్ సహకార దర్శకత్వం, కోటగిరి గోపాలరావు కూర్పుతో ఎం బాలయ్య స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు

కృష్ణ హీరోగా ప్రభాకర రెడ్డి డైరెక్షన్‌లో ఎస్. ఆర్. ఫిలిమ్స్ తాజా చిత్రం

ప్రభాకర రెడ్డి చక్కని ఆర్టిస్టు, రైటరేకాక నాకు సన్మిత్రులు ఆయన వినిపించిన కథ హిట్ చిత్రం అయితీరుతుందన్న నమ్మకం నాకు కలిగించింది ఈ చిత్రంలో ఆయన ఎక్సలెంట్ డైరెక్టర్‌గానూ స్మరపడతారు, అన్నారు కృష్ణ ఈయన సరసన భానుప్రియ తొలిసారిగా నాయికగా నటించే చిత్రాన్ని పోరాటం నిర్మాత ఎస్ రామచంద్రరావు ఎస్ ఆర్ ఫిలిమ్స్ పతాకంలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు ఎన్ వెంకటేశ్వర రావు నిర్మాణ సారధి అక్టోబర్‌లో సాంగ్స్ రికార్డ్ చేస్తాం డిసెంబర్, జనవరి, ఫిబ్రవరిలో ప్రతి నెలా మొదటి తేదీనుంచి నెలాఖరు వరకు జరిగే మూడు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది, అన్నారు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే డాక్టర్ ఎం. ప్రభాకర రెడ్డి.



"పట్టాభిషేకం"లో బాలకృష్ణ, విజయశాంతి



ప్రేలని ఆటం బాంబ్!

నాకు చిన్నప్పట్నుంచి ఔట్స్ అన్నా ఆటం బాంబ్ క్రాకర్స్ అన్నా మహా భయం సుమండీ' ఎలాగైనా నాకా భయాన్ని పోగొట్టాలని మా అక్కయ్య సౌందర్య, తమ్ముడు రాజబాబు తాపత్రయం అందుకు ఎంతో కాలంగా ప్రయత్నిస్తున్నారు కూడానూ

క్రితం సాయంత్రం మరీనూ నా వంక క్రీగంట చూసి నవ్వుకుంటూ వాళ్ళిద్దరూ ఏదో గుసగుసలాడుకోవడం గమనిస్తూనే ఉన్నాను

ఆ మర్నాడే దీపావళి వేకువ ఝామునే లేచి అభ్యంగన స్నానంచేసి, కొత్త బట్టలతో ముస్తాబై వచ్చి వాలు కుర్చీలో కూర్చున్నాను ఏదో దీపావళి విశేష సంచిక తిరగేస్తూ

వెనుక ఏదో చప్పుడైంది మా తమ్ముడు మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ వస్తున్నాడు

తలుపు దగ్గరే మా అక్కయ్య చెవుల కడ్డుగా చేతులుంచుకుని భయం భయంగా చూస్తూ నిలుచొనుండడం నిలువుటద్దం ద్వారా గమనిస్తూనే వున్నాను

సర్రుమని అగ్గిపుల్ల వెలిగించిన చప్పుడు

చివాలున తమ్ముడు ఆ గదిలోంచి తుర్రుమన్నాడు

నేనేం పట్టించుకోకుండా తాపీగా పత్రిక పేజీలు తిరగేస్తున్నా

కొన్నిపయాక అక్కయ్య, తమ్ముడు ఆ గదిలోకి వచ్చారు వాలుకుర్చీ కింద చూశారు

ఏమిట్రా" అంటూ నేను నవ్వుతూ లేచి నిలుచున్నా

అబ్బే! ఏమిటీ లేదక్కయ్యా" అన్నాడు తమ్ముడు తడబడుతూ

ఏమిటి లేకపోవడమేమిటీ నీ ముఖం, అంటూ కుర్చీ కింద వాడు ఉంచిన ఓ పేకెట్‌ను అందుకుని, విప్పాను

అందులో సుద్దముక్కలుండడం చూసి వాళ్ళిద్దరూ చకితులయ్యారు

నాకు క్రేకర్స్ భయం పోగొట్టడానికి మీరేం ప్లాన్ చేశారో నా కర్థమైంది నే కూర్చున్న ఈ కుర్చీ కింద నాకు తెలీకుండా అమాంతంగా ఆటంబాంబుల పేకెట్‌ను పేల్చేయాలనుకున్నారు కదూ? నేనంతా గమనిస్తూనే ఉన్నా మీరు నా కోసం అట్టే పెట్టిన ఈ పేకెట్‌లోని ఆటంబాంబులన్నీ తీసేసి, వాటి స్థానంలో సుద్దముక్కలుంచి యధాప్రకారం పాక్‌చేసి ఉంచేశా మీరేమో ఆ ఆటంబాంబులు అలాగే ఉన్నాయేమోననుకున్నారు అందుకే తుస్సుమని కూడా అనలేదు మీరు నన్ను బెదరగొట్టాలనుకున్నారు నేనే మిమ్మల్ని అదరగొట్టేశాను , అన్నాను నవ్వుతూ

మా అక్కయ్య, తమ్ముడు పేలని చిచ్చుబుడ్డిలా చప్పబడిపోయారు

—జయప్రద

సినిమా

బాలకృష్ణ, జంధ్యాల కాంబినేషన్‌లో మురారి చిత్రం "సీతారామ కల్యాణం"

వినూత్న బావాలతో సమస్యాత్మక చిత్రాలను నిర్మించి విజయవంతం చేయగలిగిన ప్రతిభాశాలి, ప్రగతిశీలి క మురారి హాస్యరసం కేవలం జనాన్ని నవ్వించటానికి కవ్వించటానికి, నాలుగు డబ్బులు రాబట్టుకోడానికి కాదని, దానికొక ప్రయోజనం ఉందని, సమకాలీన జీవితంలో కుళ్ళును రసవత్తరంగా చెప్పటానికి హాస్య రసాన్ని ప్రయోగించిన ప్రయోక్త జంధ్యాల కనిపిస్తే చాలు థియేటర్‌లో కరఘోష ప్రతిధ్వనించేలా చేసే డ్రీమ్‌బాయ్ బాలకృష్ణ ఈ ముగ్గురి సమ్మేళనంతో యువ చిత్ర ఫిబ్రవరి కానుకగా అందించే సీతారామ కల్యాణం రాతి గుండెల మనసులను జయించిన

ఏడాది తర్వాత మళ్ళీ వచ్చింది దీపావళి!

ఎందరి హృదయాలలో ఆనందం నింపింది దీపావళి!

వేకువ ఝామునుంచి రాత్రి వరకు ఎంత సందడి!

ఎన్నో దీపావళిలు వస్తుంటాయి వెళ్తుంటాయి ప్రతి దీపావళి రోజును హాయిగా గడిపేస్తుంటాం

సాయంకాలం నుంచి రంగు రంగుల కాంతులతో ఊరినంతా జిగేల్‌మనిపించిన దీపావళి వెలుగులు క్రమక్రమంగా సమసి పోతున్నాయి

అక్కడక్కడ ఒకటి రెండు పేలని టపాసులు అలస్యంగా పేలుతున్నాయి మొత్తంమీద వాటి హోరు అంతకంతకు తగ్గుతోంది

బాల్కనీలో కొచ్చి నిలుచున్నాను

దూరంగా ఓ తారాజువ్వ రివ్వున పైకి చూసుకు వెళ్ళి టుప్‌మంది

మళ్ళీ వచ్చే దీపావళి..!



ఇక కొన్ని నిమిషాల్లోనే ఊరు సద్దుమణిగి పోతుంది .

అమావాస్యనాటి కారుచీకట్లను పారద్రోలే మతాబులు కాకరపువ్వొత్తులు అయిపోయి నందుకు కాబోసు ఎక్కడో ఓ కుర్రాడు ఏడ్చి ఏడ్చి అలసిపోయి తల్లి ఒడిలో మేను వాల్చి నట్లున్నాడు

ఆకాశం వైపు మెరిసే నక్షత్రాల వైపు చూస్తుంటే దీపావళి ఇప్పుడే అయిపోయిందా అనిపించింది

ఇట్టే వచ్చి అట్టే వెళ్ళిపోయే సరదా పండుగ దీపావళి

దానికోసం ఎంతకాలంగా ఎదురు చూస్తుంటామో!

బడా బిక్కి, చిన్నా పెద్దా వయస్సుతో నిమిత్తం లేకుండా సందడిగా గడిచిపోతుంది దీపావళి!

మళ్ళీ అంతటి సందడి కావాలంటే - ఏడాది ఆగవలసిందే

అబ్బ . ఏడాది అంటే, 12 నెలలు 52 వారాలు 365 రోజులు

బాల్కనీలో బెలూన్‌ల మధ్య ఉంచిన ప్రమిదెలో జ్యోతి కొడికడుతూంటే నూనె పోశాను

మళ్ళీ వస్తుంది దీపావళి!

–జయసుధ

తీపి గుండెల లేత కథ రాజా (బాలకృష్ణ) శాంత స్వభావం గల వాడైనా– ఎవరైనా రెచ్చగొడితే మాత్రం పులిలా రెచ్చిపోయి ఎవరి అంతైనా చూసే తత్వం అతనికి లక్ష్మి (రజని)తో పెళ్ళి చేయాలని రెండు కుటుంబాల పెద్దలూ అనుకుంటారు ఆ కుటుంబాల మధ్య కలహాలు పెంచి, అగాధం సృష్టించిన పాత్రలో గొల్లపూడి. ఆయన చేసే దురాగతాలను అమాయకంగా బయట పెట్టే పాత్రలో రమాప్రభ, బాలకృష్ణ మిత్రుడుగా– అరుణ ప్రియుడుగా రాజేష్ బాలకృష్ణ అన్నయ్యగా జివా అతని భార్యగా సంగీత కుటుంబ పెద్దగా స రామమోహనరావు. శుభలేఖ సుధాకర్ ప్రేయసిగా చంద్రిక,గొల్లపూడి సంతానంగా ముచ్చెర్ల అరుణ– గిరీష్ పోలీస్ ఆఫీసర్‌గా శ్రీధర్ రెండు కీలకమైన పాత్రలలో జగ్గయ్య , రామకృష్ణ తమ తమ పాత్రలకు ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నారు కె వి

సినిమా

మహదేవన్ సంగీతం సమకూర్చిన 552వ చిత్రమిది నందమూరి మోహన కృష్ణ ఛాయ హరి శిల్పం, యు వి పాణి సహదర్శకత్వం, తార నృత్యాలు, ఇ వి సత్యనారాయణ సహకార దర్శకత్వం , రాజు సాహసాలు నాగబాబు కూర్పు తెరవెనుక హంగులు అక్టోబర్ 14 నుండి నవంబర్ 10 వరకు రాజమండ్రి ప్రాంతాలలో జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది. అన్నారు ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని సమర్పించే కె నరసింహం నాయుడు

బి. సి. ఫిలిమ్స్ "మంగమ్మ శపథం"

విజయదశమి నాడు సాంగ్‌రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం నవంబర్ 20న షూటింగ్ ప్రారంభోత్సవం అన్నారు గతంలో జి ఎ ఆర్ ప్రొడక్షన్స్‌లో నిర్వాహకుడుగా ఉన్న బండారు భాస్కర రాజా ఈయన బి స ఫిలిమ్స్ పతాకంలో నిర్మించే మంగమ్మ శపథం చిత్రరిలో మురళి మోహన్ జయసుధ నాయకా నాయికలు రాజాచంద్ర దర్శకుడు బి సుబ్బారావు, ఎం సుబ్బారావు సహ నిర్మాతలు ఎం అప్పారావు నిర్వాహకుడు

శ్రీమతిగారు"లో

చిన్న చిట్కా

ఆఫీసు గదిలో మోచేతుల్లో తల దాచుకుని కూర్చొనున్న చంద్రు (మురళీ మోహన్)ను చూసి భద్రం (రాళ్ళపల్లి) సార్ ఏం, సార్ అలా దిగులుగా కూర్చున్నారు? అని అడిగాడు

దిగులా? అబ్బే– ఏం లేదే! అని సంబాళించు కున్నాడు చంద్రు



"కాష్మోరా"లో భానుప్రియ

"ఊరుకోండి, సార్! కొత్త పెళ్ళి కొడుకు మొహం కరెంట్ దీపంలా కళకళలాడి పోద్ది. మీరేంటో ఆరిపోతున్న కొవ్వొత్తిలా- కొంపలన్నీ మునిగి

సినిమా

పోయినట్టు కూర్చున్నారు. సార్! ఏం బాధ నా. కర్మమయింది, సార్! అవు తన్నేసింది కదూ?"

ఛీ వెధవా! ఏమిటా మాటలు?"

క్షమించండి, సార్! అలవాటులో పొరపాటు అయిపోయింది అదే అమ్మగారు మిమ్మల్ని దగ్గరికి రానివ్వటం లేదుకదూ? సిగ్గు పడకండి, సార్

ఇలాంటి విషయాలు ఎవరో ఒకరితో చెప్పకుంటే గాని పరిష్కారం కావు ముగ్గురు పెళ్ళాలకి మొగుడ్ని ఆ విషయంలో నాకు బోలెడంత ఎక్స్‌పీరియెన్స్, సార్! ఆడవాళ్ళకు నిగ్గక్కువ వాళ్ళకు చీరలు కొనిపెట్టి, నగలు కొనిపెట్టి, సినిమాలు చూపెట్టి, ఐస్ చేసెయ్యాలి సార్!"

అవన్నీ ఎప్పుడో అయిపోయాయిరా నేనెంత దగ్గర కావాలనుకుంటే, తనంత దూరంగా వెళ్ళి పోతుంది."

"ఓహో! అయితే, ఒక పని చేయండి, సార్! మీరూ దూరం కాండి ఆవిడ ఛీ అన్నదనుకోండి మీరు ఛీ - ఛీ అనండి ఆవిడ పో అన్నదనుకోండి మీరు పో పో అనండి అలా అని చెప్పి, మూతి బిగిచ్చుక్కూర్చోండి. ఆవిడే టక్కున దగ్గర కొస్తుంది."

ఈ సలహా బాగానే ఉన్నట్టు తోచింది చంద్రుకి

మురళీమోహన్ సమర్పించే జయభేరి ఆర్ట్స్ ప్రొడక్షన్స్ శ్రీమతిగారు చిత్రం నవంబర్ మొదటి వారంలో విడుదలవుతుంది రాజాచంద్ర దర్శకత్వంలో మాగంటి వెంకటేశ్వరరావు నిర్మించిన ఈ విశిష్టమైన చిత్రానికి కిశోర్ నిర్మాణ సారథి

డాక్టర్‌గారూ, ప్రథమ చికిత్సా పరికరాలతో వచ్చి మా ఇంట్లో ఓ గంటసేపు వుంటారా– నేను నాలుగు టపాకాయలు కాలుద్దామను కుంటున్నాను!




"శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం" ప్రొగ్రెస్

శ్రీ సారథి స్టుడియోస్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో సెప్టెంబర్ 19 నుంచి 15 రోజుల పాటు షూటింగ్ జరిపాం ఆ తర్వాత మంచిరేవుల గ్రామంలో మొత్తం షూటింగ్ 15 రోజులలో పూర్తయి పోతుంది అసలు చిత్ర నిర్మాణానికి గత ఒకటిన్నర సంవత్సరాలుగా దాదాపు లక్ష రూపాయల వ్యయంతో ఏర్పాట్లు జరిగాయి ఈ చిత్ర నిర్మాణంలో పాల్గొనే వారిలో ఎక్కువ మంది ఎం సాయిబాబా భక్తులవడం మరో విశేషం అన్నారు గోగినేని ప్రసాద్ ఈయన సాయిచక్ర ప్రొడక్షన్ పతాకంపై నిర్మించే పై మహనీయుని చిత్రంలో విజయచందర్ జె వి సోమయాజులు కాంతారావు వీరభద్రరావు త్యాగరాజు, రాజా, అంజలి, నిర్మల, రమాప్రభ కాంచన ఒక విశిష్టమైన పాత్రలో చంద్రమోహన్ పాల్గొంటున్నారు మాటలను మధుబాబు పాటలను ఇళయ రాజా స్వరకల్పనలో ఆచార్య ఆత్రేయ విద్వాన్ కోట సత్య రంగయ్య శాస్త్రి రాశారు జయరాం ఛాయ బి ఎన్ కృష్ణ శిల్పం అరవింద్ శర్మ తాంత్రిక ఛాయాగ్రహణం కె బాబూరావు నిర్వహణ నాయని మహేశ్వరరావు కూర్పుతో శ్రీ వాసు దర్శకుడు

కోదండరామిరెడ్డి దర్శకత్వంలో కమలహాసన్, శ్రీదేవి నటించే "ఒక రాధ; ఇద్దరు కృష్ణులు"

పాఠకులను విశేషంగా ఆకట్టుకున్న యండమూరి వీరేంద్రనాథ్ సీరియల్ నవల అక్టోబర్ 1 నుంచి 10 వరకు మొదట షెడ్యూలును పూర్తి చేశాం అన్నారు ఎ కోదండరామిరెడ్డి ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించి శ్రీ





"షిర్డి సాయిబాబా" మహాత్మ్యంలో విజయచందర్

సారసా మూవీస్ ఒక రాధ ఇద్దరు కృష్ణులు చిత్రంలో కమలహాసన్ శ్రీదేవి సత్యనారాయణ రావు గోపాలరావు, రంగనాథ్ నూతన్ ప్రసాద్ రమణామూర్తి, రాజేంద్ర ప్రసాద్ అన్నపూర్ణ నిర్మల తదితరా నటవర్గం సత్యానంద్ ఇళయరాజా లోకసింగ్ శ్రీనివాసరాజు శరత్ వి వెంకటరత్నం ప్రభృత సాంకేతిక వర్గం

షూటింగ్ పూర్తి కావస్తున్న "లేడీ జేమ్స్‌బాండ్"

ఈ ఎక్సర్ కొసం స్పెషల్‌గా కొన్ని ఎలెక్ట్రానిక్స్ ఐటమ్స్ తయారు చెయించాం అక్టోబర్ కల్లా షూటింగ్ పూర్తవుతుంది. అన్నారు ఎస్ వి సుబ్బరాజు ఈయన కథ, సమర్పణలో వి ఎస్ రంగనాథవర్మ నిర్మిస్తున్న శ్రీ వాణి ఎన ఆర్ట్స్ వారి లేడీ జేమ్స్‌బాండ్ లో నృత నాయిక కవిల్‌దేవ్, నాగేంద్ర, సద్వార్థ రాజ శేఖర రెడ్డి ఆదిగా గల వారు పాల్గొంటున్నారు కొంపెల్ల విశ్వం మాటలు అప్పలాచార్య పాటలు రాజ్– కోటి సంగీతం రాజు ఛాయ, కళాదర్ శిల్పం కె వెంకటేశ్ – ప్రత్తిపాటి శ్రీరామమూర్తి సహకార దర్శకత్వం, ఎన్ బంగార్రాజు నిర్వహణతో పి చంద్రశేఖర రెడ్డి స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు



కె. ఎస్. రాజమండ్రి

★ వంటల తయారీలో వెనిగర్ వాడాలంటూ వుంటారు. అదేమిటి? పొడిగా వుంటుందా? ద్రవమా?

● ద్రవమే. చింతపండుకు బదులు వాడవచ్చు. పదార్థాలు త్వరగా చెడిపోవు. ఇది వెల తక్కువే.

వెంకట్. ఉరవకొండ

★ రాధాకృష్ణుల ప్రేమ గొప్పదా? సీతారాముల ప్రేమ గొప్పదా?

● రెండూ – దేనికదే సాటి!

డి. ఆర్. బళ్ళారి

★ పెళ్ళి అందరూ చేసుకుతీరాలా?

● అక్కర్లేదు. ఇష్టం వుంటేనే చేసుకోవచ్చు.

★ అంత డబ్బు పెట్టి చదివిన చదువుకు ఉద్యోగాలు లేవు పొమ్మంటూ వుంటే – అలాంటి వెధవ చదువుల్ని మిగతా వాళ్ళు ఎందుకు చదవాలి?

● ఎవరి అనుభవం వారిది కదా. ఒకవేళ చదువు వచ్చని – చదువుకున్న వాడే అంటే –'మేమూ తనలా చదువుకున్న వాళ్ళమైపోతామని ఏడుపు' అంటారు.

జి. కె. ఆర్. కాకినాడ

★ ఎవరికి వారు స్వంతంగా చదువుకుంటే?

● బాగానే వుంటుంది – పుట్టు గురువు అయితేనే పుట్టు స్టూడెంటు కాగలడు!

ఎస్. వి. వడ్లమూడి

★ నా అభిమాని చిరంజీవి. నా ఫ్రెండు అభిమాని విజయశాంతి పై మీ అభిప్రాయం?

● నేను ఇద్దరి సినిమాలూ యింకా చూడలేదు! అంత అభిప్రాయం ఏర్పరచుకోడానికి.

పి. వి. ఎస్. ఆముదాలవలస

★ ఈ లోకంలో పరస్త్రీని గౌరవించుట ఎప్పుడు నేర్చుకుంటారు?

● లాభం లేదు. లోకం మార్చాలి!

వి. వి. ఆర్. భువనేశ్వర్

★ నాకు అన్యాయం చేసిన అమ్మాయిని గురించి మీకు తెలియచేస్తే మీరూ చెంపపెట్టు పెడుతున్నారంటే అన్యాయం అంది –

● మగవాడివి. ఒకమ్మాయి అన్యాయం చేస్తే పది మందిని నువ్వు తిరిగి అన్యాయం చెయ్యగలవు! మీకెందుకు బెంగ? ఆడపిల్లకది జరిగితే బాధగాని.

కమల, నీరజ–?

★ సినిమాలలో చేరే వారికి మీరిచ్చే సలహా.

● మన సలహాలు వాళ్ళకు అనవసరం.

★ సినిమాలలో చేరే వాళ్ళు శీలాన్ని కోల్పోతారంటారు.

● అవ్వదారుల ప్రవేశించాలనుకునే, వారి విషయంలో – ఏమో గాని అదో రూలు కాదు!

(ఊరు పేరు ఏది? పూర్తి చిరునామా ఊరి పేరు లేని ఉత్తరాలకు విలువేమిటి?)

భరణి. భువనేశ్వర్

★ తల్లితండ్రులను ధిక్కరించి కఠినమైన మాటలతో బాధిస్తూ వాళ్ళని తమ కుటుంబంలోని వ్యక్తులుగా కలుపుకోలేక వేరుగా చూస్తూ బాధించే వారిని, తల్లితండ్రులని అభిమానించే వారిని పాతకాలపు మనుషులని చిన్నబుచ్చేవారిని...

● అమెరికా లాంటి సంపన్న దేశాలకి తోలేయడమే! తల్లితండ్రుల మీద విలువ లేనివాళ్ళు –యీ సమాజంలో దేనిమీదా శాశ్వతమైన విలువలు పెంచుకోలేరు. తరాల భేదాలుంటాయి. చిన్నవారికి పెద్దవారు ఛాందసులుగా కనబడవచ్చు. కాని ఓర్పు చూపెట్టడం అలవాటు చేసుకుంటే యింత బాధగా ఈ సమస్య తయారవదు. మన పిల్లలు మననెలా చూడాలని కోరుకుంటామో మన పెద్దలని మన మిలాగే చూడాలన్న చిన్న సత్యం –సర్వవేళలా జ్ఞాపకం వుంచుకుంటే –అటు వారి ప్రవర్తన యిటు వీరి ప్రవర్తనా హద్దులో వుంటుందని నా భావన.

ఎమ్. కె. ఆర్. న్యూఢిల్లీ

★ సంతోషమే సగం బలం అన్నారు. నిజమా?

● నిజం! సంతోషం అంటే ఏమిటి? మన చేతిలో లేని పరిణామాలకి తలవగ్గడమే కదా!

పి. ఎల్. ఖర్గపూరు

★ ఈమధ్య విజయవాడ వెళ్ళినప్పుడు మీ ఫోటో చూశాను. మైగాడ్ ఒణికి పోయాను. చాలా అసహ్యంగా వున్నారు. నిజంగా కూడా అలాగే వుంటారా లేక బాగుంటారా?

● పిచ్చి లలితా! ఖర్గపూరెళ్ళాక ఒణుకు తగ్గి వుండాలే! ఉన్నది ఉన్నట్టు చూపెట్టేదాన్నే ఫోటో అంటారు.... నిజాని కింకా దారుణంగా వుంటాను.

ఎ. వై. కె. తమ్మినపట్నం

★ జీవితంలో అతి మధురమైన ఘట్టం?

● ఎప్పుడు 'రాబోయేవే' మధురంగా వుంటాయని అనిపిస్తుంది.


★ మానవ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరాలంటే?

● కృషి. నిజాయితీగా బ్రతుకుతూ కృషిలోపం చేయకుండా శ్రమించడ మొక్కటే దారి. అలా చేసినా ఉన్నత శిఖరాల నెక్క లేక పోవచ్చు. కాని ఆత్మసంతృప్తి మిగులుతుంది– అడ్డదార్లు ప్రయత్నించనందుకు. ఇదీ ముఖ్యమే.

సాయి. సత్య. ముంగండ

★ మండల వ్యవస్థ అంటే ఏమిటి?

● **నాకర్థం కాలేదు–ఎడం చేయి తీయి పుర చేయి పెడతానన్నట్టుంది. పంచాయితీలు తీసి మండలాలు పెట్టడం– యింకేమైనా తేడాలు వున్నాయేమో– నాకు తెలియదు–చదువుకోవాలి!** ☐



మొదలెట్టండి యివాళే- 6 వారాల్లో చూడండిక-

వంటిచాయను మెరుగుపరిచే క్రీమ్

క్లియర్•టోన్

మీ రంగురూపాల్ని కొత్తదనంతో రూపొందిస్తుందిక

1వ వారం



కోమలమైన చర్మం కేవలం మూడు రోజుల్లో.

2వ వారం



మొటిమల గుర్తులు పోతున్నాయి
అబ్బ ఎంత హాయి!

3వ వారం



చూసావా. మోచేతులు నిగనిగలాడుతున్నాయి
అప్పుడే

4వ వారం



నీ ముఖానికి చాయవచ్చి మెరుస్తోంది
అంది ఓ మిత్రురాలు

5వ వారం



ఎండలోకెళ్ళినా, వాడదిక చర్మం

6వ వారం



ఇప్పుడు నేనున్నా క్లియర్ టోన్ బృందంలో

క్లియర్•టోన్‌లోని అద్వితీయ సూత్రీకరణ. మీ చర్మానికి మరింత మెరుపునిస్తూ మరింత మెరుగైన చాయతో రూపొందిస్తుంది. సున్నితంగా అంతేకాదు క్లియర్•టోన్‌లో గల ఒక ప్రత్యేకమైన పదార్థం. అసహ్యమైన ఆ మచ్చల్ని పోగొడుతుంది దీనిలోగల ప్రభావమైన 'మాయిశ్చరైజర్' మీ చాయను యితరులు మెచ్చుకునేటంతగా మెరుపునూ, మృదుత్వాన్నీ యిస్తుంది ఇదంతా కేవలం 6 వారాల్లో.

చక్కని ఆ ఫలితాలు అలాగే వుండటానికోసం క్లియర్•టోన్‌ని రోజుకు రెండుసార్లు రాసుకుంటూ వుండండి. యింట్లోనూ, ఎండలో బయిటికి వెళ్ళినప్పుడూను

మెరుగైన ఫార్ములా
తిరుగులేని ఫలితం



క్లియర్•టోన్ మెరుగైన వంటిచాయలోని రహస్యం— సహజమైన రీతిలో

లండన్ • పారిస్ • న్యూయార్క్

daCunha/NICL/76/85-T

రామదాసు హుషారుగా రిక్షా తొక్కుకుంటూ గంట గణగణ మోగించుకుంటూ ముందుకు సాగిపోతున్నాడు.

అతనేం జనసమ్మర్ధమైన రోడ్డుమీంచి పోవక పోయినా అతని ఆనందానికి చిహ్నంగా గంట మోగించుకుంటున్నాడు.

మొదటి ఆట సినిమా వదిలేయడం, రెండో ఆట మొదలు పెట్టడం అయింది. సుమారు రాత్రి పదిన్నర దాటింది.

'రిక్షా వస్తావా' అంటూ యిద్దరు ముగ్గురు అడిగినా దాసు 'రాదండి– రాదండి' అని తాళయుక్తంగా చెప్పుకుంటూ దూసుకు పోతున్నాడు

దీపావళి కథల పోటీలో రూ.650/- బహుమతి పొందిన కథ

దేవమ్మ

లక్ష్మీ టాకీసులోంచి సినిమా మాటలు గట్టిగా బయట రోడ్డుమీదికి వినిపిస్తున్నాయి

'ఏ! కులటా! నీ ముఖం నాకు చూపించకు పో బయటకి పో' అంటూ అరుస్తోంది పురుషకంఠం

దాసు ఆ చిత్రం నిన్ననే చూశాడు. సన్నివేశం గుర్తుకొచ్చింది నిట్టూర్చాడు ఆడవంటే మగాడికెంత లోకువ అనుకున్నాడు అంతలోనే మళ్లీ తన ఉత్సాహంలో పడిపోయాడు మనసంతా ఆనందంతో ఈలలు వెయ్యడం మొదలు పెట్టింది

అతను ప్రొద్దుట ఆరున్నరకి రిక్షా తీసుకుని యింట్లోంచి బయట కొచ్చాడు సొంతబండి కాపటంవల్ల అద్దె కట్టే బాధలేదు రెండింటికో, నాలుగింటికో పావుకాలికి బండి తోల్పించాలనే బెంగలేదు–

అతనికి ఆ రోజు తనని వరించిన అదృష్టదేవత గుర్తుకొస్తోంది పొద్దున్నే తన రిక్షా ఎక్కినామె అతనికి పదేపదే గుర్తుకొస్తోంది అచ్చంగా ఆమె ఆకాశంలోంచి దిగివచ్చిన దేవతలాగా వుంది అప్పుడే విరిసిన ముద్దమందార వర్ణం పువ్వులా తెల్లని బట్టల్లో స్వచ్ఛంగా అందంగా వుంది.

నిజానికి బోణీ బేరం కదాని రెండు రూపాయలకి తగ్గని బేరం రూపాయిన్నరకే వెళ్లాడు కాని ఆయమ్మ బండిలో కాలెట్టిన లగాయితూ ఎన్ని బేరాలు తొక్కాడు' అదేమిటో ఎక్కిన వాళ్లంతా తనెంత అడిగితే అంతా యిచ్చేశారు ఒక్కొక్కసారి తను మరీ విలాసాగా ఎక్కువే అడిగినా అది యిచ్చేసి ఎక్కారు మధ్యాహ్నం కూడు తినేందుకు కూడా టైమే దొరకలేదు బజ్జీలు తిని టీ తాగాడు – సాయంత్రం ఆరుగంటలకి రెండు జొన్న పొత్తులు కొనుక్కుని తిన్నాడు నిజానికి కడుపులో ఆకలికంటే ఆనందం ఎక్కువగా వుంది. యాభైమూడు రూపాయలు వచ్చాయి మూడురూపాయలు పెట్టి కరకజం కొని జట్కులోంచ పెట్టాడు ఇంట్లో ఆడదివేళ గుమ్మెత్తిపోవాలి

దాసుకి చిన్నప్పటినుంచి బోణీ అనేది ఎంతో నమ్మకం బోణీ మంచిదయితే విశ్రాంతి వుండదు లక్ష్మి ఘల్లు ఘల్లుమంటూ వస్తుంటి ఒక్కొక్క ముహనష్టపు బోణీపడిన రోజున ఎక్కడకెళ్ళినా దరిద్రమే– ఇది దాసు నమ్మకం

అందుకే దాసుకిపేళ తెల్లబట్టల దేవమ్మ బాగా గుర్తుకొస్తోంది ఆమె స్కూలుకి బయలుదేరేవేళ చూసి పదిపైసలెక్కువైనా ఆమెని తన రిక్షాలో ఎక్కించుకుని తీసుకుపోవాలి ఆమె కాలు మోపించంటే చాలు. అదే పదివేలు

* * *

మరిసటిరోజూ ఆపై రోజూ కూడా దేవమ్మని టైముకి పట్టుకోలేకపోయాడు ఆమె ముందే వెళ్లిపోయిందో, మరేమైందో తెలదుగాని అతనికామె తటస్థపడలేదు దానికి తగ్గట్టుగా అతనికా రెండు రోజులూ బేరాల్లేవు పన్నెండు రూపాయలు రావడం గగనమైంది

దేవమ్మ బోణీ మీద అతనికి మోజు మరీ ఎక్కువైపోయింది మూడోరోజు అతను తెలతెలవారుతురితగానే బయలుదేరి రోడ్డు మొగసాల నిలచాడు దూరంగా ఆమె కనిపించగానే అతనికి సాక్షాత్తు అదృష్టదేవత కదిలి వస్తున్నట్లనిపించింది ఆమె పక్కన హుందాగా నిండుగా వున్నాయన్ను చూసి బాబుగారు అనుకుని బండితిని వుత్సాహంగా ఎదురెళ్లాడు

తీరా దగ్గర కెళ్లాక తెలిసింది ఆమెందుకో చాలా కోపంగా వుంది దుమ దుమ లాడుతూ రిక్షా ఎక్కింది అతని ముఖం అశాంతిగా మువావంగా వుంది అతనూ ఎక్కాడు– దాసులో ఉత్సాహం చచ్చిపోయింది తెల్లని మల్లె పువ్వులాంటి బట్టలో వున్న దేవమ్మ చిరచిరలాడుతుంటే ఎలాగో అయింది బండి వేగాన్ని పుచ్చుకుంది

బాబుగారు మాత్రం ఆమెని సముదాయించే ధోరణిలో నెమ్మదిగా మొదలుపెట్టాడు

ప్రతి చిన్న విషయానికి నువ్విలా కోపగించుకుంటే ఎలా' ఆమె గయ్యిమని లేచింది

నా ఖర్మం పట్టింది నా యిష్టం వచ్చినట్లు నేనుంటాను నాకు మిరెం పెట్టిపోషించటంలేదు నా అన్నం నే తింటున్నా నా యిష్టం వచ్చినట్లుంటాను ఆమె గొంతులో ధ్వనించిన చిత్కారానికి బాబుగారెలా బాధ పడ్డాడో గాని దాసుమాత్రం విలవిల్లాడిపోయాడు దేవమ్మ.

మాట్లాడే పద్ధతి దాసుకెంత మాత్రం నచ్చలేదు నెమ్మదిగా బాబుగారన్న మాటలకి మళ్లీ గొంతు వినుకుంది

మీ హద్దుల్లో మీరుండండి నాకెం

చెప్పుకోలేదు మిమ్మల్ని కట్టుకున్నందుకు నా ముఖాన ఏ సుఖమూ లేదు ఎంతసేపూ మీ వాళ్ళూ మీ గోలే అంటూ అతన్ని మరింత ఈసడించింది విదిలించి పారేసింది ఆమెగొంతు రోడ్డుమీద పోయేవారు కొందరు ఆశ్చర్యంగా విని ముందు కెళ్ళిపోయారు

దాసుకి ఒళ్ళుమండిపోయింది దేవమ్మ యిలా మాట్లాడ్డం అతని కెంతో అవమానమనిపించింది బాబుగారు గంటుముఖం పెట్టుకుని చూస్తూ వుంటారని చూడకుండానే గ్రహించాడు దాసు ఓరకంటితో చూడనూ చూశాడు ఇద్దరూ ఎడముఖం పెడముఖం పెట్టుకుని కూర్చున్నారు మాటల బట్టి చూస్తే అమ్మగారిదే తప్పనిపించింది దాసుకి భార్యాభర్తలన్నాక పోట్లాటలూ తప్పవు పొంగి పోవడాలూ తప్పవు అయినా పెళ్ళామిలా తన పారేయ కూడదని పించిందతనికి

రిక్షా ఆగింది ఆమె పురికొసనట్లు దిగి స్కూల్లో కెళ్ళిపోయింది బాబుగారు మాత్రం డబ్బులిచ్చి అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళిపోయారు

పూర్తిగా గొడవేమిటో తెలీకపోయినా దేవమ్మ అలా మాట్లాడ కూడదనిపించింది దాసుకి – అదే తనైతే నగపోయితీన తన్నేవాడు నిజంగా బాబు శాంతమూర్తే అనుకున్నాడు–

ఆ రోజు కూడా దాసుకి డబ్బులు గలగల రాలాయి

రాత్రి వేడి వేడి అన్నంలో వుల్లికారం కలుపుని అన్నంతింటూ మర్గతో సినిమా కథలాగా యింతా



దేవమ్మ

చెప్పాడు దాసు

ఏంటయ్యా? అట్టాగంటావు? ఎంత బాధైందో - లేబోతే ఆయమ్మ అంతలేసి మాటలంటుందా అంది దుర్గ

మనకేటి తెలీదనుకో అయినా అంతలేసి మాటలనకొడదే దుర్గా 'అంతదలపరిస్తే ఏం బాగుంటుంది' అన్నాడు

అవునూ! నీచవే ఆమెగారు సంపాదించుకుంటా వుంది దరిజాగా బతుకుతావుంది అందుకనలా అంది అంటూ సమర్ధించింది దుర్గ

ఎన్నైనా చెప్పు నేనైతే నాలుగంటి చీ వాడ్ని సంపాదిస్తే మాత్రం సచ్చినట్టు పడుండాలి పెళ్లాపంటే అన్నాడు అతని మాటల్లో కొంటితనం ధ్వనించింది

ఎందుకు పడుండాలయ్యా? నాలుగు తన్నిసూతు నేనుంటానేమో సూద్దువుగానీ అంది

నువ్వలాంటమాట లెన్నడైనా అన్నావా అన్నాడు ధుర్గ పొంగిపోయింది

సాల్లేవయ్యా! ఆయన్ని సదువుకున్నోళ్ల గొడవలు ఆళ్లే సూసుకుంటారు అంది సర్దిచెప్తున్నట్లు

దాసు నవ్వాడు ఆళ్లే సూసుకోక మనం సూస్తామా ఏంటి? అన్నాడు

దుర్గేం మాట్లాడలేదు

ఎధైనా ఆయమ్మ కాలెట్టిందంటే బండిలో ఆ రోజు కాసులు రాలాల్సిందే అన్నాడు ఆవులిస్తూ

ఎవురి పిచ్చి ఆరికానందం అని ముక్తాయించింది

★ ★ ★

ఆ తర్వాత దేవమ్మ దాసు రిక్షా రెండు మూడు సార్లెక్కింది ఓసారి ముచ్చటగా ఇద్దరే పిల్లల్ని తీసుకు నెక్కింది మరోసారి మొగుడితో ఎక్కింది రిక్షా నడిచినంతసేపు కొట్లాట జరుగుతూనే వుంది బాబుగారు బ్రతిమాలుతూనే వున్నాడు ఆయమ్మ రెచ్చిపోతూనే వుంది దాసుకి వొళ్ళు మండిపోతూనే వుంది'-

అయితే ఆరోజు కాసులు మాత్రం బాగా రాలాయి

★ ★ ★

ఆరోజు డిశంబరు ముప్పైఒకటి పొద్దుటనుండి ఒకటే వాన కురిసి కురిసి సాయంత్రం నాలుగ్గంటలకి ఆకాశం తెరిపిన పడింది ప్రజల్లో వుత్సాహం మేల్కొంది కొత్త సంవత్సరానికి ఆహ్వానం పాత సంవత్సరానికి వీడ్కోలు - పార్టీలు - హడావిడి అన్నీ ఈ వర్షంలో కొట్టుకుపోయాయని బెంగపెట్టేసుకున్న రసజ్ఞులందరికి ప్రాణాలు లేచి వచ్చాయి

పొద్దుటనుండి వానతో విసిగిపోయిన దాసు ఆనందంగా బండితీశాడు ఆరోజు రాత్రి హడావిడి వుంటుంది నాలుగు బేరాలు తగిలితే వుషారుగా వుంటుందని బయలుదేరాడు

ఇయ్యాల రాత్రంతా రాను తెల్లారొస్తా తలుపేసుకు పడుకో అని యింట్లో చెప్పేసి మరీ బయలుదేరాడు దాసు

చీకటి పడిన కొద్దీ జనసంచారం పెరుగుతోంది న్యూయియర్ కేక్స్ క్షణాలమీద అమర్చారు బ్యాకరీలవారు బారులన్నీ బాహాటంగా సన్నాహాలు మొదలు పెట్టాయి బ్రాందీ షాపుల్లో దీపాలు వెలిగాయి

ఆ మారు మూల సందులో ఎవరో కాలేజీ కుర్రాళ్లని దింపి వస్తున్నాడు దాసు అప్పుడు రాత్రి పది ధాటింది దూరంగా దీపస్తంబంకి ఎదంగా రెండు ఆకారాలు నిలబడి వున్నాయి ఒకరి కొకరు దగ్గరగా, ఏదో గుసగుసలాడు కుంటున్నట్లు మాటలు దాసు ముందుకు పోబోయి నెమ్మదిగా బండి ఆపాడు

వస్తావా రిక్షా అన్న మాటలు విని సీటు మీంచి దిగాడు కినీడలో చిన్న సూట్‌కేసుతో నిలబడిన దేవమ్మని చూసి గతుక్కుమన్నాడు తుళ్లిపడి పక్కనున్న మనిషిని చూశాడు బాబుగారుకాదు నల్లగా వున్నాడు కళ్లకి జోడు రింగుల క్రాపు - కళ్లాలాల్చి - నోట్లోకిళ్లీ - దొంగకోళ్ల కొట్టేవాటంగా అనిపించింది దాసుకి దాసుకి

కడుపులో గాబరాగా అయింది పోనీ వాళ్ళ ఆడాళ్ళెవరైనా యిప్పుడొస్తారేమో అనిపించింది అతని కేదో తెలియకుండానే తెలిసిపోతోంది ఆయమ్మ తనని చూస్తుందేమోనని ముఖం మీంచి తువ్వాలు పాగా చుట్టాడు దొంగ కొళ్ళగాడు బేరమేమి ఆడలేదు ఎగిరి రిక్షాలో పడ్డాడు ఆమె అతని పక్కన

ఏది లేనట్టు రిక్షా కదిలింది

దాసుకి విపరీతమైన నిస్సత్తువ ఆవహించింది తనేమైనా నేరం చెప్పుకున్నానా అని కంగారు మొదలైంది

దేవమ్మ అతన్ని గుర్తించే స్థితిలో లేదు ఆమె కసలు అతను తెలియనే తెలియదు

నగలేమైనా తెచ్చావా

ఆ తెచ్చాను

సర్టిఫికెట్లు అన్నీ వున్నాయా

ఆ వున్నాయి

మరేం భయం లేదు

నెత్తురా మరి చెరువైనట్లు- మరేదో జరిగినట్లు రామదాసు వొళ్ళంతా కారం రాసినట్లు కంపరంగా చిరచిరలాడిపోయింది -

ఎల్లుండి వదిలి వచ్చేస్తున్నాను ఆమె గుసగుస - అతనేదో సముదాయిస్తున్న ధ్వని

దాసుకి కాండ్రించి వుమ్మాలనిపించింది ఇన్నాళ్ళూ తను దేవమ్మ అనుకున్నామె దయ్యంలా కనిపించింది సంసారానికి చెద పురుగులా అనిపించింది చదువు సంధ్యలు లేని దాసుకి ఈ చదువులన్నీ తగలెట్టాలనిపించింది ఎప్పుడూ బతిమాలుతూ వుండే బాబుగారి ముఖం వాడి కళ్ళకు కట్టింది అందమైన రాక్షసిని దేవమ్మలో చూస్తున్నాడు వాడు -

వాడిలో అసహ్యం పెల్లుబికింది ఒక దీపస్తంభం దగ్గర అకస్మాత్తుగా రిక్షా ఆగింది చీకట్లోంచి వెలుగులోకి వచ్చినట్లు దాసనుకున్నాడు

ఏం? ఏమైంది? తొరగా పోని అన్నాయి రెండు కంఠాలూ ఏకమై

బండి ఎళ్ళదంట మరో బండి ఎక్కండి అంటూ దాసు చటు దిగాడు

ఏం? దొంగకొళ్ళ గొంతులో ఆత్రుత


"నా ప్రాణం బాగోలేదండి

మళ్ళీ అతనేదో మాట్లాడబోయాడు

దిగండయ్యా సంపక అన్నాడు అందులో ఎంతో విసుగు ధ్వనించింది ఏమనుకున్నారో యిద్దరూ దిగి చీకట్లో కలిసిపోయారు

లేచిపోయిన పెళ్ళాం తాలూకు మొగుడు మర్నాడు ఈ సంఘంలో ఎంత అవమానం పొందుతాడో!

ఏం జరిగిందో తెలని పసిపిల్లలు తల్లికోసం ఎలా తల్లడిల్లిపోతారో అతనూహించి కలగిపోతున్నాడు అతనికున్న పరిధిలో అతనికి కొన్ని నీతులున్నాయి నియమాలున్నాయి ఆత్మ



విమర్శలు న్యాయ నిర్ణయాలు వున్నాయి బయటపడి ఆ భార్యాభర్తలు విడిపోయినా దాసు యింత అసహ్యించుకునేవాడు కాదేమో!

ఆలోచించుకుంటూ ఆవేదన పడిపోతూ దాసు యింటివైపు తిరిగాడు అతనెప్పుడూ అలాంటి జంటని బండెక్కించుకోడు

రేత్రంతా రానన్నావుగా అని కళ్ళు నులుపుకుంటూ తలుపు తీసింది దుర్గ

ఏం? పసెంజరేమైనా అడ్డా? అన్నాడు ఆ మాట చురుక్కుమని తగిలి దుర్గ నిద్రవదిలిపోయింది

ఏం దయ్యాయి - జోరుమీదున్నావు అంది కుండలోంచి మంచి నీళ్ళు ముంచుతూ--


దాసేం మాట్లాడలేదు మంచి నీళ్ళందుకున్నాడు దుర్గకేం అర్థం కాలేదు కాస్సేపాగి బేరాలేం కుదరలేదా అంది దాసేం మాట్లాడలేదు

మీ దేవమ్మగారెక్కించుకుని చక్కర్లు కొట్టక పొయ్యావా డబ్బులు రాలేయి అంది చిర్నవ్వుతో

ముయ్యెహె నోరు అది దేవమ్మకాదే దయ్యం ఆయమ్మ కాలెడితే డబ్బులొచ్చినా అయి మన కొంపతే "అన్నాడు విసురుగా

దాసు వింత మాటలు దుర్గకి అర్థం కాలేదు కళ్ళమీదకి నిద్రముంచుకొస్తుంటే, మొగుడి పక్కనే చేరి ముసుగు తన్నేసింది □

మహామనిషి బూర్గుల



బూర్గుల రామకృష్ణారావు గారిది సర్వతోముఖ ప్రజ్ఞ నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ నియమావలిలో వారు ఏమని 'సర్వతోముఖ' శబ్దాన్ని సూచించినారో కాని అది అక్షరాలా వారి ప్రతిబా ప్రాబవాలకు అద్దం పట్టినట్టుగా ఉన్నది వారు మితవాది అనే అపవాదున్నది కాని పరిశీలిస్తే అది పొరపాటనిపిస్తుంది వారిది సాగర గంబీర స్వబావం ఆడంబరం చూపరు తొలకరు నిండు కుండ కాబట్టి వారి గతి మందమే కావచ్చు కాని స్థిరమైంది వెనుకంజ నెరుగనిది నొప్పింపక తానొవ్వక లక్ష్యాన్ని సాదించే నేర్పు గల స్వబావం వారిది సాగరంలాగా వారి హృదయం చల్లనిది, గంబీరమైంది అయినా వారందులో బడబానలం దాచినారు అది ఆంధ్రప్రదేశ్ అవతరించే కీలక మడియల్లో బయటపడ్డది హైదరాబాదు రాష్ట్రం మూడు ముక్కలు కావాలి తత్ఫలితంగా ఆంధ్ర-ప్రదేశ్ తొలి బాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటు కావలె అని అత్యున్నత స్థాయి సమావేశంలో తాను తీసుకున్న నిర్ణయ పత్రం మీద సంతకం చేస్తూ అవును నాకు తెలుసు - నేను నా ఉరిశిక్ష మీద సంతకం చేస్తున్నాను అన్నారు పుట్టుకతో వారు విశిష్టాద్వైయితులైనా, పదవులున్నా లేకున్నా ఒకటే అనే అద్వైతాన్ని ఆచరణ రూపంలో సంబావించినారు అట్లే ఆంధ్రప్రదేశ్‌కు మీరే ముఖ్యమంత్రిగా ఉండాలనే సూచన వచ్చినప్పుడు గూడా 'ఏకగ్ర-వంగా ఎన్నుకుంటె నా కబ్యంతరంలేదు అన్న మాటలలో నిండుతనమూ, నిర్లిప్తత కొట్టవచ్చినట్టు కానవస్తున్నది డా మర్రి చెన్నారెడ్డి గారి ఆక్షేపణతో ఆ ప్రసక్తి అంతటితో ముగిసింది లేకపోతే ఆంధ్రప్రదేశ్ స్వరూపమే వేరుగా ఉండేది

తల్లిదండ్రులు ఏమని 'రామకృష్ణ' అని పేరు పెట్టిరో కాని, వారిలో 'రాము'ని సౌశీల్యము 'కృష్ణు'ని ప్రజ్ఞా పాటవము సముచిత పాళ్లలో మేళవించినవి పువ్వు పుట్టగనే పరిమళించినట్టు బూర్గులవారు నూనూగు మీసాల నూత్న యవ్వనంలోనే తమ ప్రతిబను చూపినారు 1919లోనే హైదరాబాదు రాష్ట్రంలో రాజకీయ సంస్కరణలకు సూచనలు చేయటానికి శ్రీ రాయ్ బాల్యుకుంద్‌గారు స్పెషల్ అదికారిగా నియమింపబడ్డారు అప్పుడు రాయ్ గారికి సూచనలందించటానికి హైదరాబాదు పొలిటికల్ అసోసియేషన్ స్థాపించబడ్డది దానికి రాఘవేంద్ర రావు శర్మ బ్యారిష్టర్ కార్యదర్శిగాను బూర్గుల రామకృష్ణారావు గారు సహాయ కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు అయితే నివేదిక సిద్ధపరచే బాద్యతను అసోసియేషన్ వారు బూర్గుల వారికి అప్పగించినారు వారి తొలి బాద్యతను సమర్ధవంతంగా నిర్వహించి పెద్దల మన్నన బడసినారు ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావు గారు వీరి తెలివితేటలను మెచ్చుకొనుటే గాక, 1937లో రాజ్యాంగ సంస్కరణలను గూర్చి ఆలోచించటానికి తన అద్యక్షతన ఏర్పాటయిన ప్రజా పరిషత్తుకు వీరిని కార్యదర్శిగా ఉండవలసిందిగా కోరినారు బూర్గుల-వారు ఈ బాద్యతను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించినారు

1923లో అఖిల బారత జాతీయ కాంగ్రెసు మహాసబలు జరిగినవి హైదరాబాదు నుండి శ్రీమతి సరోజనినాయుడు వామన్నాయక్, మాడపాటి హనుమంతరావు గారితో బాటు వందలాది ప్రతినిదులు పాల్గొన్నారు సరోజని నాయుడు గారు వాత్సల్యంతో రామకృష్ణారావు గారిని వెంట తీసుకెళ్లినారు ఆప్యాయతతో వీరిని 'కిషన్' అని పిలిచేవారు ఈ సందర్భంలో సత్యమూర్తి గారి అద్యక్షతన సంస్థానాల ప్రజల ప్రతినిదుల సమావేశం ఏర్పాటు చేయబడ్డది సబలో ఒక తీర్మానంపై తర్జన బర్జన జరిగింది అది గమనించిన సరోజని-నాయుడు, రామకృష్ణారావు గారిని పిలిచి తీర్మాన ముసాయిదా సిద్ధం చేయమన్నది ఉపన్యాసాల దోరణిని ఆకళింపు చేసుకున్న రామకృష్ణారావు గారు అందరికి ఆమోదయోగ్యమైన ముసాయిదాను వెంటనే వ్రాసి అందించినాడు దాన్ని తు చ తప్పకుండా అందరూ ఆమోదించినారు సత్య-మూర్తిగారు ఆ తర్వాత తీర్మానాలన్నీ బూర్గుల వారితో నే రాయించుకున్నారు


హైదరాబాదు స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర వహించినారు అయితే వీరిని ఆ మార్గం నుండి తప్పించాలని హైకోర్టు న్యాయమూర్తిగాను, ఆ తర్వాత మంత్రిగాను నియమిస్తామని నిజాం ఆశ చూపినాడు కాని ప్రజాక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్న బూర్గుల ఈ ప్రలోబాలకు లొంగలేదు 1947 జూన్‌లో హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ మహాసభలు జరిగినవి అందులో బూర్గులవారు ప్రదాన తీర్మానాన్ని ప్రవేశపెట్టూ చరిత్రాత్మకమైన గంబీరోప-న్యాసం చేసినారు ఆ తర్వాత మద్రాసు వెళ్లి విదేశాలలోని ప్రబుత్వాధినేతలకు 'భారతదేశం స్వాతంత్ర్యం పొందినా అందులోని నిజాం రాష్ట్రం బానిస ప్రాంతంగానే ఉన్నది కాబట్టి ప్రజాస్వామ్య ప్రబుత్వాన్ని నెలకొల్పటానికి నైతిక సహాయం చేయవలసిందిగా కోరుతూ, బూర్గులవారు, కాటం లక్ష్మీనారాయణ గారి వెంటబెట్టుకొని కేబుల్స్ ఇప్పించినారు దీనివల్ల విదేశాలలో చాల ప్రబావం పడ్డది

17 సెప్టెంబర్ 1947లో బారతప్రభుత్వం తీసుకున్న పోలీస్ చర్య విజయవంతమైంది జె ఎన్ చౌధరి మిలిటరి గవర్నర్‌గా అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు ఒక్లో నాయకత్వంలో సివిల్ పరిపాలన సాగింది తర్వాత 1950లో ఎం కె వెల్లోడి నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడ్డది అందులో బూర్గులవారు రివెన్యూ మరియు విద్యా శాఖలకు మంత్రిగా వున్నారు 1952 ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిగా 52-56 వరకు సమర్ధవంతంగా పరిపాలన సాగించారు

అనర్ధాలకు మూలమైన జాగిర్లను రద్దు చేయుట, కౌలుదారి చట్టంద్వారా రైతులకు భూములపై హక్కు కలిగించుట వినోబాగారి యాత్ర జరిపించి, వారు ఆరంభించిన 'భూదాన ఉద్యమానికి స్థిరత్వం కల్పించుట, భారతదేశంలో మొదట భూదాన చట్టాన్ని చేయుట వంటి అనేక చరిత్రాత్మకమైన చర్యలు తీసికున్నారు ఉప ఎన్నికలలో నల్లగొండ జిల్లాలో రెండు స్థానాలు గెలిపించి నెహ్రూగారి మన్ననలను బడసినారు మొత్తానికి ప్రలోబాలకు లొంగక, పదవుల కొరకు పాకులాడక నిజాయితీతో బాటు సమర్ధవంతంగా ముఖ్యమంత్రి పదవిని నిర్వహించిన పరిపాలకుడని పేరుపొందినాడు

69వ ఏడు సెప్టెంబర్ 14న 1967న వీరు దివంగతులైనారు కాని వీరికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరగకపోయెనే అని పౌరులు నేటికి బాధపడుతున్నారు నాటి కాంగ్రెసు ప్రబుత్వ సంకుచితత్వమే కారణం అంటే అనుచితం కాదు

—వెల్దుర్తి మాణిక్యరావు


ఖచ్చితంగా గ్రోమోర్
ఎరువులే కొనండి
ఇది గ్రోమోర్ గుర్తు
GROMOR
UREA AMMONIUM PHOSPHATE
28-28-0
GROMOR
N-P-K
14-35-14
గ్రోమోర్
28-28-0
గ్రోమోర్
14-35-14
చేనుకు చేవ, రైతుకు రొక్కం – గ్రోమోర్
CFL-783 TEL

సీరియల్

అంతరాలు-అంతర్యాలు

బోసుబాబు

(గత సంచిక తరువాయి)

8

సుబ్బారావుగారు మరో వ్యక్తి గల గల మాట్లాడుకుంటూ లోపలికి వచ్చారు సరోజ ముందు గదిలోనుంచి లేచి లోపలికి వెళ్ళిపోయింది

సుబ్బారావుగారు, ఆ వచ్చిన వ్యక్తి కూర్చున్నారు

'అమ్మాయ్! సరోజా! ఓసారి ఇలా రామ్మా, అంటూ లోపలికి చూస్తూ పిలిచారు సుబ్బారావుగారు కొద్దిసేపట్లో సరోజ వచ్చింది

'ఇదిగోనండి మా రెండవ కుమార్తె పేరు సరోజ దీని వివాహమే మాకు పెద్ద సమస్యగా తయారైంది అని ఆ వచ్చిన వ్యక్తితో అన్నారు

'అమ్మా సరోజా, ఈయనెవరో తెలుసా గుర్తుపట్టావా మీ బావ ముత్యాలరావుకి మనకూ కూడా బంధుకోటిలో నివారే గరికపాటివారు పేరు లక్ష్మినారాయణగారు పనిమీద పట్నం వచ్చారు వివరాలన్నీ క్లుప్తంగా చెప్పడమైంది

సరోజ ఆ బంధువుకు నమస్కరించింది మరి, స్నానానికి ఏర్పాటు చేయమని మీ అమ్మతో చెప్పు వెళ్ళు ' అన్నారు తండ్రి అంతలోనే, సుబ్బారావుగారు కూడా లోపలికి వెళ్ళి బార్యతో అన్నారిలా

ఏమేవ్, లక్ష్మినారాయణగారొచ్చారు వారి అబ్బాయికి సంబందాలు చూడ్డానికట' అంటూ కించిత్తు రహస్యంగా చెప్పారు

దీనిలో రహస్యమేముందని, నింపాదిగా చెబుతారు అయినా ఇదేం విచిత్రమండీ సంబందాలు వెదికేది ఆడపెళ్ళివారా మగపెళ్ళివారా ? బార్య విస్తుపోయినట్లు అడిగింది

'ఏమో మరి, ఆయనలా చెప్పాడు నేను విన్నాను అయినా ఇప్పుడు మునిగిపోయిందేమిటి కాలం కూడా మారిపోతే

'చూడగా మీరేదో ఆశపడుతున్నట్లుగా వుందే మనకు అందుబాటులో వుంటుందా అని '

'ఏమో, ఇంకా వివరాలు తెలియవు వీలునుబట్టి మళ్ళీ కదలిస్తాను '

లక్ష్మినారాయణ బోజనంచేస్తుండగా, సుబ్బారావుగారు ఆయన ప్రక్కనే కూర్చున్నారు ఈవేళ శనివారం అదిగాకను ఇంట్లో కూడా కొంత ఇబ్బంది ఏర్పడింది అందువల్ల వంటలు అట్టహాసంగా లేవులేండి

'అబ్బే, దేనికండీ అట్టహాసాలు ఏదో అయినదనిపిస్తే పోతే మనమేమన్నా లక్షాధికారులమా, జమి ● దారి పాయిలో నడవడానికి బంధువుగారు కూడా వంత పలికాడు అన్నట్లు మీరు సంబంధాలకోసమని గదూ వచ్చారు ?

'ఆహా అవునండి అన్నట్లు మీ ఎరికలో ఏమైనా వున్నాయా అని

ఈ ప్రశ్నకు సుబ్బారావుగారు అప్రయత్నంగానే గుటకమింగారు ఏమి చెప్పాలో తోచలేదు ఓ నిట్టూర్పు విడిచి, రాని నవ్వు తెచ్చుకుని, 'వున్నట్లు తెలీదండి అయినా వాకబు చేయండి తప్పేముంది '

అయితే నేనే ఇక ఊళ్ళోకి బయలుదేరాలన్నమాట '

మీ అబ్బాయి ఏం చదివాడన్నారూ?' సుబ్బారావుగారు మళ్ళీ ప్రశ్నించారు

బి ఎ ప్యాసయ్యాడు ఉద్యోగ ప్రయత్నాలు జరుగుతున్నాయి '

'మీరు, మరి, పెళ్ళి కుమార్తె తరఫునుంచి ఏమి ఆశిస్తున్నారు మరోలా అనుకోకండి బంధువులు కదా అని అడుగుతున్నాను '

'దానికేముందిలెండి నాకైతే కట్నాలమీద ఆశలేదండీ కాని అబ్బాయే కోరుతున్నాడు ఉద్యోగాన్వేషణకైనా పైకం కావాలికదా అందులోను, ఈ రోజుల్లో లంచం ఇవ్వనిదే ఏ చిన్న పని కూడా జరగడం లేదాయె '

'నిజమే మరి అయితే మీ అబ్బాయి ఉద్దేశమేమిటో '

బహుశా పది, పన్నెండు వేలల్లో వున్నాడనుకుంటాను '

సుబ్బారావుగారికి ఈసారి గొంతులో పచ్చి వెలక్కాయే పడినట్లయింది కొద్దిసేపు మాట పెగలలేదు లక్ష్మినారాయణ ఆపలేదు

'ఈ కట్నంతో నే సరిపోతుందా, మా ఆడవాళ్ళకు నగలంటే మోజు నగలేగాక, ఇతర లాంచనాలు కూడా వుంటాయిగా తప్పదు మరి మనం ఇవ్వకా తప్పేదు పుచ్చుకోకా తప్పదు '

సుబ్బారావుగారికి ఈ మాట లేవీ వినబడ్డంలేదు ఆలోచనలు దాదాపు స్తంబించిపోయాయి

'బావగారూ!' అన్న పిలుపుతో మళ్ళీ ఆయన మనలోకి వచ్చారు

'ఆఁ ఏ మన్నారూ ' అంటూ రాని నవ్వును మళ్ళీ తెచ్చుకుని ప్రక్కకు చూచారు

'మీ అమ్మాయిని గురించే దీర్ఘంగా ఆలోచిస్తున్నాను అన్నాడు

జరిగిన కథ–10 . సుబ్బారావు సుబ్బమ్మ గారి కుమార్తెలు శాంత సరోజ వీరు గాక వారికి ఇద్దరు ఎదిగిన మగ సంతానం ఉన్నారు కాని వారు తల్లితండ్రులకు ఏవిధమైన ఆర్థిక సహాయం చేయరు పెద్ద కూతురు శాంతను పురిటికి విజయవాడ తీసుకు వచ్చేటప్పుడు ప్రయాణంలో శ్యామసుందరరావు పరిచయం అవుతాడు సుబ్బారావు గారికి సరోజ తన స్నేహితురాలు శోబతో కూడా శ్యామసుందరరావు ఇంటికి వెళ్తుంది శాంత మగబిడ్డను ప్రసవించి చనిపోతుంది శాంత భర్త ముత్యాలరావు తన ముగ్గురు పిల్లలను సరోజని తన ఊరికి తీసుకు వెళతాడు శోబ శ్యామ్‌ను ప్రేమిస్తుంది శ్యామ్ కూడా తనకి శోబంటే ఇష్టమని ఆమెతో చెపుతాడు ముత్యాలరావు తమ్ముడు వేణు సరోజని బలవంతం చేయబోతాడు సరోజ తల్లిదండ్రుల దగ్గరకి వచ్చేస్తుంది ఆమె పెళ్ళి సుబ్బారావు సుబ్బమ్మ గార్లకు పెద్ద సమస్య అయ్యింది సరోజ శ్యామ్ వైపు ఆకర్షితురాలవుతొందని తెలుసుకుంటుంది శోబ శోబ శ్యామ్‌ల ప్రేమకు అడ్డు గోడగా నిలుస్తాడు శోబ తండ్రి

లక్ష్మీనారాయణ అకస్మాత్తుగా

సుబ్బారావుగారి మనసు గంతు వేసినట్లయింది ఏదో ఆశగా చూశారు త్వరగా చెప్పండి అనే ధోరణిలో

'మీ క్షేమాన్ని, మీ కుటుంబ క్షేమాన్ని కోరేవాణ్ని గనక ఓ సలహా చెబుతాను నచ్చితే ఆలోచించండి లేదంటే మీ యిష్టం'

'అవశ్యం చెప్పండి

మరి మీ అమ్మాయిని ముత్యాలరావుకిస్తే ఎలా వుంటుంది'

సుబ్బారావుగారు నిశ్చేష్టుడయ్యాడు లోగడ, ముత్యాలరావు తమ్ముడు వేణుగోపాలరావుకు ఇద్దామని ఆశపడ్డారు. కాని ఆ ప్రయత్నం విఫలమైంది ముత్యాలరావు స్వయానా అల్లుడే శాంత చనిపోయాక, ఆ కుటుంబంతో సంబంధాలు క్రమంగా తగ్గిపోయాయి పైగా, సరోజ విషయంలో ఈ ఆలోచన ఎన్నడూ రాలేదు 'సుబ్బారావుగారి వదనం వివర్ణం కావడాన్ని ఆ బంధువు గమనించాడు

'బావగారూ! దయచేసి అన్యదా భావించకండి నాది సలహా మాత్రమే సరే ఇక లేద్దామా

వీరి సంభాషణను సుబ్బమ్మగారు గదిలో కూర్చుని విన్నది బంధువు వెళ్ళిపోయాడు

సుబ్బారావుగారు దిగాలుపడి అలాగే కూర్చుండిపోయారు భార్య వచ్చింది ఆమె ముఖాన్ని ఓసారి చూచి తల ప్రక్కకు తిప్పుకున్నారాయన నిట్టూర్పు విడిచారు

'నేను మీ సంభాషణంతా విన్నాను అన్నట్లున్నాయి భార్య చూపులు భర్త తల ప్రక్కకు తిప్పుకొనడం చూచి ఆమె దగ్గరకు వెళ్ళింది ఆయన మరోసారి తలయెత్తి చూశారు భార్య కళ్ళల్లో నీళ్ళు నిండుకొనడం చూశారు ఆయన హృదయం కూడా ద్రవించింది తువ్వాలు మడత నోట్లో పెట్టుకుని మరో చేత్తో గుండెలు అదుముకున్నారు భర్తను చూచే కొలదీ భార్య మరి దిగజారిపోయింది

మన పరిస్థితి ఇలా అయిపోయినదేమండీ అని ఒక్కసారిగా భావురుమంది భర్త కంఠం కూడా రుద్ధమైంది గాద్గదికంగా అన్నారు

'పోనీలేవే దాని నుదుటవ్రాత ఎలా వుంటే అలా జరుగుతుంది మన చేతుల్లో ఏముంది నా జీవితంలో చాలా తప్పులు చేశాను భవిష్యత్తులోకి చూడలేకపోయాను ఇలాంటి రంపపుకోత అనుభవిస్తానని కలలో కూడా ఊహించలేదు

ఊరుకోండి మీరు మరీను ఇప్పుడేమైందని కష్టాలు ఎల్లకాలం వుంటాయా ఆ భగవంతుడే వున్నాడు అంది భార్య కళ్ళు తుడుచుకుంటూ భర్త మనసు పాడైందని గ్రహించి

నేను మాత్రం ఏమన్నానే మన పరిస్థితి అలా అనిపించింది సరే మరిప్పుడేం చేద్దామంటావు నాకు ఏమీ తోచడంలేదు

'దూరమైన బంధుత్వాన్ని మళ్ళీ కలుపుకుందామంటారా' భార్య అంది ముత్యాలరావును గురించిన ఆలోచనను కొనసాగించే ధోరణిలో

నేను మాత్రం ఏం చెప్పగలను అయినా పిల్ల మనసు నొచ్చుకోదంటావా ?

చిన్నది దానికేం తెలుసునండీ

మన పరిస్థితిని అర్థం చేసుకోలేదంటావా సుబ్బారావుగారి ఆలోచన కూడా మార్గాంతరం లేక మారుతున్న ధోరణిలో పడింది

పరిస్థితులు తెలుసు అయినా దానిక మాత్రం ఆశలు వుండవూ" అయినా



అంతరాలు – ఆంతర్యాలు

ఓసారి చెప్పిచూద్దాము

నీ ఇష్టం

మీరు సరేనంటే దానితో చెబుతాను

'అవును మరి మరోదారి కనిపించడంలేదు

'అయినా, మన మీ విషయంలో తొందరపడుతున్నామేమో ఆలోచించండి అల్లుడుగారి అభిప్రాయం తెలుసుకోకుండానే నిర్ణయానికి రావడం బావుండదేమో ' భార్య సాలోచనగా అంది

'అవును అది నిజమే ముత్యాలరావు గుణవంతుడు సందేహంలేదు మరి రెండో పెళ్ళికి, అందునా తన భార్య చెల్లెల్ని చేసుకోడానికి అంగీకరిస్తాడా అని ''

నాకూ, అలానే తోస్తోంది అయినా, మీరోసారి వెళ్ళి రాకూడదూ ముఖతః మాట్లాడితేనే బాగుంటుందేమో

అలాగే చేదామంటావా ఏమో నా మనసు ఒప్పడంలేదు ముఖమెదట మాట్లాడేకన్నా ఉత్తరం వ్రాస్తే

'సమాదానం రాస్తాడంటారా!

'వ్రాస్తాడు నాకానమ్మకం వుంది అంతగా అయితే అప్పుడే వెళ్ళొచ్చు '

'అయితే ఇక బాగు దేనికి ఈ మాట చెప్పి భార్య లోపలికి వెళ్ళిపోయింది

సుబ్బారావుగారు టేబిల్ ముందు కూర్చుని రెండు అరటావుల సుదీర్ఘమైన లేఖ వ్రాశారు వ్రాయడం ముగిసేసరికి రెండు అశ్రు బిందువులు రాలి ఆ లేఖమీద పడ్డాయి ఇంకిపోతున్న ఆ కన్నీటి బిందువులను తువ్వాలుతో తుడిచి కాగితాలు మడతపెట్టారు పోస్టాఫీసుకు బయలుదేరి వెళ్ళారు

సరోజ ప్రక్క గదిలో పడుకుని శ్యామం ఇచ్చిన నవల చదువుతూంది తల్లి, దండ్రుల సంభాషణ ఆమెకు తెలియదు సుబ్బమ్మగారు వంటగదిలో దిగులుగా కూర్చుంది సరోజ చదవటం ఆపి పెరటిలోకి వెళ్ళడానికి బయలుదేరింది వంటగదిలో వున్న తల్లి వదనం చూచి ఎమ్మా అలా వున్నావే ఇంకా భోం చెయలేదా అని అడిగింది

నీ భోజనానికేమొచ్చెలేవే . సరేగాని, నీతో ఓ విషయం మాట్లాడమని నాన్న నాతో చెప్పారు

ఏమిటది?'

'ఇలారా కూర్చో ఇక్కడ '

సరోజ పీట వేసుకుని కూర్చుంది

నీవు, నేను చెప్పే విషయం విని తొందరపడి సమాధానం చెప్పకు ఓపిగ్గా, తరిగ్గా ఆలోచించు

'అసలు, అదేమిటో చెప్పకుండానేనా

'చెబుతానమ్మా నీవు చిన్నదానివి ఆవేశం సహజంగా వుంటుందని, భయపడుతున్నా.'

'సరే చెప్పు ' చిరాకుపడుతున్నట్టుగా అంది

'మరి ఇప్పుడు మన ఇంట్లో పెద్ద సమస్య నీ పెండ్లి విషయమే కదా?'

'అవును

మన కుటుంబ పరిస్థితి నీకు తెలుసు కదా?'

అవును '

'మనం కట్నాలు ఇవ్వలేం కదా

'అవునే, అవన్నీ నాకు తెలియనిదేముంది ఇంతకూ అసలు విషయం చెప్పనేలేదు ముఖం చిట్లించింది సరోజ

అదిగో ఆ చిరాకే కూడదన్నాను అయినా ఎందుకోగాని, నీ ముఖం చూస్తుంటే నాకు జాలి వేస్తోందే మీ అక్కయ్య మహాలక్ష్మిలాంటిది వెళ్ళిపోయింది కొడుకులు వున్నారన్న మాటేగాని ఏదీ పట్టించుకోరు వాళ్ళే సరిగా వుంటే ఈ అవస్థలుండేవి కాదుగా తల్లి కళ్ళు మళ్ళీ సజలమైనాయి డగ్గుత్తికతో మాట పెగలలేదు

సరోజ నిట్టూర్చింది తల్లి మనసు ఎందుకో దెబ్బతిన్నదని గ్రహించింది

'అమ్మా, ఊరుకోవే ఏదెలా జరగాలో అలాగే జరుగుతుంది అందుకే నేనూ నిశ్చింతగా వున్నాను మీరు ఏమీ అనుకోకపోతే నా అభిప్రాయం చెబుతాను

'ఏమిటది' అన్నట్టుగా తల్లి దీనంగా చూచింది

మీకు దిగులు అక్కరలేదే నేనసలు పెళ్ళిచేసుకోను ఆజన్మాంతం యిలానే వుండిపోతాను

ఈ మాటలకు తల్లి నిశ్చేష్టురాలైంది తలమీద పిడుగు పడినట్లయింది

అయ్యో రామా అంత మాటనకే తల్లీ నీకు పుణ్యముంటుంది అలాంటి అప్రాచ్యపు ఆలోచన కలలో కూడా రాకూడదు అలా చేస్తే కుటుంబం పరువు, ప్రతిష్ఠ వుండవే తల్లీ వుండవు

సరోజ మళ్ళీ నిర్విచారంగానే అన్నది

పరువుదేముందమ్మా, డబ్బుంటేనే పరువు

అలా అనకమ్మా డబ్బున్నా లేకపోయినా మనకు మాత్రం పరువే ప్రదానం తల్లీ నీవన్న మాటలు మీ నాన్న చెవిని పడితే చాలా బాధపడతారు

మరి నన్నేం చేయమంటావో చెప్పు నేను ఎంత ఆలోచించినా మార్గం కనిపించడంలేదు '

సుబ్బమ్మగారికి అసలు విషయం జ్ఞాపకం రాగా ఇలా అంది ,

'అమ్మాయ్! ఇటు విను మీ బావ ముత్యాలరావు గురించి నీ అభిప్రాయం ఏమిటి?'

ఈ ప్రశ్న సరోజకు మొదట బోధపడలేదు అయినా ఆలోచించకుండానే అంది -

బావ మంచివాడే ఏం ?'

'అది కాదమ్మా, నీ అభిప్రాయం తెలుసుకుందామని మరి మన స్థితిగతులను బట్టి ఆలోచిస్తే ' ఇక పైన మాట పెగలక ఇబ్బందిపడుతున్నట్టు ఆగింది కూతురుకు కొద్దిగా బోదపడినట్లుంది వెంటనే కళ్ళు పెద్దవి చేసుకుని, పెల్లుబుకుతున్న దుఃఖాన్ని అణచుకోడానికి ప్రయత్నిస్తూ

ఇంతకూ మీ ఉద్దేశమేమిటే నన్ను బావకిచ్చి పెళ్ళి చేయాలనేనా అదే నిజమైతే నా నిర్ణయం మారదు ఎటైనా వెళ్ళిపోతాను ఏ బావిలోనో అన్న మాటలను పైకి రానివ్వకూడదన్నట్టు, తల్లి లేచి కూతురు నోట మీద చేయి వేసింది తల్లి చేతిని ప్రక్కకు త్రోసివేసింది సరోజ దుఃఖం పొరలి వచ్చింది ముఖానికి చేతులు కప్పుకుని బావురుమనకుండా వుండలేక పోయింది

అమ్మా, సరోజా నేనేం చేసేది నాకు మాత్రం ఇష్టమా మీ నాన్నకు మాత్రం ఇష్టమా ఏది మనల్నిలా చేసింది ' తల్లికూడా శోకిస్తూనే అంది

'అమ్మా! నన్ను మీరింత హింస పెట్టకపోతే పుట్టగానే గొంతు నులిమి పారేయకపోయారా పీడ విరగడయ్యేది, ఆవేశంతో నే అంది

'నేనింతకన్నా ఏమి చెప్పగలను నీవు నా అంత దానివయ్యావు ఆలోచించుకోవే తొందరేముందని

ఇక ఒకటే ఆలోచన నాకు పూర్తిగా అర్థమైంది నేను కేవలం మట్టిబొమ్మను ప్రాణం వున్నా లేనట్లే లెక్క సరోజ కంఠస్వరం జీరబోయింది అక్కడ నుంచి లేచి, గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకుని మంచంమీద వాలిపోయింది

సుబ్బారావుగారు ఇంటికి తిరిగివచ్చారు. భార్య చెప్పిన విషయాలు విన్నారు అప్పుడె మళ్ళీ కూతురుతో మాట్లాడటం నిష్ప్రయోజనమని భావించి, పనిమీద బయటకు వెళ్ళిపోయారు

* * * * *

సరోజ వ్రాసిన లేఖ శ్యామం చేతిలో వుంది చూడగానే తడబడ్డాడు సంతకం మరోసారి చూశాడు అవును నిజమే నిజంగానే అది సరోజదే అతడికి ఆశ్చర్యం కలిగింది సరోజ తనకు ఉత్తరం వ్రాయడమా చిత్రంగా వుందే బొమముడి వైచి

అంతరాలు – అంతర్యాలు

చదవడం ప్రారంభించాడు మధ్యలో ఆగాడు మళ్లీ చదివాడు గుండె గతుక్కుమన్నట్లయింది ఎందుకోమరి పైకి ఇలా వ్యాఖ్యానించుకున్నాడు

ఈ రోజుల్లో ఆడపిల్లలకు పెళ్లి వద్దనడం ఓ ఫ్యాషన్ అయిపోయింది వరుడు నచ్చితే మాత్రం ఆ మూడు ముళ్ళు పడి అదేదో అయ్యేవరకు నిద్రకూడా పోరు ఈ మాటలనుకుని తనలో తానే నవ్వుకున్నాడు

సరోజ అంతరంగంలో దాగివున్న బాధ శ్యామానికి పూర్తిగా తెలియదు ఆ లేఖను అతి సామాన్యంగానే తీసుకున్నాడు తిరుగు జాబు వివరంగా వ్రాయకుండా ముఖతః మాట్లాడాలనుకున్నాడు అందుకే కాబోలు క్లుప్తంగా ఈ క్రింది విధంగా లేఖ వ్రాశాడు

మిస్ సరోజాదేవిగారికి - శ్యామం నమస్కృతులు మీ లేఖ అందింది చదివాను మీరిక్కడకు వీలు చూచుకుని వస్తే ముఖతః మాట్లాడదలచాను

సెలవు

శ్యామం

ఈ లేఖ వ్రాసి టేబిల్‌లో వున్న కవరు తీసి దానిలో పెట్టాడు ఈ రోజు పోస్టులో వెళ్లే ఉత్తరాలతో పాటు పంపాలనుకున్నాడు

తలయెత్తి చూడగా ఎదురుగా సరోజ ప్రత్యక్షం మరింతగా నివ్వెరపోయాడు శ్యామం తాను ఊహించని సంఘటన అది ఈసారి సరోజ వదనంలో బెదురుగాని నడతలో నదురుగాని కనిపించడంలేదు గంభీరంగాను దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లుగాను వుంది జుత్తు రేగిపోయి వుంది ఆహ్వానించకుండానే వచ్చి టేబిల్ ముందున్న కుర్చీలో కూర్చుంది

ఏదో జరిగి వుంటుందని శ్యామం భావించాడు కాని అదేమిటో గ్రహించలేకపోయాడు మొదటగా తానే అన్నాడు

మీ లేఖకు సమాధానం ఇప్పుడే రాశాను మీరు కూడా ఇప్పుడే వచ్చారు సంతోషం

సరోజ ఆకస్మికంగా ఓ మాటన్నది అది శ్యామం కూడా ఊహించలేనిది ఏమిటది?

శ్యామంగారు, నన్ను మీరు అని సంబోధించవద్దు నేను మీకంటే అన్ని విషయాల్లోనూ చిన్నదాన్ని అంతేకాదు నా మనసులోని భావాలన్ని అరమరికలు లేకుండా చెప్పాలని వుంది అందుకే ఇలా రిక్వెస్ట్ చేస్తున్నాను

సమాధానం చెప్పకుండా ముభావంగా చూచాడు శ్యామం

మరి నా రిక్వెస్ట్‌ను అంగీకరించినట్లేనా సరోజ విడిచిపెట్టలేదు

సరే శ్యామం ముక్తసరి సమాధానం

అయితే ఏది ఇటివ్వండి మీరు రాసిన లేఖ

శ్యామం ఉత్తరాన్ని ఆమె చేతికిచ్చాడు

సరోజ చదివి పెదవి విరిచింది కళ్ళు పైకెత్తి అంది అయితే ముఖతః ఏం చెప్పదలచారో చెప్పండి!

శ్యామం వదనంలో చిరుకోపం వ్యక్తమైంది అయినా వూరుకున్నాడు అన్నాడలా -

సరోజగారూ సారి సరోజా లోకం బహు విశాలమైంది విచిత్రమైంది కూడా

అంటే?

చెబుతున్నాను విను మరి మనం, మనకోసమే జీవిస్తున్నా లోకం మధ్య వున్నాం కాబట్టి లోకం కోసమే బ్రతుకుతున్నామేమోననిపిస్తుంది

'అంటే మీ అభిప్రాయం, ఈ లోకం వేసే కాటుకు బలి కావాలనా ? సరోజ ఆవేశం తగ్గలేదు

లోకం కాటు వేయదు లోకంలో వున్నవాళ్ళు కాటు వేస్తారు అందులోను కొందరే అందుకే తెలుపు - నలుపు వెలుగు - చీకటి గుర్తించి జీవితమార్గం ఎంచుకోవాలంటాను '

అయితే, నాకు లోకమంతా ఒకే రంగులో కనపడుతోంది నల్లగా కారు చీకటిగా

అదే మన భ్రమ

నాకు తెలియకడుగుతున్నాను తల్లిదండ్రులు కూడా, తమ బిడ్డ గొంతు కోయాలని ఆలోచిస్తారా నిజంగా అలా జరిగితే, అదెంత ఘోరం మీరు అంగీకరిస్తారా? సరోజ తన మనోవ్యధను మరో విధంగా వ్యక్తం చేసింది

తమ బిడ్డల గొంతులు కోయాలని ఏ తల్లిదండ్రులూ అనుకోరు కాని పరిస్థితులు అనుకూలించనప్పుడు మార్గాంతరంలేక కొన్ని నిర్ణయాలకు రావచ్చు

ఆ నిర్ణయాలు తమ పిల్లలకు సమ్మతం కాకపోతే

కాకపోతే ఇక పోరుపులు తప్పవు

అయితే మీరు ఏమీ అనుకోకపోతే ఓ మాటడుగుతాను


అడగండి


అదిగో మళ్లీ అండి అంటున్నారు

సరే అననులే

ప్రేమ అనే పదానికి అర్థం లేదా?

శ్యామం మరోసారి తత్తరపడ్డాడు సరోజ మనసు ఎందుకో





చెబుతున్నదనుకున్నాడు ఆ మనసు లేతది. ఆ మనసు మరింతగా గాయపడకుండా నెరపాదిగా చెప్పాలనుకున్నాడు

ఎందుకు లేదు. అయితే ఈ ప్రశ్న వెనుకగల నీ ఉద్దేశం నాకు పూర్తిగా అర్థంకాలేదు అయినా నాకు తెలిసినంతవరకూ చెబుతాను నిజానికి ప్రేమ అంటే వాత్సల్యం అని నా అభిప్రాయం ఎన్నవారి మీద వుంతవచ్చు. పెద్దవారి మీద వుంతవచ్చు సమ వయస్కులమీద వుంతవచ్చు వాస్తవానికి దీనికి మించిన ప్రేమగాని వాత్సల్యంగాని మరో అర్థంలో లేదనుకుంటాను

'మరి భార్యాభర్తల మధ్య?

అది వాత్సల్యమే అయితే. అది. దీర్ఘకాల సాహచర్యంలో అనేక అనుభూతుల ద్వారా, అభిప్రాయాల సంఘర్షణల మధ్య. ఆనందం. ఆవేదనల మధ్య సర్దుబాట్ల మధ్య క్రమానుగతంగా పెరుగుతుంది '

అయితే వివాహం కాకముందు. యువతయువకుల మధ్య ప్రేమ అనేదిగాని వాత్సల్యమనేది గాని సాధ్యంకాదా?

ఇది. అనుకున్నంత సులభంకాదు. వయసుకు చెందిన ఆవేశం. తెలియని ఆరాటం- వీటి ఫలితంగా ప్రేమించుకుంటున్నామనుకుంటారు బాహ్య సౌందర్య రూపం తప్ప అంతర్యాలు పూర్తిగా అర్థం కాని దశ అది అంతేకాక. వారి. వారి మనస్తత్వాల మీద కూడా అది ఆధారపడి వుంటుంది

అయితే సూటిగా ఓ మాటడుగుతాను చెప్పండి ఓ అమ్మాయి తనకు నచ్చిన యువకుని ప్రేమించడం తప్పంటారా?

అనను కాని నాకు తోచింది చెబుతాను విను మరి ఓ అమ్మాయికి, మరో అబ్బాయికి ఏదో ఒక సందర్భంలో పరిచయం ఏర్పడిందనుకుందాము వారు మొదట సహజ ధోరణిలోనే మాట్లాడుకుంటారు చనువు పెరిగేకొద్దీ పరస్పరం ఆకర్షించబడతారు అందుకు ఆలంబనమైనది వయసే. వారి పరిచయం స్నేహంగా మారుతుంది అప్పటినుంచి పరస్పరం వేరొక ధోరణిలో వ్యవహరిస్తారు ఒకరినొకరు శోధించడం ప్రారంభిస్తారు ఈ శోధన పర్యవసానం విడిపోవడానికో గాని, లేదా మరింత చేరువ కావడానికో గాని దారితీస్తుంది

'మరింత చేరువ కావడమంటే . '?

'జీవిత సహచరులు కావాలన్న కోర్కె జనించడమన్న మాట

ఆ కోర్కె సముచితమేగా

'నిజమే కాని అప్పటినుంచే అసలైన సమస్యలు ప్రారంభమవుతాయి అవి నిజానికి సమస్యలు కావు - పరీక్షలు. వ్యవహారం పెద్దల వరకు వెళ్ళినప్పుడు ఆర్థిక, సాంఘికపరమైన అనేక అవరోధాలు వస్తాయి. ఎంతో బలీయమైన స్థైర్యం. పట్టుదల వుంటే తప్ప వాటిని ఎదుర్కోనడం సాధ్యంకాదు కాలక్రమంలో యువతయువకులలో ఎవరో ఒకరు. అవరోధాలు తట్టుకోలేక మనోనిబ్బరం కోల్పోతారు అప్పుడు ఎలాంటి పరిస్థితి ఏర్పడుతుందో ఊహించు


మీరే చెప్పండి

వ్యవహారమంతా అభాసుపాలవుతుంది అమ్మాయి పరిస్థితి అయితే మరింత విచారకరంగా మారుతుంది ఆ స్థితిలో ఎలాంటి విపరిణామాలైనా రావచ్చు

'మీరు చాలా భయపెడుతున్నట్లుందే చూడగా

'నేనేమీ భయపెట్టడం లేదు నాకు తెలిసిన విషయాలు చెబుతున్నాను

అంటే మీరు చెప్పే పర్యవసానం ప్రేమకు అర్థం లేదని అది ఫలించదని అంతేనా?





కానే కాదు నిజమైన ప్రేమకు అర్థం వుంది ఆరాదన త్యాగశీలత, ధైర్యం– ఈ మూడింటితో మిళితమైనదే ప్రేమ దీనిలో ఏది లోపించినా అది ఏదో ఒక పరిస్థితిలో ఏదో ఒక దశలో భగ్నమవుతుంది అది సరేగాని నాతో ఈ రోజు చాలా విషయాలు మాట్లాడించావు ఇంతకూ నీ సందేహాలన్నీ తీరినట్లేనా ఇంకా ఏమైనా మిగిలివున్నాయా?

ఏమి లేవనుకోండి చివరిగా ఓ ప్రశ్న అడుగుతాను

అవశ్యం

శోభతో మీకు బాగా పరిచయం ఏర్పడిందా లేక ఇంతకు ముందు మీరు చెప్పినట్లుగా స్నేహంగానే మారిందా? ఇలా అని శ్యామం కళ్ళల్లోకి సూటిగా చూచింది

శ్యామం ఒక్క క్షణం షాక్ తిన్నాడు ఏదో తప్పు చేసిన వాడిలా తడబడ్డాడు అంతలోనే అతని వదనం గంభీరంగా మారిపోయింది

అవునా? నీవు కోరుతున్నది సమాచారమా లేక సందేహ నివృత్తా

రెండూను

శ్యామం నవ్వాడు

శోభ రెండు మూడుసార్లు నన్ను కలిసింది ఆమె సుకుమారంగా పెరిగింది హృదయం కూడా సుకుమారమైనదే

ఇతరులను హీనంగా చూస్తూ అవమానించేది కూడా సుకుమార హృదయమేనా?

శ్యామం ఈ మాటలకు ఖంగుతిన్నాడు ఎవరి గురించి ఈ విధంగా అంటున్నదీ అర్థం కాలేదు

శోభ ఎవరిని అవమానించింది?

నన్నే

"ఎందుకు?

ఎందుకో చెప్పాలనే వుంది కాని ఇప్పుడు చెప్పలేక పోతున్నాను అంటూ నిట్టూర్చింది సరోజ శ్యామానికి మతి పోయినట్లయింది మనసు కలవరపడింది

చెప్పు సరోజా చెప్పు విషయం ఏమిటి? నిగ్గదీసినట్లు అడిగాడు

శోభ ప్రస్తావన తెచ్చినందుకు క్షమించండి వెళ్ళొస్తాను అంటూ లేచింది సరోజ సజలనేత్రాలు చూచి ఆవేదన చెందాడు ఆ పరిస్థితిలో అతనికి మాట పెగలలేదు సరోజ తలవంచుకుని చరచర వెళ్ళిపోయింది వెళ్ళిపోతున్న ఆమెను చూస్తూ నిర్ఘాంత పోయాడు తలవంచి ఎడమ చేతిని నుదుటపై ఆనించి కళ్ళు మూసుకున్నాడు పూర్వాపరాలు లేని ఆలోచనలు క్రమంలేని ఆలోచనలు అతని మస్తిష్కాన్ని వేడెక్కించాయి మనసు ఎందుకో దెబ్బతిన్నది కూడా ఇలా ఎంతసేపు గడిచినదీ తెలియదు కాని శ్యామ్ అన్న మెల్లని పిలుపు వినిపించి విచాలన్ని తలయెత్తి చూచాడు ఎదురుగా శోభ ప్రత్యక్షం

ఆమెను ఆపాదమస్తకం ఓసారి చూచి మళ్ళీ కళ్ళల్లో చూపులు కాసేపు నిలిపాడు తైల సంస్కారంలేని జుత్తు చింపిరిగా రేగిపోయి వుంది వదనంలో విషాదం గూడు కట్టుకుని వుంది చూపులు నిర్లిప్తంగా నిస్తేజంగా వున్నాయి కళ్ళు, వాచిన కనురెప్పల బరువును మోయలేక పోతున్నాయి ప్యాషన్లు ఎక్కడా కనిపించటం లేదు సాధారణమైన దుస్తులే వున్నాయి శోభ రాణిగా అలంకరించుకోక పోయినప్పటికీ మేని బంగారువన్నె నిగనిగలాడుతూ కాంతులు వెదజల్లుతూనే వుంది

చిరునవ్వుతో ఆహ్వానించాలన్న ధ్యాసే కలగలేదు శ్యామానికి శోభ మెల్లగా అడుగులు వేస్తూ ముందుకు వచ్చింది ఆమె పాదాల చలనం శ్యామం మనసులో చలనాన్ని కలిగించింది అప్పటికిగాని తెలివి రానట్లుంది

కూర్చోండి అన్నాడు

ఈ మాట చెవిని సోకగానే శోభ మనసు చివుక్కుమంది ఎన్నడూ చూడని తెలియని అపరిచిత వ్యక్తి అన్నట్లుగా వుంది ఆమె కూర్చుంది కొన్ని క్షణాలు నిశ్శబ్దం శోభ గుండె లోతుల్లో నుంచి చెల్లుకుని వచ్చింది ఓ మాట –

క్షమించు శ్యామ్

నేనూ ఆమాటే అనాలనుకుంటున్నాను

తప్పు నాది కాదు మా ఐశ్వర్యానిది నన్ను అపార్థం చేసుకోవుగా నిన్ను దూరం చేసుకోలేను నన్ను నమ్ము శ్యామ్

ఐశ్వర్యంలో పుట్టి పెరిగావు నీ స్థానం కూడా అక్కడే నీ మనసు ఎక్కడవున్నా ఊహలు ఎక్కడ విహరించినా నీ ఉనికి ఐశ్వర్యం మధ్యనే వుంటుంది మరోమాట కూడా చెబుతున్నాను


నేను సామాన్య మానవుడినే సగటు మనిషిని అందరిలా, నాకూ బలహీనత లున్నాయి వాటిని నేను కప్పి పుచ్చుకుని, నన్ను నేను గొప్పగా చిత్రించు కోలేను ఆ బలహీనత కారణంగానే, నేను ఊహించని పరిస్థితిలో నా మనసు పరవశమైంది వై మరచిన క్షణంలో ఐ లైక్‌యు అన్నాను అందుకే క్షమించమని కోరాలనుకుంటున్నాను చివరి మాటలలో తొట్రుపాటు కనిపించింది

శోభ గుండెలు దిగజారిపోయాయి ప్రేమే కాదు అసలీ జీవితమే మిథ్యా!? అన్న భావం జనించింది హృదయంలో చివ్వున లేచిన సుడిగుండాలు కళ్ళల్లో ప్రత్యక్షమైనాయి

ఇలా అంటావని హృదయాన్ని ఇలా ముక్కలు ముక్కలుగా బ్రద్దలు కొడతావని నేను కలలో కూడా ఊహించలేదు శ్యామ్ అంటి ఆవేదనలో కూడా ఆవేశం వ్యక్తమైంది మళ్ళీ ఆమె అంది–

అవును నాదే పొరపాటు కాబోలు నేనే ఓడిపోయాను శ్యామ్ శ్యామ్ అన్న శబ్దం హీన స్వరంలో వెలికి వచ్చింది అది, ఆమె మనోఫలకంపై శాశ్వతంగా ముద్రపడింది కాబోలు చెదిరి చెరిగిపోలేదు కాబోలు కాసేపు కళ్ళు

ధారస పథం



కృషితో నాస్తి దుర్భిక్షం

ఈ సూక్తి చాలా ప్రసిద్ధమయినది యధార్థం కూడాను భూమి మిక్కిలి సారవంతమైనది కావచ్చును వర్షాలు బాగా పడి, నీటిపారుదల సౌకర్యాలు బాగా ఉండవచ్చును ఇట్టి సౌకర్యాలు ఉన్నప్పుడు వ్యవసాయం చేయనిదే పంటలు ఎలా పండగలవు? పంటలు లేకపోతే కరవు సంభవించి ప్రజలు తిండికి లేక శ్రమపడవలసి ఉంటుంది కదా! ఈ విషయాన్నే పయి సూక్తి తెలుపుతున్నది – వ్యవసాయం చేసి పంటలు పండిస్తే దుర్భిక్షం వుండదని ఒక్క వ్యవసాయం విషయంలోనే కాదు ఏ పనిని సాధింపదలచినా దానికి ప్రయత్నం ఎంతో అవసరం అందువల్లనే 'కృషి' అనే పదానికి వ్యవసాయమనే కాకుండా ప్రయత్నమనే అర్థం కూడా ప్రసద్ధమయింది

పిల్లలు పెద్దవాళ్లయాక వారికి బాధ్యతలు ఎక్కువ ఉంటాయి ఎన్నో పనులు నెరవేర్చవలసి ఉంటాయి అవి ప్రయత్నం లేనిదే జరగవు ప్రయత్నం చేసే అలవాటు చిన్నప్పటి నుండే ఉండాలి బాల్యంలో అన్నిటికంటే ప్రధానమైనది విద్య. అలంకరణం కాదు కొందరు విద్య మీద శ్రద్ధ చూపక, తమ తోటి పిల్లల కంటె మిన్నగా ఉండాలనే అభిలాషతో వక్రమార్గాలను అనుసరించి పరీక్షల్లో కృతార్థులవుతారు ఆ పద్ధతులు కూడా ఒకప్పుడు నిష్ప్రయోజనాలే అవుతాయి విద్యాశాలలకు వెళ్లుతున్నా, విద్యాభ్యాసంపయి శ్రద్ధ చూపక సంఘాలుగా చేరి తమ ప్రాథమిక హక్కులని కొన్నిటిని పచ్చువేసి, విద్యార్థులు వాటి కోసం సమ్మె చెయ్యడం, విద్యాలయాలు మూత పడడం జరుగుతూ ఉండడం మనం చూస్తున్నాము ఒక్కొక్కపుడు దౌర్జన్యానికి కూడా దిగడం జరుగుతున్నది దీనివల్ల విద్యా కృషి బాగా దెబ్బతింటున్నది . సాధారణంగా సినీమాలు కూడా కొంతవరకూ దీనికి అంతరాయం కలిగిస్తున్నవని చెప్పవచ్చును రేడియోలలోను, టి వి లలోనూ విజ్ఞాన సంబంధమైన ప్రశ్నోత్తరాలు వస్తున్నా అవి వినే వారు చాలా అరుదుగానే ఉంటారు విద్యాభ్యాసానికి పరీక్షల్లో నెగ్గడమే ముఖ్యం కాదు విజ్ఞాన సంపాదన ముఖ్యం దాని కోసం గట్టి కృషి కావాలి నూతన విషయాలను కనిపెట్టిన శాస్త్రవేత్తలు విధి విరామాలు లేకుండా రాత్రింబగళ్లు నిరంతర కృషి చేసిన సంగతి, చేస్తున్న సంగతి అందరికి తెలుసును ఒక్క విద్యా విషయంలోనే కాదు ఏ కార్యాన్ని సాదించదలచుకున్నా దానికి తగిన కృషి జరగాలి అప్పుడు అనుకున్న కార్యం తప్పక సిద్ధిస్తుంది అశ్రద్ధ, సోమరితనం కృషికి గొడ్డలి పెట్టులు

– బులుసు వేంకటరమణయ్య

అంతరాలు – అంతర్యాలు

ఘూసుకుంది మళ్లీ ఏదో జ్ఞాపకం వచ్చింది

నేను రాసిన ఉత్తరం చదవ లేదా?

ఉత్తరమా, ఏది రాలేదే.'

మళ్లీ పేగులు తెగిపోతున్నంత బాద కలిగింది శోభలో ఆ బాదలోనే అనుమానం కూడా జనించింది

నిట్టూర్పులో కలసి పోయిన మాటలు వెల్లడైనాయి,

నేను నిజంగానే పొరపడ్డానని బావిస్తున్నాను ఎంతటి మంచి వారికైనా ఎదటి వారి ఐశ్వర్యం చూస్తే ప్రిజుడీస్ కలుగుతుందని నాకు తెలియదు

ఈ మాటలు శ్యామం హృదయంపై సమ్మెట దెబ్బలు కొట్టాయి ఆ నాడు అక్కడ తండ్రి ఈ నాడిక్కడ కూతురు ఏమిటి విచిత్ర పరిస్థితి తాను కలలో కూడా ఊహించని, ఆశించని 'ఆశ' ఎందుకిలా శాపంగా మారింది

శోబా నేను అబద్ధాలు చెప్పాల్సిన అవసరం లేదు అని నేను సంజాయిషీ చెప్పనవసరం లేదు నీవు పైగా 'ప్రిజుడీస్' అన్న పదం వాడావు ఇంతకన్నా గొప్ప సర్టిఫికెట్ నాకేమి అక్కరలేదు ఆత్మాబిమానం వున్న వ్యక్తి ఎవరూ సహించలేని మాటఅది చాలు, శోబా, చాలు , ఇక నేనేమి మాట్లాడలేను దయచేసి '

ఆత్మాబిమానం మాకూ వుంది అయితే నటించడం మాత్రం చాతకాదు

హేళనపూర్వక మైన చిరునవ్వు పెదవులపై వెలిసింది

శ్యామం ఆపాద మస్తకం వణికిపోయాడు హెచ్చు స్వరంతోనే అన్నాడు–

శోబారాణి ' ఇంకా ఏదో అనబోయాడు గాని మాట పెగలలేదు కుర్చిలోంచి మాత్రం వెంటనే లేచాడు ఆ గదిలో నుంచి ఇద్దరిలో ఎవరో ఒకరు తప్పుకోవాలని అతని ఉద్దేశం కాబోలు శోబ లేచింది శ్యామం వదనాన్ని చూడకుండా వెళ్లిపోవాలని వెనుదిరిగింది రెండడుగులు గుమ్మం వైపు వేసింది అంతరాంతరాల్లో దాగి పదిలంగా వున్న ప్రేమానురాగాలు వెలికి వచ్చి, మనసును అల్లుకుపోయాయి అందుకే కాబోలు మళ్లీ వెనుదిరిగి శ్యామాన్ని చూచింది చూడకుండా వుండలేక పోయింది కుర్చిలో కూలబడి కుమిలి పోతున్న మూర్తి కనిపించింది మనసు కరగి పోయింది అయినా ఆమె మనసుపై ఆత్మాబిమానం సవాలు చేసింది అదే నెగ్గింది ఆమె కాళ్లు క్షణం ఆగి తొట్రుపడినా, అవి గుమ్మం వైపే కదిలాయి

శోబ జీవితంలో ఇదొక కొత్త మలుపే ఇది ఏ దిశలో పయనిస్తుందో మరి!?

(ఇంకా ఉంది)

నువ్వుకోరే న్యాయం

ఎం.వి.ఎస్.ఎస్.ప్రసాద్

"నేనింకా ఎంతసేపు వెయిట్ చెయ్యగలను సార్!? వచ్చి గంట దాటింది ఇలా ఒక్కొక్క పనికి గంటల తరబడి నిలబడితే మేము మిగతా పనులూ విషయాలు చూసుకోక్కరలేదా!? అన్నాడు శంకరం నిప్పులు గక్కుతూ నిజానికి ఆరోజు బ్యాంక్ ప్రారంభించి గంట కూడా కాలేదు

మీరు ముందలా కూచోండిసార్ అసలు ఏం జరిగింది!? ప్లీస్ కూచుని వివరంగా చెప్పండి' అన్నాడు బ్యాంకు మేనేజరు ముకుందరావు

నేను ఇంతసేపు ఏ పనికి వెయిట్ చెయ్యలేనుసార్ ఏదో ఐదు నిమిషాలు పది నిమిషాలు అయితే ఫరవాలేదు కానీ ఒక పూటల్లా కూచోమంటే మాత్రం కష్టం కంప్లెంటు బుక్కు ఇలా ఇవ్వండి నేను కంప్లెంట్ రాయదలుచుకున్నాను

సార్ ఇంతకీ మీరెందుకొచ్చారు ఏమిటి చెప్పారుకాదు మీ పని వెంటనే చేయిస్తాను

డ్రాఫ్టు తీసుకుందామని వచ్చాను ఎవరో చలపతి అట ఏ పని చేయకుండా కాలం నెట్టేస్తున్నాడు విషయం అడిగితే సరిగ్గా సమాదానం కూడా చెప్పడంలేదు

ఓహో!! అతనా!? అతనికి పాపం ఈమధ్య ప్రమాదంలో భార్యా చాలాకాలం తరువాత పుట్టిన పిల్లాడు చనిపోయారు బాగా క్రుంగిపోయాడు ఏదో జీవచ్ఛవంలా బతుకుతున్నాడు నేను చెపుతానులెండి

బాగానే ఉంది మీరు చెప్పేది మరి అటువంటివాడు బ్యాంకుకి వచ్చి మా ప్రాణం తీయడం ఎందుకు!? అతనుసరే ఆ పక్కగా కూచున్నాడు అతను మహ పొగరుగా మాట్లాడుతున్నాడండి

ఎవరూ!! తెల్లగా సన్నగా పొడవుగా ఉంటాడు అతనేనా?

ఆఁ!

అతను చాలా మంచివాడండి పని కూడా చాలా బాగా చేస్తాడు

కాకిపిల్ల కాకికి ముద్దని మీ స్టాఫ్‌ని వెనకేసుకొచ్చి మీరలాగే చెప్తారు మా బాధలు మీకేమి అర్థమవుతాయి!? ఎనివే నేను కంప్లెంట్ రాసే తీరుతాను

చూడండి మిస్టర్ !?

శంకరం

ఆఁ! శంకరం నేను అతనిని మందలిస్తాను అతనికి కొంచెం పని వత్తిడి ఎక్కువ అవడంవలన కొంచెం చిరాకు పడుంటాడు అనతిపాటికి మీ పని అయిపోయే ఉంటుంది అంటూ ముకుందరావు ప్యూనుని పిలిచాడు

ఇంతకీ మీదే ఊరు డ్రాఫ్టు సార్? ఎంత అమౌంట్!

హైదరాబాద్ ఏభైయి రూపాయలు

ప్యూనుకి వివరాలు చెప్పి పంపించాడు ముకుందరావు "మీ స్టాఫంతా షికార్లు కొడుతూంటే మీరు చూస్తూ ఊరుకుంటారేమిటి? ఒక్కళ్ళు కూడా పట్టుమని పది నిమిషాలు సీట్లో కూచోరు మీరు బుక్కు ఇవ్వండి లేకపోతే పైకి రాయాల్సి ఉంటుంది' అన్నాడు శంకరం

ముకుందరావుకి చాలా కోపం వచ్చింది అయినా నిగ్రహించుకున్నాడు తనమీద, తన అజమాయిషీమీద కామెంటు ఆయనకి చాలా బాధ కలిగించింది అంతలో ప్యూను-డ్రాఫ్టు తీసుకువచ్చి శంకరం చేతిలో ఉంచాడు

మీ పని అయిపోయింది కదాసార్. ఇంకెందుకు పోనియ్యండి: ఈసారి ఎప్పుడూ ఆలస్యం అవదని నేను హామీ ఇస్తున్నాను బతిమాలే ధోరణిలో అన్నాడు ముకుందరావు

నో నో! ఐ కాంట్ టోలరేట్ సచ్ ఇన్‌డిసిప్లిన్ మాలాంటివాళ్ళు అలా చూస్తూ ఊరుకున్నంతకాలం మరీ పెచ్చు మీరిపోతున్నారు క్రమశిక్షణ చాలా ముఖ్యం సార్


సార్ మీరు ఇప్పుడు అతనిమీద కంప్లెంట్ ఇస్తే అతని జీవితం నాశనం అయిపోతుంది ప్రమోషన్ వచ్చే సమయం ఇటువంటి పరిస్థితుల్లో ఏదైనా రిమార్కు వస్తే కష్టం అతను పాపం చాలా పేదవాడు దాదాపు వారాలు చేసుకుని చదువుకుని పైకి వచ్చాడు ప్లీస్ ఈసారికి వదిలేయండి అతని తరఫున నేను క్షమాపణ చెప్పుకుంటున్నాను సరేనా


శంకరంలో ఎటువంటి మార్పు లేదు

మీరింతగా చెప్పినా వినకపోవడం ఏమి బాగుండలేదు మీరూ ఒకసారి ఆలోచించండి అనవసరంగా

మీరు పుస్తకం ఇస్తారా పైకి రాయమంటారా!?

ముకుందరావుకి సహనం నశించిపోయింది





"ఇదిగో తీసుకోండి" అంటూ ఒక పుస్తకం ఇంచుమించు గిరాటు వేసాడు ముకుందరావు.

శంకరం అందులో గబగబా ఏదో రాసేసి గర్వంగా మేనేజరు రూము బయటకు నడిచాడు.

* * * * *

శంకరం తన ఆఫీసు చేరేసరికి కేంటీనులోకి వెళ్ళి టీ తాగాలనిపించింది. కేంటీనులో అతనికి కంట్రాక్టరు కాంతారావు కనిపించాడు.

"హలో కాంతారావుగారూ ఏమిటి మధ్య కనిపించడంలేదు" అన్నాడు శంకరం నవ్వుతూ.

"ఏముందిసార్. ఈమధ్య పనులేమి ఉండడంలేదు. అందుకే ఇటుకేసి రాలేదు. మీ రెక్కడికో వెళ్ళి వస్తున్నట్టున్నారు!?"

"నేనా బ్యాంకికి వెళ్ళానండి. అబ్బ! ఒక పట్టాన పని అవదండి. చిన్న పనికి గంట పట్టింది.

"నేనూ అలాగే బాధపడుతున్నానండి బాబూ"







"బాధపడి ప్రయోజనం ఏముంది పరిష్కారమార్గం ఆలోచించాలి గాని"

"మీరనేది నాకు అర్థం కావడంలేదు"

"అదేనండి శుభ్రంగా కంప్లైంట్ వదేసి వచ్చా. లేకపోతే జనానికి బొత్తిగా డిసిప్లిన్ లేకుండా పోతోంది. అసలు డ్యూటీ అంటే లక్ష్యం లేదు. ఆ వచ్చేవాళ్ళూ మనలాంటి మనుషులే అనుకోరు. గంటల తరబడి నిలబెట్టి వినోదం చూస్తారు."

"మీరు చెప్పేది రైటే! ఏ ఆఫీసులోనూ ఒక్క పని అయి చావడంలేదు.... అన్నట్టు నేను మండల ఆఫీసుకు వెళ్ళాలండోయ్" అంటూ బయలుదేరాడు కాంతారావు.

శంకరం హుషారుగా ఈల వేసుకుంటూ తన డిపార్టుమెంటు కేసి నడిచాడు.

లోపల అడుగు పెడుతూనే "సార్ మిమ్మల్ని పర్సనల్ మేనేజరుగారు రమ్మన్నారు" అన్నాడు ప్యూను.

"ఎందుకు చెప్మా" అనుకుంటూ ఆయన రూములోకి నడిచాడు శంకరం.

"మిస్టర్ శంకరం! మీరు సీటులో లేరట. ఎక్కడికి వెళ్ళారు!?"

"నేను... నేను ఏదో అర్జంటు పనిమీద బ్యాంకుకి వెళ్ళాను సార్"

"ఎవరి పర్మిషన్ తీసుకు వెళ్ళారు!??"


"అదే.... వెంటనే వచ్చేస్తానుకదా అని...." నసిగేసాడు శంకరం.

"జి. యమ్. గారు మీరు లేనప్పుడు ఇన్‌స్పెక్షనుకి వచ్చారు. ఏవిధమైన పర్మిషన్ లేకుండా మీరు వెళ్ళారని ఆయనికి తెలిసింది.... సారీ... మిమ్మల్ని సస్పెండ్ చేయమన్నారు" అంటూ పర్సనల్ మేనేజరు సస్పెన్షను కాగితం శంకరంకి అందించాడు. శంకరం కాళ్ళకింద భూమి క్రుంగిపోతున్నట్లు, అంతా గిర్రున తిరుగుతున్నట్టు అనిపించింది. అయోమయంగా రూము బయటకు నడిచాడు అతను. □


మా నాన్న నాకు లగ్జరీ బస్ గానీ లారీగానీ కొనిస్తాడనుకున్నా! చివరికి స్కూటర్ కూడా కొనివ్వలేదు - అందుకే అందుకో ఈ ట్రాన్సిస్టర్!
పండుగ కానుకగా ట్రాన్సిస్టరు ఇస్తూంటే అట్లా పారిపోతారేవిటి అల్లుడుగారూ!
టెర్రరిస్టులూ-
*ట్రాన్సిస్టర్లూ!
ఈ కుంభకర్ణుడి చుట్టూ వంద ట్రాన్సిస్టర్లు పెడితే - దెబ్బకి లేచి కూచుంటాడు!
ఇవన్నీ తిరిగొచ్చిన నా రచనలు - ఏం చెయ్యాలో తోచక ట్రాన్సిస్టర్ని అక్కడ పెట్టాను!
* బాంబులు

కట్నపిశాచికి మరో యువతి బలి !

1981లో చండిమర్ పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి యం యస్సీ ఫస్టున ప్యాసవడమే గాక బంగారు పతకాన్ని కూడా పొందిన సునితా దయాళ్ అనే ఆమె కట్నపిశాచి వల్ల చనిపోయిందట యం యస్సీ పాసయిన ఆమెకు సంజయ్ అనే అతనితో వివాహం జరిగిందట ఆనక బరేలి బ్యాంక్ ఆఫ్ బరోడాలో ప్రొబేషనరీ ఆఫీసరుగా వుద్యోగం వచ్చిందట ఆమె పెళ్ళి కామె తండ్రి 80 వేలు ఖర్చుపెట్టాడట తనకు వో మారుతి కారు కావాలని ఆమె భర్తా కూతురు పెళ్ళికి డబ్బు కావాలని ఆమె అత్తమామలూ ఆమెను ప్రతి రోజూ హింసించేవారట మార్చి 27 న ఆమె మరణించినట్టు ఆమె భర్త పోలీసులకు చెప్పి ఆమె ఆత్మహత్య చేసుకుందని ఫైలు క్లోజ్ చేయింప చూశాడట రాజకీయ నాయకులలో కొందరు పెద్దల అండదండలతో అతడా పని సునాయాసంగా చైబోయాడట సునిత తలిదండ్రుల ఎర్యాదును పోలీసు ఖాతరు చేయలేదట దాంతో బరేలి పౌరులు వూరేగింపుగా వెళ్ళి ఆ పోలీస్స్టేషన్ మీద దాడిచేస్తే వారు తప్పనిసరైన స్థితిలో ఆమె భర్తను అత్తమామలనూ అరెస్టు చేశారట



అత్తింటి బాధలు పడలేక ఆత్మహత్య!

ఎమ్మిగనూరు చిన్నతుంబళంకు చెందిన 24 ఏళ్ళ లక్ష్మి అనే వివాహిత ఏడేళ్ళయినా తాను సంతానవతి అవలేదని అనునిత్యం మధన పడుతూ వుండేదట దానికి తోడు ఆమె అత్తమామలు ఆమెను కాల్చుకు తినేవారట అంతేగాక తన భర్త నల్లన్నను వేరే పెళ్ళి చేసుకోమని బలవంత పెట్టేవారట ఈ బాదలు, మానసిక వ్యధా భరించలేక ఆ లక్ష్మి ఆత్మహత్య చేసుకున్నదట

నటి ప్రమీల తండ్రి ఆత్మహత్య!


నటి ప్రమీల తండ్రి అమల్‌దాసుకు చాలాకాలంగా మత్తుపదార్థం ఇంజక్షను చేసుకుని ఆ మైకంలో పడుండడం అలవాటుండేదిట అది రానానూ ఎక్కువయినందు వల్ల ఆయనకు డబ్బు దొరక్కుండా కట్టుదిట్టం చేశారట దాంతో ఆయనకు నిరాశపుట్టి ఆ మత్తు లేకుండా జీవించలేక 11వ తేది రాత్రి వురిపోసుకు ఆత్మహత్య చేసుకున్నాడట ఆయనకు 57 ఏళ్ళట


ఆస్ట్రేలియాలో హీనమైన మగబ్రతుకు!

ఆస్ట్రేలియాలో రానానూ మగ పుట్టుక హీనమయి పోతోందట అక్కడ స్త్రీలు తమ భర్తలను కొట్టడం ఎక్కువవుతోందట భార్యల చేత తన్నులు తినలేక, మార్గాంతరం లేని దీన భర్తల గోడు ఎక్కువవుతోందట వీరు నిజగృహాలలో తమ తమ భార్యల బాధలను విషం మ్రింగినట్టు మ్రింగి, గిజగిజలాడి, బయటకు చెప్పాలేక మింగాలేక ఛస్తున్నారని వో విద్యావతి తన సర్వేలో ప్రకటించిందట!

సీరియల్

ప్రతిభ





డాక్టర్ ముదిగొండ శివప్రసాద్

(గతసంచిక తరువాయి)

11

భవభూతి వాత్స్యాయన శర్మ కోసం రామగాధను నృత్య రూపకంగా రచించాడు అందులో పాటలు, దరువులు, పద్యాలు ఉంటాయి వాత్స్యాయన శర్మ దానిని విని ఎంతో సంతోషించాడు ఒరే నాయన! ఇందులో రావణాసురుని పాత్ర నాకెంతో నచ్చింది దాన్ని అభినయించాలని వుంది " భవభూతి నవ్వి శర్మా! తప్పకుండా నీ కోర్కె నెరవేర్చుకో! ఒక్క మాట విను ఒక పాత్ర నటించడమంటే ఏమిటి? నటుడు ఆ పాత్ర స్వభావంతో, అనుభూతులతో కొంతకాలం జీవించడం అన్నమాట నీవొక దుష్టపాత్ర తీసుకొన్నావనుకో! దాని కోసం తరచూ రిహార్సల్ చేస్తుంటావు ఆ పాత్ర స్వరూప స్వభావాలను మననం చింతనం ధ్యానం చేస్తుంటావు ఇందువల్ల నీకు తెలియకుండా నీవు ఆ పాత్రలో తాదాత్మ్యం చెందుతావు ఆ పాత్ర యొక్క మానసిక స్థితి నిన్ను ఆవహిస్తుంది ఫలితంగా నీవే ఆ పాత్రగా మారే ప్రమాదం వుంది అందుకే నటయోగులు ఉత్తమ పాత్రలనే ఎన్నుకొని అందులో పరకాయ ప్రవేశం చేసి ఆ పాత్రల ద్వార తమ జీవుని తరింప చేసుకొంటారు

భేష్! చాల బాగా చెప్పావు అందుకే నేను రావణాసురుని పాత్రనభినయిస్తాను మన నాటకంలో రావణాసురుడు దుర్మార్గుడు కాదు సత్పురుషుడు అతడు సీతను జగన్మాతగా ఉపాసిస్తుంటాడు కాబట్టి ఆ పాత్ర ధారణతో నాలోని కామ వాసనలు నశించి సత్పురుషుని కావడం ఖాయం అని నవ్వాడు

ఔను అలాంటప్పుడు యోగ్యమైన వ్యక్తినే సీత పాత్రకు ఎన్నుకోవాలి

ఆ మధ్య ఆండాళ్ నాతో పాటు నటిస్తానన్నది ఆమెను సీత వేషం వేయమంటే సరి అవసరాన్ని బట్టి ఒకటి రెండు నృత్య రూపక ఘట్టాలు సందర్భోచితంగా వ్రాసి పెట్టవచ్చు కాకుంటే ఒకటి ప్రమాదం నేను రావణాసురుని పాత్రలో తాదాత్మ్యం చెందగలనేమో– కాని ఆమె సీత పాత్రలో తాదాత్మ్యం చెందలేక పోవచ్చు నేనీ సర్వ సృష్టిని చూసి శివమయంగా భావించి తూర్పు కొండలు పానవట్టంగా, సముద్రం అభిషేక జలంగా సూర్యుడు దీపంగా, చంద్రుడు శృంగార నీరాజనంగా వెన్నెల విభూతిగా భావిస్తే ఆమె వెన్నెలను చందనంగా తనను తాను ఒక రతీదేవిలా భావించుకోవచ్చు అప్పుడే వస్తుంది డేంజరు

వాత్స్యాయన శర్మా! పెద్దగా అరిచాడు భవభూతి అతనికి సుధారాణి చెప్పిన సంభాషణ – ఆ నాటి అర్ధరాత్రి ప్రతిభ గురుపాదస్వాముల మధ్య జరిగినది– గుర్తు కొచ్చింది వాత్స్యాయన శర్మ నివ్వెరపోయి భవభూతి వంక చూసి ఏమైంది భవభూతి

ఏం లేదు ఏదో గుర్తు కొచ్చింది

వాత్స్యాయన శర్మ భవభూతి వంక తెల్లపోయి చూశాడు

ఈ నాటకం రిహార్సలు చేయడానికి నీ విక్కడే రాత్రింబవళ్ళు ఉండవలసి వస్తుంది నా దింకో కోరిక ఎటు దిరిగి ఈ నాట్యాలయం కోసం మనం చిక్కడపల్లిలో ఒక ఇంటిని తీసుకొన్నాం కాబట్టి ఇందులోనే వుండడం అన్ని విధాలా శ్రేయస్కరం నీ గదిని ఖాళీ చేసి సామానుతో ఇందులోకి వచ్చేసెయ్

వద్దు శర్మ! ఇప్పుడు నేనుంటున్న ఇల్లే నాకు బాగా నచ్చింది పోలీసు చర్యకు ముందు అది ఎవరో నవాబులుండే ఇల్లు దేశ విభజన తర్వాత వారు పాకిస్తాన్‌కు వెళ్ళి పోయారు ఇప్పుడు ఆ యింటికి ఎవ్వరూ వెల్ల వేయించే స్థితిలో లేరు పడిపోయిన గోడలు కారే పైకప్పు నాతో పాటు గబ్బిలాలు మరి కొన్ని జీవరాసులు అద్దె కట్టకుండానే కాపుర ముంటాయి రాత్రి పూట ఆ చుట్టూ దయ్యాలు కూడ తిరుగు తుంటాయని ప్రతీతి అందుకే నాకా యిల్లు బాగా నచ్చింది

వాత్స్యాయన శర్మ నవ్వి ఒరే నాయన! నీ విప్పుడు వెనకటి బవభూతివి కావు మహానటుడు వాత్స్యాయన శర్మ – మహానర్తకి అరంగేట్రాల ఆండాళ్ కలిసి నటించే మహానాటకానికి రచయితవు నీ పేరు ప్రఖ్యాతులు విశ్వ విఖ్యాతం కాబోతున్నాయి అటువంటప్పుడు నీ వా దయ్యాల కొంపలో ఉండడం ముందు

జరిగిన కథ–13: ప్రతిభకి హైదరాబాదులో భవభూతి పరిచయం అవుతాడు వాత్స్యాయన శర్మ 'విపంచి' అనే కవుల కాలేజీ ప్రారంభిస్తాడు దానికి ప్రిన్సిపాల్ అరంగేట్రం ఆండాళ్ బవభూతి రాసిన క్షీర సాగర మథనంలో మోహిని పాత్రను అభినయించడానికి ప్రతిభ అంగికరిస్తుంది ప్రతిభ, ఆమె బృందం ద్రాక్షారామంలో ప్రదర్శన ఇచ్చేందుకు బయలుదేరి వెళ్లారు వారితో పాటు భవభూతి కూడా వెళ్ళాడు ప్రతిభ అద్భుతంగా ప్రదర్శన ఇచ్చింది భవభూతికి పారిజాతమ్మ ఆనందవల్లి కథ చెపుతుంది ప్రతిభ ఆనందవల్లి కూతురని వినికిడి బెంగుళూరు వెళుతున్న సుధారాణిని భవభూతి వెంబడించి ఆమెను కలుసుకుంటాడు సుధారాణి తన కథను భవభూతికి చెప్పి గిరిజ తన కూతురని చెపుతుంది కవుల కాలేజి వల్ల అప్రదిష్ఠ వస్తున్నదని బవభూతి వాత్స్యాయనశర్మతో అంటాడు సుధారాణి ప్రతిభ కథను భవబూతికి చెప్పడం మొదలుపెట్టింది అమెరికాలో గురుపాదస్వామి ప్రారంభించిన స్కూలుకి పోటీగా ఒక నాట్యాలయాన్ని ప్రారంభించాలనే సంకల్పంతో ప్రతిభ ఆదేశంమీద తాను విదేశాలకు వెళుతున్నట్లు సుధారాణి బవభూతితో చెప్పింది

మా కవమానం."

"శర్మా! ఇప్పుడు నువ్వు కవుల కళాశాల పెట్టిన చోట గోడలన్నీ విప్లవ కవిత్వాలతో, ప్రశంసా పంచ రత్నాలతో, పెళ్ళిళ్ళ పద్యాలతో హోరెత్తుతున్నాయి. నేను కవిత్వపు ఘాటుని భరించ లేను. అయినా నా దగ్గర ఏమి సామానుంది కనుక. ఏ మూల పెట్టుకున్నా సరిపోతుంది. అన్నట్టు నీకో విషయం తెలుసా? రేపు సాయంత్రం సికింద్రాబాదులోని గుజరాత సేవా మండల్ వారి హాల్లో మాధురిపటేల్ వివాహ సందర్భంలో ప్రతిభ నాట్యం ఏర్పాటు చేశారు. దానికి మనమంతా వెళదాం."

"అలాగే! నువ్వీలోపల ఇక్కడికి వచ్చేసెయ్."

"చెప్పానుగదా! నా దగ్గర సంచులు లేవు. సంచయాలు లేవు. భౌతికమైన వస్తువుల మీద వ్యామోహం పెరిగిన కొద్దీ మానవుడు రసలోకానికి దూరం అవుతూ వుంటాడు. రసానుభూతికి లోనై సహృదయుడైన కొద్దీ అతనిలో ఆధ్యాత్మిక చైతన్యం వికసిస్తుంది. అది ఎంత ఎత్తున వికసిస్తుందో ఆ స్థాయిలో అతనిలో భౌతిక వాంఛలు తక్కువవుతూ వుంటాయి. ఇదొక రహస్యం."

భవభూతి వాత్స్యాయన శర్మ చెప్పినట్లే చేశాడు. తన మకాము కవుల కళాశాలకు మార్చాడు. మరునాడు అనుకున్న ప్రకారం వారిరువురు గుజరాత సేవా మండల్‌లో ప్రతిభ నృత్యం చూడడానికి వెళ్ళారు. మాధురి పటేల్ తండ్రి గుజరాత్ రాజధాని అహమదాబాద్‌లో బట్టల మిల్లుల యజమాని. పెళ్ళి అంగరంగ వైభోగంగా చేయించాడు. ఒక్క ప్రతిభకే పదిహేను వేలు ఇచ్చాడు. నట్టువాంగం వారికి వేరే పారితోషికాలు, బట్టలు ఇచ్చాడు.

ప్రతిభ పరవశంగా నాట్యం చేస్తుంది. ఆమె ప్రదర్శనకు ప్రేక్షకులంతా మంత్రముగ్ధులై లౌకిక స్పృహను కోల్పోయి రస జగత్తులో విహరిస్తున్నారు. సంప్రదాయికంగా చేసే ఐటమ్స్ అన్నీ ఆమె అభినయించింది. తర్వాత ఆనాడు ప్రత్యేకంగా "కొలువంజి"ని ప్రదర్శించింది. ఈ ప్రదర్శన ఈమె బెంగుళూరులో ఉన్నప్పుడు నేర్చుకుంది. "బిరాన ఎఱుకల సరోజ ముఖి సుందరంబుగ వచ్చెన్. అరలేక మా ఎఱుక విన శ్రీకర లోసగు న ధరణి జనులకని ఎఱుకతతా వచ్చెను. అవ్వో అవ్వ. ఎఱుకతతా వచ్చె ఎల్లలోకపు జనులు ఎంతో పొగడుచును. ఎఱుకే సర్వ జగంబులు. ఎఱుకే ఇహపరములు ఆత్మ ఎఱుకే పుణ్యము. ఎఱుకే పాపంబును. న ఎఱుకే నరకంబు. ముక్తి ఎఱుకే ఎఱుక" అని ఎఱుకలసాని సభా ప్రవేశం చేసింది. అప్పుడు హాస్యగాడు వచ్చి "కల్కిరో! నీ ఊరేది? నీ విభుని పేరేమి? నీ సవతులు సుతులు కుల గోత్రముల గురించి వివరించవమ్మా" అని ప్రశ్నించినాడు. అప్పుడు ఎఱుకసాని కులము గోత్రము నామ రూపములు మొదలుగా గలవు. ఈ సమస్త జగంబు మిథ్య గదా. సమాధి సమయంబున




కులగోత్ర నామ రూపంబులు గల ఈ ప్రపంచము శూన్యము అందువల్ల మా బోటి ఎఱుకల వారికి ఊరేడది? పురమేడది? పేరేడది? ఇల్లేడది? అని సమాదానమిచ్చింది

అ తర్వాత ఎఱుకలసాని పాత్రతో వేదాంతం చెప్పించడం ఈ ప్రక్రియలో ని ప్రత్యేకత ఈ కొఱవంజి ప్రదర్శన హైదరాబాదు వాస్తవ్యు లింతకు ముందు చూచి ఎరుగరు ఆమె హావ భావ అభినయ నైపుణ్యాలకు ప్రేక్షకులు చిత్తరువులయి పోయారు అందరి కళ్ళు ప్రతిభ మీదే ఉన్నాయి ఆమె మాత్రం నటనను యాంత్రికంగా చేస్తున్నది తనకు ముందు వరుసలో కూర్చుని యున్న పెళ్ళి కొడుకును, పెళ్ళి కూతురును పరీక్షగా చూస్తున్నది కొద్ది క్షణాలలో నే ఆమె స్త్రీ సహజమైన వైవాహిక వాంచ రెక్కలు విప్పుకొంది పెళ్ళికూతురు స్థానంలో తను కూర్చుని వున్నట్లు ఊహించు కొంది ప్రతిభకు కళ్యాణపు వేడుకలు చేశారు కాళ్ళకు పారాణి , కండ్లకు కాటుక, బుగ్గకు చుక్క పెట్టారు బంధువులు, ముత్తైదువలు అంతా ఆనందోత్సాహాలతో సమావేశమయ్యారు అత్తరు, పన్నీరు, మంచి గందము చిలకరిస్తున్నారు ప్రతిభకు పట్టుచీర కట్టారు పూల జెడ వేశారు ఆమెను ఆశీర్వదించుటకోసం దివ్య నర్తకి గణమంతా భూలోకానికి దిగి వచ్చిందా అన్నట్లు ఎందరో నృత్య కళాకారిణులు ఆమెపై అభిమానంతో పెండ్లి పందిరికి విచ్చేశారు ఈ శుభ సందర్భాన్ని పురస్కరించు కొని దేశ విదేశీ ప్రముఖు లెందరో సందేశాలను పంపారు పెళ్ళికొడుకు అతిలోక సుందరుడు అతనికి తన మీద ఎంత ప్రేమో, తన కళ మీద అంత అభిమానం ప్రతిభ తన మన్మధ సామ్రాజ్యానికి అధినేత కాబోతున్న ఆ అపురూప కళామూర్తి వంక ఓర చూపుతో మందారపు రేకుల చిరునవ్వులతో చూచింది అతనిలో ఎవరివో పోలికలు కనబడుతున్నాయి ఎవరివి ఆ పోలికలు?

ఎవరు అతడు? మరెవరో కాదు బవభూతియే! అతడొక రసలోకానికి అదిపతి తాను నాట్యలోకానికి మహారాజ్ఞి దూరంగా సంప్రదాయికమైన సంగీతాన్ని సన్నాయి కళాకారులు వినిపింప చేస్తున్నారు మంగళ వాయిద్యాల మధురిమల నాట్యం, గానం నాదం అభినయం ఓతప్రోతమైనాయి పురోహితులు తెలుగు వారి పద్ధతిలో వైవాహిక మంత్రాలు పఠిస్తున్నారు. ఇది కేవలం రెండు శరీరాలను కలిపే ప్రయత్నమేకాదు రెండు ఆత్మలను సన్నిహితం చేసే యత్నాలు అవిచ్ఛిన్నంగా ప్రజాతంతువు కొనసాగే కోసం గృహస్థాశ్రమాన్ని స్వీకరించేందుకు నీ కర్తృత లభిస్తున్నదని ఆ మంత్రాల అర్థం నలుదిక్కుల నుండి గులాబీరేకులు ఆశీర్వాద అక్షతలు ప్రతిభ మీద వెదజల్ల బడుతున్నాయి కళావాణి నర్తించే నాట్య మయూరి మీద జలజల రాలిన లతాంతాల వలె ఈ అక్షతలు పడుతున్నాయి సూత్రధారణ తలంబ్రాలు ఉంగరానికి పాత్రలో అన్వేషణ నాగవల్లి, శేషహోమం ప్రతిభ రసలోకంలో విహరిస్తుంది ఊహాగాన సంచారం కొనసాగిస్తుంది ఆ పెండ్లి పందిట్లో వేరే వధూవరులు లేనట్లు తానే వదువైనట్లు మానసికంగా చిత్రించుకుంది

ఈ విషయం ఆ సభ మొత్తంలోను ఒక్క బవబూతికి దప్ప మరెవరికి తెలియలేదు అందరూ ఆమె నటనకు ముగ్ధులైపోయారు కాని బవబూతి మాత్రం ప్రతిభ తన కొరవంజి పాత్రలో తాదాత్మ్యం చెందలేదని అభ్యాసానుభవం వల్ల యాంత్రికంగా నర్తిస్తుందని గ్రహించగలిగాడు


ఎరుకాడకే బొట్ట ఎరుకాడ కమ్మా– ఎరుకాడగదే, నీకు ఎరుక చెసెదను, పాల సముద్రాన పవళించు స్వామి శ్రీరంగనాద, నీ శరణందునయ్య శరణు శరణో దేవ శరణయ్య నీకు ముల్లోకముల తల్లి ముద్దు భ్రమరాంబ మల్లికార్జున స్వామి తోడు రావయ్య శ్రీ కాళహస్తీశ! చిన్మయ రూప! జ్ఞాన



ప్రసూనాంబ వెంట నిలువమ్మ! మధుర మినాక్షి, కంచి కామాక్షి, కాశీ విశాలాక్షి, అలంపురం జోగులాంబ మిరందరు నా వాక్కున నిలువరో! వాక్కియరే అవ్వ వాక్కియరే అని సోది చెప్పే ప్రహసనాన్ని నరుకుతుంది భవభూతి ఆమె వైపు వింతగా చూస్తున్నాడు బవభూతికి వేదికపైన కొరవంజి పాత్ర కనబడుట లేదు దాన్ని నర్తిస్తున్న ప్రతిబ కూడ కనబడడం లేదు ప్రతిబకు పెళ్ళి అయింది అప్పుడెలా వుంటుంది? అనుకున్నాడు బవభూతి ఆమె అందరిలాగా వంట గదిలోకి వెళ్తుంది డబ్బానుండి బియ్యం తీస్తుంది మూడు పావులు పోస్తుంది దానికి సమానంగా ఆరు పావులు నీళ్ళు పోస్తుంది బియ్యం కడిగి పొయ్యిమిది కెక్కించుతుంది ఇప్పుడామె హస్తాలు సంయుతా హస్తాలు కావు అసంయుతా హస్తాలు కావు అవి కేవలం వంట వండే వ్రేళ్ళు భ్రమర ముద్రలు, కమల పత్రాలు, హంసలు కపోతాలు అభినయంలో లేవు వంట ఇంట్లో ఉన్న గొంగళి పురుగులను ఆమె నెట్టి వేస్తున్నది గోడ కంటిన బూజు ఆమె దులిపి వేస్తున్నది చేతి కంటిన మసిని పైట కొంగుతో తుడిచి వేసుకొంటున్నది ఈ లోగా అమ్మా అంటూ బుజ్జివాడు వచ్చాడు వాడు ప్రతిబ కొడుకు వాడు చీముడి ముక్కు ఎద్చప్ప ప్రతిభ వెంటనే వాడిని చంకనెక్కించు కొని కొంగుతో వాడి ముక్కును తుడిచి మూతిని కడిగి నోట్లో తాయిలం పెట్టింది వాడు గిబ్బా అని ఏడుస్తున్నాడు' అక్కడ మద్దెలలు లేవు మంజరి మంజీర శింజని నిక్వణాలు లేవు మధురవాయులీనాలు, వేణుగానాలు లేవు ఇంట్లో ఏల్లులు, బయట కాకులు, చంకన ఎల్లవాడు అందరూ ఏడుస్తున్నారు అరుస్తున్నారు హోరెత్తినట్లు కర్ణకఠోరమైన రణగొణ ధ్వనులు చేస్తున్నారు ప్రతిబ వంట చేసి వారుస్తున్నది వడ్డిస్తున్నది అంట్లు తోముతున్నది పిల్లలకు వీపులు మూతులు కడుగుతున్నది మొగుడు కూరల్లో కారం చాలలేదని అరుస్తున్నాడు ఆమె మసి బట్టిన గిన్నెలు తోముకుంటున్నది అదేమిటి ఆమె ధనవంతురాలు కాదా! పనిమనుషులు ఉండరా? ఉన్నారు కాని ఇవాళ పని మనిషి రాలేదు అందుకని ఇది తప్పదు ప్రతిభ మొగుడు అంబోతులా ఉన్నాడు వాడొక కామపిశాచి అతనిక కావలసింది ప్రతిభ కాదు ఒక స్త్రీ ఎందుకంటే అతడొక పురుషుడు సామాన్యమైన ప్రతి పురుషునికి ఒక స్త్రీ కావాలి అతడు ఆమెతో కామవాంచ తీర్చుకోవాలి ఎల్లల్ని కనాలి ఆమె ఈ కుటుంబ సభ్యులందరికి వండి వార్చాలి ప్రతిభ అతని భార్య కావడం యాదృచ్ఛికం ఆ అంబోతుకు నర్తకితో పనిలేదు ఎందుకు లేదయ్యా! పని ఉంటుంది అప్పుడప్పుడు తన మనసును రంజింపచేసే విధంగా డ్యాన్స్ చేస్తుంటుంది కదా! అవును సుమా! ఈ ఊహకూడ బాగానే ఉంటుంది అలాంటప్పుడు పెళ్ళిక ముందే ప్రతిబ ఈ అంబోతుతో తాను నర్తకనని తన కళాభిరుచిక ప్రదర్శనలకు అభ్యంతరాలు లేకపోయినట్లయితేనే పెండ్లిక ఒప్పుకుంటానని చెప్పలేదా? చెప్పింది అన్ని చెప్పింది వివరంగా చెప్పింది వాటన్నింటికి అంబోతు ఒప్పుకున్నాడు ఒప్పుకోవడ మేమిటి? ఆమె నర్తించి డబ్బు తెస్తుంటే దానిని కూడ తసుకొని హాయిగా జల్సా చేస్తున్నాడు

అమ ఊరూరు తిరుగుతున్నది హంతకులు, దొంగలు, తాగుబోతులు, తిరుగుబోతులు, విషయ లోలురు, రసికులు ఇలా ఒకరేమిటి? వీరు వారను బేదం లేకుండా సమస్త ప్రేక్షకులు కూడిన కళా సదనాలలో ముఖానికి రంగు పూసుకొని ఆమె తైతక్కలాడుతుంది చెమటోడ్చి డబ్బు సంపాదిస్తున్నది ఆ సంపాదన అంతా వీడి మొహాన పోస్తున్నది వడిక తన బార్య మిద ఎందరి కళ్ళు పడ్డా అభ్యంతరం లేదు ఎలా గెంతినా తప్పలేదు ఆమె ప్రదర్శనకో పదివేలు పట్టుకొస్తే చాలు ఒక్క రాత్రికి పదివేలు ఏ బిజినెస్సులో లబిస్తుంది? కొంత కాలానికి ప్రతిబకే ఇది ఇష్టం లేక పోయింది ఆమె తన భర్తతో చెప్పింది తానిక నటించబోవడం లేదని ' అదేమిటి? నీవు బంగారు గుడ్లు పెట్టే బాతువి? పైగా వివాహమైనా నేను కళాపోషణ చేస్తానని ముందే నీకు మాట ఇచ్చానుకదా! ఇప్పుడు మానుకుంటే ఎలా కుదురుతుంది?

ఒద్దండి! నాకి ముఖాన రంగు వేసుకొని తైతక్కలాడే బ్రతుకు అక్కర లేదు అందరిలాగే అయినింటి ఆడపడుచులా గౌరవంగా జీవిస్తాను ఎవరిపెండ్లికో, శోబనానికో నేను నృత్యం చేయడమేమిటి? నా ఖర్మ ఏం కాలిపోయింది? నా ముక్కును మూతిని వక్షస్థలాన్ని జఘన సౌందర్యాన్ని అధమమైన ప్రతి వెధవ



వర్ణిస్తుంటే అది మికు సిగ్గు అనిపించడం లేదా? నా అవమానం మి అవమానం కాదా?'

కాదు ముమ్మాటికి కాదు ఇది కళ ఇది వేరె లోకం, నీవిప్పుడు ప్రతిభవు కావు కేవలం ఒక కళామూర్తివి వారు చూస్తున్నది నిన్ను కాదు నీ పాత్రను కాబట్టి వారు వర్ణిస్తున్నది ఆస్వాదిస్తున్నది ఆ పాత్ర సౌందర్యానిది ఇలా ఆ మొగుడనే అంబోతు కమనీయంగా వ్యాఖ్యానం చెప్పి తన ధనదాహానికి ఒక అందమైన మేలిముసుగును తొడిగాడు ఇటు సంసార జీవితానికి , అటు కళా జీవితానికి పొత్తు కుదరక ప్రతిభ సతమతమై పోతుంది ఆమె విశ్వవిఖ్యాత కళాకారిణియే కావచ్చు గాక! కాని అమె కూడ స్త్రీయే ముందు స్త్రీగా జన్మించింది తర్వాత కళాకారిణిగా మారింది పెళ్ళి చేసుకోవడం ఎంత పొరపాటు అని అమె బాధపడుతున్నది అట్లని వివాహం లేకుండా తానుండగలదా? కేవలం శారీరక వాంఛలకోసమే కాదు జీవితాంతం తన కొక రక్షణ కూడ కావాలిగదా! అందుకే మొగుడనే వాడు ఒకడు అసరా ప్రతిభ బాధ పడుతున్నది కళాకారిణి జీవితం ఎలా వుండాలో ఇదమిత్థంగా నిర్వచించలేక పోతున్నది భవభూతి భావ లోకంలో ప్రతిబ విశృంఖల నృత్యం జేస్తుంది

ఏమోయి శర్మ! అందరూ దేవదాసి వృత్తిని నిందిస్తూంటారు కాని కళకే జీవితాన్ని అంకితం చేసుకొన్న ఒక కులం మానవ సమాజంలో ఉండడం ఎంత అవసరమో నాకిప్పుడర్థమైంది ' అన్నాడు భవభూతి ప్రక్కనే కూర్చున్న వాత్స్యాయన శర్మతో

వాత్స్యాయన శర్మ తెల్లబోయి దేన్ని గూర్చి నీవు వ్యాఖ్యానిస్తున్నావు?

అదే! వంట జేస్తు అబినయ హస్తాలతో మసిని తుడుచుకుంటున్న నర్తకిని గూర్చి అన్నాడు భవభూతి

బవభూతి ఈ లోకంలో లేడని వాత్స్యాయన శర్మ గ్రహించాడు

వేదిక పైన ప్రతిభ ప్రదర్శన ముగిసింది ఆమె భావలోకంలో తాను వధువుగా కూర్చున్న కల చెదిరిపోయింది

నేను స్త్రీనే నాకూ పెళ్ళి కావాలి అని అర్ధ స్వగతంలో అన్నది

బవభూతి భావలోకం నుండి ఇవతలకు వచ్చాడు కళాకారిణి ఎప్పుడు పెళ్ళి చేసుకోగూడదు భూమ్యాకాశాలకు ఉన్నంత దూరమే ఆమెకూ వంటింటికి ఉండాలి అని అర్ధస్వగతంలో అన్నాడు

తెర పడింది మాధురి పటేల్ వివాహశుభ సందర్భంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం ముగిసింది అందరూ గ్రీన్ రూం లోపలికి వెళ్ళి ప్రతిభను ఎన్నో విధాలా ప్రశంసిస్తున్నారు అయితే ఆమె కళ్ళు ఎవరినో వెతుకుతున్నాయి కొంచెం సేపటికి బవభూతి, వాత్స్యాయన శర్మ లోపలికి వచ్చి ఆమెను పలకరించారు భవభూతి ఆమెను చూసి చిరునవ్వు నవ్వాడు ఇవ్వాళ పాత్రలో తాదాత్మ్యం చెందలేదు సుమా? అన్న అర్థం ఆ నవ్వులో ఉంది ప్రతిబ ఇదేమి గమనించడం లేదు ఆమె కళ్ళ ముందు బవభూతి తన పెళ్ళి కుమారునిలా కనబడ్డాడు

(ఇంకా వుంది)

పంపకాలు

పాలెపుగు వెంకటేశ్వరరావు

మూడు దినాల్నుండీ ఒకటే ముసురు! తిల్లాగా తెరగట్టిన ఆకాశం చినుకు తర్వాత చినుకును రాలుస్తున్నది. దానికి తోడు చలి వణకి మొదలయి, ఎముకల్ని కొరుక్కుని తినటం మొదలు పెట్టింది అందువలన అవసరమయిన పని వుంటే గానీ, ఎవరూ ఇంట్లో నుండి అడుగు దీసి బయట పెట్టలేక పోతున్నారు.

ఇంటి నిండా మనుషులున్నారు 'ఇంట్లో నెయ్యి నిండుకుంది' అని భార్య చెప్పగా, గొడుగు వేసుకుని వెళ్ళి ఆ వర్షంలోనే- నెయ్యి తీసుకు వచ్చాడు నారాయణ. క్యారియరు భార్యకి అందించి- గాబుదగ్గరకి వెళ్ళి, కాలు చేతులు కడుక్కుంటూ వుండగా- గాబులో నీరు అడుగంటుతున్నట్లు అనిపించింది. చినుకుల్లో నానుతూనే, నూతి దగ్గరికి వెళ్ళి నీళ్ళు చేది గాబునింపాడు నారాయణ. అలవాటు ప్రకారం చిన్నా పెద్దా పనులు పూర్తి చేసుకొని, అంగవస్త్రంతో మొహం తుడుచుకుంటూ ఇంట్లోకి వెళ్ళేసరికి హాల్లో చర్చలు వాడిగా వేడిగా జరుగుతూ వున్నాయి! నారాయణని చూసినాక ఆ వేడి కొంత తగ్గింది

'రావయ్యా, రా, సమయానికి వచ్చావు'. అంటూ ఆనందయ్య ఆహ్వానించాడు ఆనందయ్య నారాయణకి బావ మరిది అవుతాడు. ఆ తర్వాత నారాయణ చిన్న కొడుకు చంద్రరావుకి పిల్లనిచ్చిన మామ కూడా అవటంతో, ఆ ఇంటితో అతని బాంధవ్యం మరింత బలపడింది

నారాయణకి నల్గురు కొడుకులూ- ఇద్దరు కూతుళ్ళూ ప్రస్తుతం కొడుకులు నల్గురూ వుద్యోగాలు చేసుకుంటూ వేరు వేరు వూళ్ళల్లో వుంటున్నారు ఇద్దరు కూతుళ్ళూ భర్తలతో అన్యోన్యంగా సంసారాలు చేసుకుంటూ పిల్లా పాపలతో చల్లగా హాయిగా వుంటున్నారు కనపడుతున్న దాన్ని బట్టి ఎవరికి ఏ లోటూ లేదు.

వున్న లోటల్లా నారాయణ భార్య నాగమ్మకే పెళ్ళయిన మూడు నాలుగేళ్ళ పాటు పిల్లలు కలగక పోయేసరికి, బెంబేలు పడిపోయి, పిల్లలో పిల్లలో అని అల్లాడి ఎందరో దేవుళ్ళకి మ్రొక్కి, వ్రతాలు ఆచరించి, వుపవాసాలు చేసింది ఆ పూజలు ఫలించాయా అన్నట్లు, పిల్లలూ, వాళ్ళతో పాటు రోగాలూ, రొష్టులూ, వాటితో పాటు ఎన్ని సమస్యలూ వరుసగా పుట్టుకురాగానే- ఆ పిల్లల్తో, సమస్యల్తో సతమతమయి నానా హైరానా పడి, వాళ్ళతో డిదే తన లోకమని భ్రమించి- వాళ్ళు ఏడిస్తే తనూ ఏడ్చి, వాళ్ళు నవ్వితే తనూ నవ్వి, వాళ్ళ సమస్యలన్నీ తన సమస్యలుగానే భ్రమించి- కళ్ళల్లో పెట్టుకుని వాళ్ళని పెంచి పెద్ద జేసి- తను నాటిన మొలకలు చివుళ్ళువేసి సాగి, వృక్షాలయి ఎత్తుకు ఎదగ్గా, కని, ఆనందంతో వుబ్బి తబ్బిబ్బయ్యింది. తన జీవితాశయం నెరవేరినందుకు ఆనంద బాష్పాలు రాల్చి, చీర చెరగుతో కన్నులు వత్తుకుంది పిల్లలు అందరూ పచ్చ పచ్చగా వున్నారు. ఎవరికీ ఏలోటూ లేదు అదే పదివేలు. అయితే -నలుగురు పిల్లలూ కళ్ళ ఎదుటే కాపురాలు చేసుకుంటూ వుంటే చూసి ఆనందించాలన్న ఆశ నాగమ్మకి ఏనాటి నుంచో వుండటం వలన -అది నెరవేరనందున -ఆ బాధా, ఆ లోటూ, అలాగే నిల్చి పోయేయి

పిల్లలందరూ ప్రయోజకులు. తల్లిదండ్రులంటే ఈ నాటికీ గౌరవ ప్రపత్తులను నిలుపుకొని వున్నవారు తమని కని, పెంచి, ఇంత వాళ్ళని చేసినందుకు ఆ అభిమానాన్ని ఈ నాటికి నిల్పుకుని- నలుగురూ కూడ బలుక్కుని- ప్రతి సంవత్సరం, ఒక పండగకయినా దూరదూర ప్రాంతాల నుండి, భార్యా బిడ్డలతో సహావచ్చి, ఆ నాలుగు రోజులూ సర్దాగా గడిపి- తల్లిదండ్రులకి తృప్తి కలిగించాలన్న కనీసపు ధర్మాన్ని ఎరిగి వున్నవారూ, వ్యవహార దక్షులున్నూ. ఒదపడుచులున్నూ అంతే

పిల్లల్నీ, ఆ పిల్లలు గన్న పిల్లల్నీ తల్చుకుంటూ- వాళ్ళని చూడాలన్న ఒక ఆరాటం గుండెల్లో ఎగిరి తన్నగా, బాధకు లోనవుతూ- తను వర్రి అవుతూ, ఆ వర్రిని భర్త నారాయణ కూడా తనతో పాటు పాలు పంచుకొనటం లేదని, అతన్ని సాధిస్తూ- కాలం గడిపే నాగమ్మ- ఆ పిల్లలు కళకళలాడుతూ నట్టింట్లో నడిచిన ఆ నాల్గు రోజులూ సంతోషంతో వుబ్బి తబ్బిబ్బయి వుక్కిరి బిక్కిరవుతుంది

ఒక్కసారిగా నిశ్శబ్దం అలుముకుని- మనుషులు సీరియస్‌గా మారి పోవటం తనకే చిత్రంగా అన్పించి-

'ఏమిటి విశేషం?' అంటూ చనువుగా వెళ్ళి ఆనందయ్య ప్రక్కన బల్లమీద కూర్చున్నాడు నారాయణ

'అదేమిటి? నీకు చంద్రరావు చెప్పలేదా?' అని, చంద్రరావు వంక చూసి, చంద్రరావు తల వంచుకొనగా, పరిస్థితి అర్థంకాగా, చిర్నవ్వు నవ్వి నలుగుర్నీ కలయ జూసాడు ఆనందయ్య, వ్యవహర్త మాదిరిగా

'ఇంతకీ విషయ మేమిటంటే- ఇపుడు తక్షణం చంద్రరావుకి పెద్ద మొత్తంలో డబ్బు కావలసి వచ్చింది! ఆ సంగతి అతను నాతో చర్చించాడు నీతోనూ మాట్లాడతానని అన్నాడు నేనూ దాని గురించే- మేనల్లుళ్ళతోనూ, మేన గోడళ్ళతోనూ వివరంగా, వ్యవహార పరంగా మాట్లాడాను. అందరం కలిసి బాగా ఆలోచించి, ఒక ఏకాభిప్రాయానికి వచ్చాము ' ఆనందయ్య

ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ ఇంద్రజాలికుల మహాసభలలో ఇంద్రజాల ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు అందుకున్న హైదరాబాద్ మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ




అగాడు

'బాగానే వుంది మరేమిటి సంశయమూ?' అని నారాయణ కొడుకుల మొహాల్ని పరకాయించి చూసేడు ఏ ఒక్క మొహంలోనూ నెత్తురు చుక్క లేదు. మొహాలు వంచుకుని వున్నారు

ఆనందయ్య సకిలించి– నిదానంగా అన్నాడు– 'సంశయం ఏమి లేదుగాని పెద్దవాడివి. నీతో ఒక్క మాట చెప్పి సరేనన్పించుకుంటే గాని అది శంకులో పోసిన తీర్థం గాదుగదా! అది దప్ప మిగతా వ్యవహారమంతా సెటిలయినట్టే!

'బావా ఇంతకీ నీవు ముసుగును పూర్తిగా తీయనే లేదు?!'

'ఏముంది? వర్ల గింజలో బియ్యపు గింజ అంతే ఆ జవాహిరి మొత్తం అప్పుడే– తల్లి దగ్గర నుంచి



తీసేసుకుని , ఆడకూతుళ్ళిద్దరూ పంచుకోవటం ఇందాకే అయిపోయింది. ఇక మిగిలిన స్థిరాస్తులు అనగా ఈ వూళ్ళో వున్న స్థలాలూ, ఇళ్ళూ, గ్రామంలో వున్న పొలాలూ దొడ్లూ, ఇళ్ళూ అన్నిట్నీ న్యాయంగా సమంగా నీ కొడుకులే పంపకాలు చేసుకున్నారు. వాట్ని అమ్మేసి క్యాష చేసుకునే వుద్దేశ్యంతో– అప్పుడే పార్టీలని కూడా చూసుకున్నారు రాత కోతలకి గాను కరణం గార్కి కబురు వెళ్ళింది. కాకపోతే ఇందులో– నేను లేవనెత్తిన ఒక పాయింటుని ఫైనలయిజ చెయ్యాలి

'ఏమిటది?' అన్నాడు నిర్లిప్తంగా నారాయణ పిల్లల్ని చూసుకున్న పొంగులో – నాగమ్మ నడుం ఎరగ్గట్టుకుని, పొయ్యి దగ్గర సెగలో వుక్కిపోతూ, వేడివేడిగా వుల్లిపాయ పకోడీలు వేయగా వాట్ని ప్లేటుల్లో సుతారంగా సర్ది పట్టుకు వచ్చారు నారాయణ కోడళ్ళూ కూతుళ్ళూ –ఎగబడి వాట్ని అందుకోబోయిన పిల్లల్ని గదిమి, వాట్ని వ్యవహారంలో మునిగి వున్న పెద్దలకి సరఫరా చేసారు. అటువంటి ఒక ప్లేటుని అందుకుని, ఒక వుల్లిపాయ పకోడిని, నోట్లోకి నేర్పుగా విసరి, దాన్ని పళ్ళ సందున ఇరికించి, కొరుకుతూ –

–'నాకు నచ్చలేదు. ఈ పద్ధతి నాకు అసలు నచ్చలేదు' అన్నాడు ఆనందయ్య, పిసుకులాటగా అలవాటు ప్రకారం

'ఏమిటో చెప్పక ఈ ముసుగులో గుద్దులాట ఎందుకయ్యా?'

'వస్తున్నా, వస్తున్నా, కొంచం ఆ గుర్రాన్ని కళ్ళెయ్యి జన్మ అన్నది ఒకటి ఇచ్చిన కారణాన, పువ్వుల్లో పెట్టి, కళ్ళల్లో పెట్టుకుని తలిదండ్రుల్ని చూసుకోనాలీ, కన్నవాళ్ళ ఋణం జన్మలో తీర్చుకోనలేనిదే అయినా, వాళ్ళని సేవించి తరించటం అన్నటువంటి సత్కర్మ నిర్వహణలో, స్వార్థమిళితమయిన ఆనందం అనేది ఒకటి వున్నదీ అన్న గ్రహింపు వున్న రత్నమాణిక్యాలే నీ బిడ్డలందరూ వాళ్ళు మిమ్మల్ని ఎంత నెత్తి మీద పెట్టుకుని సేవలు జేస్తామన్నా, ఎన్ని విధాలుగా చెప్పినా కూడా – మా అక్కా నీవూ కూడా, ఈవూరొదిలి పెట్టి వెళ్ళి, వాళ్ళ దగ్గర వుండనే వుండలేరూ – అనే నేను గట్టిగా అంటున్నాను కాదని వాళ్ళ మాటా ఏది ఏమయినా ఈ రోజులు ఆ రోజులు గాదూ. ఈ మనుషులు ఆ మనుషులు కాదూ ఈ పద్ధతులు ఆ పద్ధతులూ కావూ ఎవరి దారిన వారు వుంటేనే అభిమానాలూ, ఆప్యాయతలూ నిలిచేది! ఎక్కడ వుండవలసిన వాళ్ళు అక్కడ వుండటమే అందరికీ సుఖం, శుభం, శ్రేయస్కరమున్నూ –'

'కాదని ఋర్రున్న ఏ మనిషంటాడయ్యా?' నారాయణ చిరాగ్గా అన్నాడు.

ఆనందయ్య గలగల నవ్వాడు

'అదుగో! చూసావా! చూసావా! నువ్వు సూక్ష్మంలో తేల్చేసావు నేనూ అదే అనుకున్నానులే. అందువలన – మైడియర్ ఎంగ్ ఫెలోస్! నా వాటా నా వాటా అంటూ ఎవరి వాటా వాళ్ళు పంచుకుపోవటం గాదు మీతో పాటు, తల్లిదండ్రులకి కూడా ఒక వాటా పంచి ఇచ్చి మిగతాది కావాలనుకుంటే ఎవరిది వారు అమ్ముకుని పోండి అది పద్ధతిగానూ వుంటుంది ధర్మంగానూ వుంటుంది– అని నేను అంటున్నానయ్యా. బావా! నువ్వేమంటావు మరి?'

ఆ మాటలకి నారాయణ ఖండితంగానే చెప్పాడు 'ఏమీ వద్దులే మాకేం అవసరం లేదు ఎవరికి అవసరం వున్నదో వాళ్ళనే వాటాలు వేసుకుని పట్టుకు పొమ్మను దానికి ఇంత రభస అనవసరం '

పంపకాలు

ఆ తర్వాత – ఎవరికి వారు లేచి వారి వారి వ్యాపకాల్లో మునిగి పోగా – ఆనందయ్యా లేచి తన ఇంటికి సాగిపోయాడు. తర్వాత కొన్ని దినాల్లోనే పక్షులన్నీ గూళ్ళు వెతుక్కుంటూ తలో దారి పట్టగా – అందరి కంటే ఆఖరిగా తిరుగు ప్రయాణంలో రైలెక్కిన వాడు చంద్రరావు అతన్ని సాగనంపి, తిరుగు ముఖం పట్టాక ఇంటి దారిలో –'నిజంగా, బావా! నేను నిండు గుండెతో చెప్తున్నాను కొడుకులతో పాటు, వాటా పంచుకొన నిరాకరించి, నీవు తప్పు చేసావు!' – అన్నాడు ఆనందయ్య, విచారంగానే. నారాయణ నవ్వాడు.

'పిచ్చివాడా! ఈ వాటా నాకు అవసరం లేదయ్యా. ఎందుకో తెలుసా? మా అమ్మా బాబుల్నించి నేను పంచుకుని తెచ్చుకున్న ఆ ఆస్తిపాస్తుల్లో నా బిడ్డలు వాటా కోరలేదు – పుచ్చుకొనలేకపోయారు.



అందుకే వాళ్ళకి ఈ వాటాలు కావలసి వచ్చాయి ' అన్నాడు నారాయణ.

'బావా! నీ మాటలు నాకర్థం కావటం లేదు! పిల్లలకి తెలియనీయకుండా కొంత దాచి వుంచావన్నమాట! బావా! కన్నబిడ్డల్నే ఇలాగ మోసగించటంవి తండ్రికి తగదయ్యా! అన్యాయం' –అని ఆనందయ్య నెత్తినోరూ మొత్తుకొనగా –తన అల్లుడికి అన్యాయం జరిగిందని నిష్ఠురించగా–

నారాయణా నిట్టూర్చాడు. చాలా నిముషాలు బరువుగానే దొరలిపోయిం తర్వాత –"ఆనందయ్యా! నేను నిల్పుకున్న ఆ 'ఆస్తి' దాచుకొనేది కాదయ్యా! ఏ దొంగలూ దోచుకొనగలిగేది కాదు! నా పిల్లలకి ఆత్మవిశ్వాసం – అన్న నా పిత్రార్జితాన్ని నేను పంచి ఇవ్వలేకపోయాను. అదే నా విచారం – అది నా చేతుల్లోనూ లేదు.' అన్న నారాయణ వంక అప్పుడు తెల్లబోయి చూసి తర్వాత లజ్జపడి తల వంచుకున్నాడు ఆనందయ్య. □


ప్రొద్దుటూరు అగస్త్యేశ్వరాలయము

వారణాసి నుండి వింధ్యపర్వతం దగ్గర కొస్తున్నాడు ఒక పొట్టి స్వరూపుడు ఆకాశాన్ని రాచుకుంటూ విర్రవీగిన వాధ్యుడు ఆయన పాదాలపై వ్రాలాడు 'నేను దక్షిణ దేశానికి వెళ్ళి తిరిగి వచ్చేదాక, యిలాగే అణిగి, మణిగి వుండమని చెప్పి వెళ్ళిపోయాడా జడదారి ఆ పొట్టివా డెవరో కాదు. కుంభసంభవుడైన అగస్త్యుడు అమరుల అభ్యర్థనపై అంబుధినంతా ఒక్క పట్టులో ఆపోశనం పట్టిన అసామాన్య ప్రభాసంపన్నుడైన సాధుమాన్యుడీ అగస్త్యుడు

ఆయన వింధ్యను దాటి తన పాద విన్యాసం వల్ల తెలుగు పుడమిని పవిత్రం చేశాడు దాక్షారామ మందలి భీమేశ్వరుని బహుకాలం కొలిచి, కొంత కాలానికి పినాకినీ నదీ తీరానికి చేరుకున్నాడు ఎత్తైన కొండలు లోయలతో కూడిన చక్కని ప్రదేశములో కొంతకాలము తపస్సు చేశాడు. అదే నేటికి 'అగస్త్యకోన"గా పిలువబడు తూంది అక్కడ నుండి దివ్య పినాకినీ నదీ తీరాన తన శిష్యగణముతో ప్రయాణము చేస్తూ, నాడు కారడవిగా నున్న కడప మండల మందలి ప్రొద్దుటూరు చేరాడు పరమ శైవుడు కాన అక్కడొక శివలింగమును ప్రతిష్ఠించాడు ఆ శివలింగమే "శ్రీ అగస్త్యేశ్వరుడు'గా పూజల నందుకుంటున్నది ఆ నాడే శివలింగ మొక మారేడు మ్రాకు క్రింద వుండేది అగస్త్యుడు శాశ్వతుడు, శక్తి సంపన్నుడు ఈనాటికి నక్షత్ర రూపములో, భాద్రపద మాసములో ఆ మహనీయుడు మనకు దర్శన మిస్తాడు. ఆయన దర్శనం వల్ల నీరు కలక దేరుతుంది ఆయన స్మరణం వలన మనస్సులు నిర్మల మవుతాయి


ఏనాడో మారేడు మ్రాను క్రింద ప్రతిష్ఠించిన శివలింగము మహాత్మ్యానికి పేరుగా భక్తుల సేవల నందుకుంటూ వుండేది క్రీ శ 8వ శతాబ్దము వరకు క్రీ శ. 8వ శతాబ్దములో చోళరాజైన నందవర్మ

అగస్త్య మహాముని ప్రతిష్ఠించిన శివలింగమున్న గర్భగుడి



ప్రధాన ఆలయానికి ఎదురుగానున్న ధ్వజస్తంభము, బసవ మండపములు





చోళసేనాని నిర్మించిన మండపము

ఎనాకిన నదిని దాటి ప్రొద్దుటూరు వచ్చినప్పుడు శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారిని దర్శించు కున్నాడు. ఆయనే గర్భాలయాన్ని కట్టించాడు. అనంతర మాయన సైన్యాధిపతులైన శ్రీ యిమ్మడి నరసింహం, నరసన్న నాయకులు ఆలయాన్ని అభివృద్ధి పరచినట్లు శాసనాధారము కలదు. ఈ వివరము లన్నియు, "ఆర్కియాలాజికల్ శాఖవారు, తిరువాన్కూర్ ప్రాచీన గ్రంధా లయములో లభించిన తాళపత్ర గంధముల నుండి సంగ్రహించి, దానినొక శిలాఫలకముపై చెక్కించి, ఆలయ మందలి నవగ్రహ మండపమందు ప్రతిష్ఠించినారు

చోళరాజులు దేవాలయ నిర్మాణానికి అధిక ప్రోత్సాహాన్ని యిచ్చారు పాఠశాలలు కూడ ఆలయాల్లో వుండేవి అన్ని రకాల సాంస్కృతిక కార్యకలాపాలకు ఆ రోజుల్లో దేవాలయమే ముఖ్య కేంద్రంగా వుంటూ ఉండేది. ఆలయ ప్రాకారాల మీద,స్తంభాలమీద అద్భుతమయిన చిత్రాలు, మతపరమయిన, తాత్విక సంబంధమైన చర్చలు గుళ్ళలోనే జరిగేవి సంగీత విద్వాంసుల శిక్షణ, నాట్యగత్తెల శిక్షణ, ప్రదర్శనలు దేవాలయాల్లో నిర్వహించబడేవి

ఈ రాజులశైలి ప్రధానాలయములో మనకు ద్యోతకమవుతూంది రాతి స్థంబములతో నిర్మించిన విశాలమయిన మండపము, ఎత్తైన శిఖరాలు ఈ రాజుల ఆలయ శిల్పానికి పట్టుగొమ్మలు ఈ ఆలయము చుట్టూ ఎత్తయిన ప్రాకారము, నీటి వసతులు కల్పింపబడినవి.


ఎన్నోఏళ్ళు కాలగర్భములో కలిసిపోయిన తరువాత 1964వ, సంవత్సరములో జగద్గురు శ్రీ శృంగేరి పీఠాధిపతులు శ్రీ అగస్త్యేశ్వరస్వామివారికి కళాప్రతిష్ఠలు జరిపినారు. అనంతరము రెండేళ్లకు శ్రీ జగద్గురు కంచికామకోటి పీఠాధిపతులు శ్రీ జయేంద్ర సరస్వతులవారు, పుష్పగిరి మహా సంస్థాన పీఠాధిపతులైన శ్రీ నరసింహభారతి స్వాములవారు, ఆలయ ప్రధాన గోపురాలపై స్వర్ణకలశాల ప్రతిష్ఠించి, మహాకుంభాభిషేకము జరిపించారు

ప్రతి సంవత్సరము వైశాఖ మాసములో స్వామివారి బ్రహ్మోత్సవములు జరుపుతారు ఆలయ ప్రాంగణములో నిత్య వేదపారాయణ, మంగళవాద్యసేవ నిర్వహిస్తారు దేశములోనున్న గొప్ప పండితుల నాహ్వానించి కచేరిలు యేర్పాటు చేస్తారు ప్రతిదినము యేదో ఒక కార్యక్రమము జరుగవలసినదే

చోళరాజు కట్టించి చిన్న గోపురమున్నస్థానే, లక్షల వ్యయముతో చక్కని ప్రవేశద్వారము, గోపురములు నిర్మిస్తున్నారు ఆలయ ట్రస్టుబోర్డు వారు

వ్యాసం, ఫోటోలు : వి. వీరారెడ్డి

శ్రీ పార్వతీ దేవివారి ఆలయము





దిబ్బూ దిబ్బూ దీపావళీ
మళ్ళీ వచ్చే నాగులచవితి
(ఫొటో ఎస్ తిరుమలరావు)

వంటలు

మొక్కజొన్న గింజలతో స్వీటు

కావలసిన వస్తువులు – రెండు కప్పుల మొక్కజొన్న గింజలు రెండు స్పూనుల నానబెట్టిన బియ్యం ఎనిమిది ఏలకులు చక్కెర ఒకకప్పు డాల్డా

మొక్కజొన్న గింజలు బియ్యం కలిపి మెత్తగా రుబ్బండి. మిక్సీ ఉంటే సుఖం. స్టవ్‌పైన గిన్నెపెట్టి అందులో ఒక కప్పు నీరుపొయ్యండి. నీరు మరిగేటప్పుడు చక్కెర వేయండి. చక్కెర కరిగిన తరువాత పై మిశ్రమాన్ని వేసి కలపండి. గిన్నెకు అంటకుండా ఒక స్పూను నెయ్యి వేయండి. బాగా ఉడికిన (దగ్గరగా) తర్వాత పళ్ళెంలో వేసి చల్లారనివ్వండి డైమన్ ఆకారంలో డాల్డాలో వేయించండి రెండు రోజులు నిలవ ఉంటుంది స్వీటు వెరైటీగా ఉంటుంది


–కె నాగేశ్వరి

పంతువాలు

అవసరమగు వస్తువులు – బంగాళ దుంపలు 150 గ్రాములు చక్కెర 200 గ్రాములు మైదాపిండి నాలుగు టీస్పూన్లు వంట సోడా చిటికెడు ఏలకులు 5 లేక 6 తగినంత డాల్డా

తయారు చేయు విధము – బంగాళదుంపలు మెత్తగా వుడికించి తొక్కతీసి మెత్తగా చేసి సోడా మైదా పిండి కూడా వేసి మెత్తగా పూరీల పిండిలా కలపాలి. చక్కెరలో 3 గ్లాసులు నీళ్ళుపోసి లేత పాకంతీసి ఏలకపొడి వేసి దింపి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బంగాళ దుంపల మిశ్రమమును గోళీలంత వుండలు చేసి డాల్డాలో ఎర్రగా వేయించి చక్కెర పాకంలో వెయ్యాలి. ఒక పావు గంట నానేక వడ్డిస్తే బావుంటుంది. ఇవి 2 రోజులు నిల్వ వుంటాయి చాలా రుచిగా వుంటాయి చేసి చూడండి

–బావరాజు రాజ్యలక్ష్మి





జీవం ఉట్టిపడేలా
చేసే లిరిల్
తాజాదనం.
లిరిల్. ఇప్పుడు హాయిని గొల్పే,
విలిచి విరిసే కొత్త పరిమళంతో, చురుకుదనంతో,
పులకరింపచేస్తూ, మరింత ఉత్సాహాన్నిస్తూ..
రండి, లిరిల్ తాజాదనపు ప్రత్యేక అనుభూతిని అందుకోండి.
లిరిల్. నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో.
NEW
Liril
THE FRESHNESS SOAP
Liril
కొత్త
లిరిల్
తాజాదనపు సబ్బు
ఇది తాజాదనపు సరికొత్త అనుభూతి!
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.
LINTAS LR 46 2721 TL

హైదరాబాదు నోట్‌బుక్

హంగేరీ బొమ్మలాట :–

శాండోర్ పెటాటి గొప్ప హంగేరియన్ కవి. అతడు జానోస్ ఎటిజ్ (జాన్ ది హీరో-వీరజాన్) అనే కావ్యాన్ని 1845 లో రచించాడు. అది పెక్కు భాషలలోకి అనూదితమైంది. దానిని సంగీత రూపకంగాను, చలన చిత్రంగాను, బొమ్మలాటగాను రూపొందించుకొని ఆనందించారు హంగేరి ప్రజలు. ప్రతి హంగేరి పౌరునికీ ఈ కావ్యం తెలుసు. దీనిని ప్రతి పాఠశాలలోను పిల్లలకు నేర్పుతారు. పెద్దలు దీనిని జానపద గాథగా చదివి ఆనందిస్తారు. ఆ కావ్య కథ సంగ్రహంగా ఇది: కొరన్ స్టాక్ జానీ గొల్ల పిల్లవాడు. చిన్ననాడే తండ్రిని, తల్లిని కోల్పోయాడు. తన యజమాని గొర్రెలు కాస్తుంటాడు. అతడొక బాలికను ప్రేమిస్తాడు. ఆమెకు తల్లి లేదు. సవతి తల్లి మాయలమారి మంత్రగత్తె. అమ్మాయి పేరు ఇల్యూస్కా. జానీ, ఇల్యూస్కా ఒకనాడు పచ్చిక బీడులో గొర్రెలు మేపుతుండగా, సవతితల్లి తన మంత్రాలతో గొర్రెల మందను మాయం చేస్తుంది. జానీ తన యజమాని ఏమి శిక్షిస్తాడో అని బెదిరిపోయి, ఎక్కడికో పోయి దాక్కుంటాడు. కొంతకాలం గడిచిపోతుంది. ఒకమారు ఒక హస్సార్ సైన్యం కెప్టెన్‌ను దోపిడి ముఠా బంధిస్తుంది. జానీ వారితో పోట్లాడి కెప్టెన్‌ను విడిపిస్తాడు. జానీ కూడా సైన్యంలో చేరుతాడు. ఆ సైన్యంతో పాటే ఫ్రాన్స్‌కు వెళ్ళుతాడు. ఆ సమయంలో ఫ్రాన్స్, టర్కీ వారి భయంకరమైన ముట్టడిలో వుంది. జానీ తక్కిన హస్సార్ సైనికులు టర్కీ వారితో పోరాడి వారిని సర్వ నాశనం చేస్తారు ఫ్రెంచి రాజు జానీ పరాక్రమానికి ముగ్ధుడై తనను, తన దేశాన్ని కాపాడినందుకు జానీకి తన కుమార్తెను బహుమతిగా ఇస్తాడు. కాని, జానీ నిరాకరిస్తాడు. కారణం, అతని మనస్సు ఇల్యూస్కాకు అమ్ముడుపోయింది. జానీ ఇప్పుడు మహా వీరుడు జానీ. కనుక త్వరలోనే తన ఊరికి వెళ్ళుతాడు స్వేచ్ఛగా, నిర్భయంగా. కాని, అతని దురదృష్టం ఇల్యూస్కా మరణించింది. జానీ ఇల్యూస్కా ఏ లోకంలో వున్నా వెదుక్కొని రావాలనే సంకల్పం కలుగుతుంది. వెంటనే బయలుదేరుతాడు. ఎన్నో సాహస కృత్యాలు చేస్తాడు. ఎన్నో తుఫానులు, ప్రళయాలు గడచి, సప్త సముద్రాలు దాటి వెళ్ళుతుంటాడు. దారిలో ఒక భయంకర పర్వతాకారుడైన రాక్షసరాజు అతన్ని పట్టుకుంటాడు. అతనిని యుక్తితో గెలుస్తాడు జానీ. ఇల్యూస్కా సవతి తల్లి ఎన్నో మాయలుచేసి అతన్ని బాధ పెడుతుంది. వాటినుంచి ఎలాగో బయట పడుతాడు జానీ. చివరకు అప్సరో లోకాన్ని చేరుతాడు. అక్కడ ఇల్యూస్కాను కలుసుకొంటాడు. ఇతని కుక్క నిరంతరం ఇతనిని అంటి పెట్టుకొని వుంటుంది. వారిద్దరికీ వైభవంగా వివాహం జరుగుతుంది. ఈ బొమ్మలాట మూల కావ్యంలోని జానపద లక్షణాలను, సంగీత కళా సంప్రదాయాన్ని పూర్తిగా పుణికిపుచ్చుకొందని నిర్వాహకులు తెలిపారు. ఈ బొమ్మలాటను నిర్వహించినవారు హంగేరి ప్రభుత్వం స్టేట్ పప్పెట్ థియేటర్ వారు. హంగేరిలో ఔత్సాహికులయిన బొమ్మలాటలవారు చాలమంది ఉన్నా బొమ్మలాటే ప్రధాన వృత్తిగా వున్న తొలి సంస్థ షో ఆఫ్ టేల్స్. దీనిని 1947 లో స్థాపించారు. 1949లో దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అప్పుడు స్టేట్ పప్పెట్ థియేటర్ (ప్రభుత్వం బొమ్మలాటల రంగ స్థలం)గా పేరు మారింది. ఈ సంస్థ నూతన సంప్రదాయాలను ప్రవర్తింపజేసి రాజధాని అయిన బుడాపెస్ట్ ప్రజలను సంతోష పెట్టసాగింది. 1958లో ఇది జాతీయ సంస్థగా రూపొందింది. దానితో పాటే శాఖోప శాఖలుగా విస్తరించింది. ప్రదర్శనల సంఖ్యా పెరిగింది. దేశమంతా తిరుగుతూ ఏటా దాదాపు 1600 ప్రదర్శనలు నిర్వహిస్తూంది. దాదాపు ఐదు లక్షల మంది ప్రేక్షకులను ఆనందింపజేస్తూంది. 1976 లో దీనికిబుడాపెస్ట్‌లో ఎనిమిదంతస్థుల ప్రధాన కార్యాలయ భవనం ఏర్పడింది. మధ్య యూరోప్‌లో ఇంతటి గొప్ప బొమ్మలాట కేంద్రం మరొకటి లేదు. ఆధునిక రంగస్థల పరికరాలన్నీ ఈ కేంద్రంలో ఉన్నాయి. పిల్లల కోసమే కాక పెద్దల కోసమూ ప్రదర్శనాలు జరుగుతాయి. మొదట్లో జానపద గాథలు, కాబరే నృత్యాలు వంటివే ఉన్నా ఇరవై ఏళ్ల క్రితం తొలిసారిగా షేక్స్పియర్ మిడ్ సమ్మర్ నైట్స్ డ్రీం నాటకాన్ని బొమ్మలాటగా ప్రదర్శించి ఈ సంస్థ నూతన సంప్రదాయం నెలకొల్పింది. తర్వాత క్రమంగా అరేబియన్‌నైట్స్‌లోని అల్లావుద్దీన్ అద్భుత దీపం మున్నగు విదేశ కథలతో పాటు హంగేరి కావ్యం మహా వీరుడు జానీ వంటివి ప్రదర్శన వస్తువులయాయి. ఈ ప్రదర్శనాల సంగీతం దేశపు ఎల్లలు దాటి విదేశ ప్రజల మన్ననలూ పొందింది. ఇంతవరకు ఈ సంస్థ తరచు ఫ్రాన్స్, బ్రిటన్, ఫెడరల్ జర్మనీ, బెల్జియం, ఆస్ట్రియా, ఇటలీ, యుగోస్లావియా, సోవియట్ యూనియన్, బల్గేరియా, స్వీడన్, జెకొస్లొవాకియా, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్, పోలెండ్, ఈజిప్ట్, క్యూబా, భారత దేశాలలో ఈ బొమ్మలాటలు ప్రదర్శించింది ఈ సంస్థ ఈ భారత పర్యటనలో ఢిల్లీ లక్నో, మద్రాసు, హైదరాబాద్, బెంగళూరులలో ప్రదర్శనాలు నిర్వహించింది. భారతదేశానికి వచ్చిన ఈ సంస్థ బృందంలో 13 మంది ఉన్నారు. వారిలో ఏడుగురు నటులు, ఒకరు డైరెక్టర్. మహా వీరుడు జానీ- గ్యూలా కోర్మోస్. ఇల్యూస్కా, ఫ్రెంచి రాజకుమారి - ఇజోల్డా హాల్మ్. సవతితల్లి - కాటో గోర్మోస్. రాక్షస రాజు, ఫ్రెంచి రాజు, బందిపోటు నాయకుడు - జానోస్‌వన్యో హస్సార్ కెప్టెన్ - రాబర్ బాంకి. కుక్క-ఇల్డికో కాజింక్జి.


"మహా వీరుడు జానీ" బొమ్మలాటలో తన ప్రేయసి ఇల్యూస్కాను కలుసుకొన్న దృశ్యం.



ఉపశ్రుతి:–

మీరు నార్ల గారి సీత జోస్యం మహారాష్ట్ర భాషలో అనువాదం చెసి, పెద్ద సభ చెసి ఎంతో గౌరవించారు ఆయనను. ఆయన జీవించి వున్నప్పుడే మీరి పని చేసి వుంటే, ఎంత బాగుండేది?– అన్నాను– పంచధార సంపాదకులతో. మనం రచయిత చచ్చిన తర్వాతనే కదా గౌరవించడం ప్రారంభిస్తాము– అన్నారు పక్కనవున్న విఖ్యాత మహారాష్ట్ర రచయిత శ్రీ ఆనందనాథళే.

–తిరుమల రామచంద్ర






Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at
the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna
Phones: Business 61217, 61248, Editoriel 75667



అమృతాంజన్‌కే
తెలుసు
తల నొప్పి
బాధ
మృదువైన మూలపదార్థము వల్ల
ఉపయోగించుట సులభము
క్రొత్త కార్క్ అమరిక వల్ల
మందు శక్తికి రక్షణ
AMRUTANJAN
AMRUTANJAN
అమృతాంజన్
ఏ ఇతర బాధలు కల్గించని
శీఘ్ర నివారిణిని నమ్మండి
1984 ఒలింపిక్స్ క్రీడలలో
పాల్గొన్న భారత క్రీడాకారులకు
అధికారపూర్వకంగా పెయిన్ బామ్
సరఫరా చేసినవారు.
OBM 8708 TG

An action film with a touch of class



ఇప్పుడు మీకోసం తెచ్చాం
కొత్తరుచులను మేళవించిన క్రీమ్ బిస్కెట్లు

ఇలాచీ క్రీమ్ బిస్కెట్లు
ఆరెంజ్ క్రీమ్ బిస్కెట్లు
పైనేపిల్ క్రీమ్ బిస్కెట్లు
చాకలేట్ క్రీమ్ బిస్కెట్లు



అసోకా ®
బిస్కెట్లు

IS 1011

రుచి చూడండి ఆనందించండి అసోకా బిస్కెట్లతో కలిసి మెలిసి ఉండండి

TARA/AB/34/85